PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuram

సంపుటి : 45 సంచిక : 83 | విజయవాడ, శుక్రవారం 24 అక్టోబర్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 24 October 2025 | Rs

మధ్యప్రదేశ్‌లో ఘోరం

- దీపావళి కార్బైడ్ గన్‌తో 14మంది చిన్నారులకు అంధత్వం
- మరో 122 మందికి తీవ్రమైన నేత్ర సమస్యలు

7

మందాన, ప్రతిక సెంచరీలు

- తొలి వికెట్‌కు డబుల్ సెంచరీ భాగస్వామ్యం
- ఇండియా మహిళలు 340/3

8

అపెక్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ చైర్మన్ హెచ్‌ఇ ఖలీఫా యూసఫ్ అల్ ఖౌరీతో సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబు

'పెట్రో కెమికల్'లో పెట్టుబడులు పెట్టండి

అబుదాబీ ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సిఎం

రెండోరోజూ యుఎఇ పర్యటన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని పెట్రో కెమికల్ రంగంలో పెట్టుబడులు పెట్టాలని అబుదాబీ ఆయిల్ కంపెనీల ప్రతినిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. యుఎఇలో రెండోరోజు పర్యటనలో భాగంగా గురువారం అబుదాబీ ఆల్ మైరాహ్ ఐలాండ్‌లోని ఎడిజిఎ స్క్వేర్‌లో ఎడిఎన్‌ఓసి గ్లోబల్ ట్రేడింగ్ ప్రతినిధి అహ్మద్ బిన్ తలాత్‌తో సిఎం సమావేశమైనారు. పెట్రోకెమికల్, ఇంధన, ఎల్‌ఎన్‌జి, గ్యాస్ ప్రాసెసింగ్, పోర్ట్ లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అవకాశాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దక్షిణాసియాకు చేరువగా సుదీర్ఘ సముద్రతీరం రాష్ట్రానికి ఉందని చెప్పారు. ఇంధనంతో పాటు పెట్రో కెమికల్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రం అత్యంత అనుకూలమన్నారు. కృష్ణపట్నం, మచిలీపట్నం, రామాయపట్నం, కాకినాడ వంటి పోర్టుల సమీపంలో పెట్రో కెమికల్, ఎనర్జీ రంగాలకు పెట్టుబడులకు అనువుగా ఉంటాయని అన్నారు. ఎడిఎన్‌ఓసి ఆంధ్రప్రదేశ్ మధ్య సాంకేతిక సహకారంపై స్పష్టమైన రోడ్‌మ్యాప్ చేయాలని భేటీలో నిర్ణయించారు. అనంతరం అబుదాబీ ఛాంబర్ ఛైర్మన్ అహ్మద్ జాసిమ్ అల్ జాబీ, జి42 సిఇఓ మన్సూర్ ఆల్ మన్సూరియాతోనూ సిఎం సమావేశం నిర్వహించారు. రాజధానిలో క్వాంటం కంప్యూటింగ్ సేవల గురించి వారికి వివరించారు. కొత్త అవకాశాలకు ఇన్నోవేషన్‌కు అమరావతి కేంద్రంగా ఉంటుందని వివరించారు. విశాఖలో నవంబరు 14,15 తేదీల్లో జరిగే భాగస్వామ్య సదస్సుకు రావాలని సిఎం వారిని ఆహ్వానించారు. ఎఐ, క్లౌడ్ కంప్యూటింగ్, హెల్త్‌టెక్ రంగాల్లో నూతన ఆవిష్కరణలపై పనిచేస్తున్న జి 42 సంస్థ తమ టెక్నాలజీని అందించేందుకు ఎపికి స్వాగతించారు. అనంతరం పలు టెక్ కంపెనీల ప్రతినిధులతో సిఎం సమావేశమయ్యారు.

చాక్లెట్ పరిశ్రమ పెట్టాలని ఆహ్వానం

ఫుడ్ ప్రాసెసింగ్, ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులకు పలు కంపెనీలకు సిఎం ఆహ్వానించారు. అపెక్స్ ఇన్వెస్ట్‌మెంట్స్, మస్దార్, ఆగ్తియా, లులూ గ్రూపు సంస్థల ప్రతినిధులో సిఎం మాట్లాడారు. రాష్ట్రంలో కోకో ఉత్పత్తి ఎక్కువగా ఉందని, చాక్లెట్ పరిశ్రమలు పెట్టాలని ఆగ్తియా గ్రూపుతో సిఎం మాట్లాడారు. అలాగే లులూ గ్రూపు ఛైర్మన్ యూసఫ్ అలీతోనూ సిఎం మాట్లాడారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోకి రావాలని కోరారు. అపెక్స్ ఇన్వెస్ట్‌మెంట్స్, మస్దార్ సంస్థల ప్రతినిధులను గ్రీన్ ఎనర్జీ రంగంలోకి రావాలని కోరారు.

దంచికొట్టిన వాన

- కోస్తాలో విస్తారంగా వర్షాలు
- ప్రకాశం, తిరుపతిలో చెరువులకు గండ్లు
- వేటకు వెళ్లిన మత్స్యకారుడు గల్లంతు
- బంగాళాఖాతంలో మరో అల్పపీడనం! : విపత్తు సంస్థ
- సిఎం చంద్రబాబు సమీక్ష

కోనసీమ జిల్లా కె.గంగవరం మండలం పాతకోట గ్రామంలో నేలకొరిగిన వరిచేలు

ఏలూరు జిల్లా ముదినేపల్లిలో ఓ ఇంటి చుట్టూ చేరిన వర్షపు నీరు

ప్రజాశక్తి - యంత్రాంగం

రాష్ట్రవ్యాప్తంగా గురువారం వర్షాలు దంచికొట్టాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమలోని పలు జిల్లాల్లో గురువారం విస్తారంగా వర్షాలు కురిశాయి. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పలు వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఉమ్మడి పశ్చిమగోదావరిలో ఉదయం నుంచి సాయంకాలం వరకూ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. దీంతో పశ్చిమగోదావరిలోని పాఠశాలలకు మధ్యాహ్నం నుంచి సెలవులు ప్రకటించారు. పేరుపాలెం బీచ్‌లో 20 మీటర్ల మేర అలలు ఎగిసిపడుతున్నాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 18 వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. చేపల వేటకు వెళ్లిన ఓ మత్స్యకారుడు తిరుపతిలో గల్లంతయ్యారు. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోనలో అత్యధికంగా 120.5 మిల్లీ మీటర్లు, పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో 85.5 మిల్లీ మీటర్లు, కాకినాడ జిల్లా కోటనందూరులో 76 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.

ఏలూరులో ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ముసునూరు మండలంలో చెక్కపల్లి, గొల్లపూడి, లోపూడి, వలసపల్లి, అత్తవారిగూడెం గ్రామాల్లో పలు కాలనీలు నీట మునిగి నివాసాల చుట్టూ నీరు చేరింది. జోరు వర్షంతో ముదినేపల్లి పశ్చిమ పాఠశాల, కొత్తపల్లి, చేవూరుపాలెం, వడాలి-2 ప్రభుత్వ పాఠశాలల ఆవరణంలోకి నీరు చేరింది. డాక్టర్ బిఆర్.కోనసీమ జిల్లా రామచంద్రపురం, కె.గంగవరం, రావులపాలెం, అమలాపురం, ముమ్మిడివరం, మండలాల్లో ఎడతెరిపిలేని వర్షాలు కురిశాయి. కె.గంగవరం మండలంలో కురిసిన వర్షానికి వరిచేలు నేలకొరిగాయి. కాకినాడ జిల్లా పిఠాపురం, గొల్లప్రోలు, పెద్దాపురం, కాకినాడ, జగ్గంపేట, ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం మండలాల్లో ఉదయం నుంచి వర్షం కురుస్తూనే ఉంది. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం రూరల్, రాజానగరం, కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలులో భారీ వర్షం కురిసింది. ప్రస్తుతం ఎలాంటి నష్టం లేకున్నా మరో రెండు రోజులు పాటు ఇదే పరిస్థితి ఉంటే పంటలు పాడవుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో వర్షం వీడలేదు. జిల్లాలో 18 చోట్ల వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ప్రాథమికంగా జిల్లాలో 2,303.46 హెక్టార్లలో పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయశాఖ అంచనా వేసింది. నాగులుప్పలపాడు మండలం, చదలవాడ గ్రామంలో రామన్న చెరువుకు గండి పడింది. తిరుపతి జిల్లా ఏర్పేడు వద్ద జంగాలపల్లి చెరువు తెగిపోవడంతో పంట పొలాల్లోకి వరద నీరు చేరింది. దొరవారిసత్రం మండలం తనయాలి గ్రామం వద్ద చేపల వేటకు వెళ్లిన మేకల పోలయ్య (23) కాలంగి నదిలో గల్లంతయ్యారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు స్వర్ణముఖి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. కృష్ణా జిల్లా మచిలీపట్నం నగరమంతా నీటిమయమైంది. చల్లపల్లి, అవనిగడ్డ, ఉయ్యూరు, గన్నవరం తదితర ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అల్లూరి జిల్లా రంపచోడవరం ఏజెన్సీలోని పలు మండలాల్లో జోరువాన కురిసింది. అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షం పడింది. శ్రీకాకుళం జిల్లాలో పలుచోట్ల మోస్తరు వర్షాలు కురిశాయి. నెల్లూరు జిల్లా సోమశిల జలాశయం నుంచి పెన్నానదికి 35 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. లోతట్టు ప్రాంత వాసులను అధికారులు అప్రమత్తం చేశారు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి.

మరో నాలుగు రోజులు వర్షాలు

ఆగ్నేయ, తూర్పు మధ్య బంగాళాఖాతంలో శుక్రవారం మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్‌జైన్ వెల్లడించారు. నాలుగు నుంచి ఐదు రోజుల పాటు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడే సూచనలు ఉన్నాయని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమ, మంగళవారాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. కోస్తా తీరంగా 35 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు.

ప్రాణనష్టం లేకుండా చర్యలు: మంత్రులు

అధికారులు అప్రమత్తంగా ఉండాలి : సిఎం

రాష్ట్రంలో భారీవర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. గురువారం దుబాయ్ నుండి అధికారులతో మాట్లాడారు. వర్షప్రభావిత నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కడప, తిరుపతి జిల్లాల పరిస్థితిని సిఎస్,

రాష్ట్రంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత , జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి రెవెన్యూ, జలవనరులు, తాగునీటి సరఫరా, విద్యుత్ శాఖ అధికారులను నియమించాలన్నారు. రిజర్వాయర్లు, చెరువులు, బ్యారేజీలు, వాగులు అన్నింటిపై 24 గంటలూ పర్యవేక్షణ ఉండాలన్నారు.

అమెరికాకు లొంగుబాటు

- రష్యా నుంచి చమురు దిగుమతులకు రిలయన్స్ బ్రేక్

న్యూఢిల్లీ : రష్యా నుంచి చమురు దిగుమతులను నిలిపేయాలని అమెరికా చేసిన బెదిరింపులకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తలొగ్గింది. దేశ చమురు దిగుమతుల్లో దాదాపు సగం వాటా కలిగియున్న రిలయన్స్ ఇండస్ట్రీస్.. రష్యా నుంచి దిగుమతులను నిలిపివేయనున్నట్లు తెలిసింది. రష్యాలో ప్రధాన చమురు ఉత్పాత్తిదారు అయిన రోస్‌నెఫ్ట్‌తో చేసుకున్న దీర్ఘకాలిక ఒప్పందం ప్రకారం..సుమారు 5,00,000 బారెళ్ల చమురు రిలయన్స్ దిగుమతి చేసుకోవాల్సివుంది. అయితే ఈ కొనుగోళ్లను ఇప్పుడు నిలిపివేసినట్లు సంబంధిత పక్షాలతో ప్రత్యక్ష సంబంధమున్న విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయని రాయిటార్స్ మీడియా సంస్థ గురువారం వెల్లడించింది. భారత ప్రభుత్వ ఆదేశానుసారమే రష్యా నుంచి చమురు దిగుమతులను నిలిపవేసినట్లు రిలయన్స్ అధికార ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు. రోస్‌నెఫ్ట్, లుక్ ఆయిల్‌తో సహా పలు సంస్థలపై ఆంక్షలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మిగతా 7లో

రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం

- వైసిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి
- వ్యవస్థీకృతంగా నకిలీ మద్యం వ్యాపారం
- ఉద్యోగుల విషయంలో చంద్రబాబు పిల్లిమొగ్గలు
- రైతులకు విత్తనాలు దొరకడం లేదు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కూటమి ప్రభుత్వ తీరుతో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని వైసిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కార్యాలయంలో గురువారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ టిడిపి నాయకులు పోలీసులు, ప్రభుత్వాధికారులను బెదిరించి పనులు చేయించుకుంటున్నారని అన్నారు. కూటమి పాలనలో ఎవరికీ ఏమీ చేయడం లేదని, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కాలేదని, సబ్సిడీ విత్తనాల ఊసులేదని, ఉల్లిధర పడిపోయిందని చెప్పారు. టిడిపి నాయకులు వ్యవస్థీకృతంగా నకిలీ మద్యం అమ్ముతున్నారని అన్నారు. ఫ్యాక్టరీల్లో తయారుచేసి వారి షాపుల్లోనే అమ్ముతున్నారని వివరించారు. ప్రజల ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి వేలకోట్లు దోచుకుంటున్నారని వివరించారు. ములకలచెరువు, ఇబ్రహీంపట్నం, పరవాడ, అమలాపురం, పాలకొల్లు, ఏలూరు, రేపల్లె, నెల్లూరులో నకిలీ మద్యం బయటపడిందని అన్నారు. దీనివెనుక టిడిపి నాయకులు జయచంద్రారెడ్డి, సురేంద్రనాయుడు, జనార్ధనరావు ఉన్నారని అన్నారు. వారంతా గత ఎన్నికల్లో టిడిపికి ఇంటింటి ప్రచారం చేశారని పేర్కొన్నారు. వారిని వైసిపి నాయకుల అనుచరులంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రికి ధైర్యముంటే నకిలీ మద్యం దొరికిన తరువాత ఎన్నిషాపుల్లో తనిఖీలు చేయించారో చెప్పాలని ప్రశ్నించారు. జనార్ధనరావు విదేశాల నుండి వస్తున్నారని తెలిసినా మిగతా 7లో

ఇండియా బ్లాక్ సిఎం అభ్యర్థిగా తేజస్వీ యాదవ్

- డిప్యూటీ సిఎం అభ్యర్థిగా ముఖేశ్ సహాని
- ఇడి, సిబిఐలకు భయపడం : తేజస్వి
- ఎన్‌డిఎ సిఎం అభ్యర్థి ఎవరని ప్రశ్నించిన నేతలు

పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న తేజస్వీ యాదవ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఇండియా బ్లాక్ (మహాగట్ బంధన్) బీహార్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్‌ను, ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిగా ముఖేశ్ సహానిని ప్రకటించింది. గురువారం పాట్నాలో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ గెహ్లాట్ ఈ మేరకు ప్రకటన చేశారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్‌గాంధీలను సంప్రదించిన అనంతరం యువ నేత, ఆర్‌జెడి నాయకుడు తేజస్వి యాదవ్‌ను సిఎం అభ్యర్థిగా నిర్ణయించామని తెలిపారు. వికాస్ శీల్ ఇన్సాన్ పార్టీ (విఐపి) అధ్యక్షుడు ముఖేశ్ సహానీని ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటిస్తున్నామని తెలిపారు. ఇతర పార్టీల నుంచి మరికొందరు డిప్యూటీ సిఎంలు ఉండవచ్చునని చెప్పారు. ఎన్‌డిఎ సర్కారు తీరుతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని, మార్పు కోరుకుంటున్నారని చెప్పారు. ఎన్‌డిఎ ప్రజాస్వామ్యానికి తూట్లుపొడుస్తోందని విమర్శించారు. నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. బీహార్ సిఎం అభ్యర్థిగా ఎన్‌డిఎ తరపున ఎవరినీ ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఎన్‌డిఎకు నితీష్‌కుమార్ నాయకత్వం వహిస్తారని అమిత్‌షా ప్రకటించడంలో అర్థం లేదని అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ఏక్‌నాథ్‌షిండే (శివసేన షిండే గ్రూపు) నాయకత్వం వహించారని, ఫలితాల అనంతరం దేవేంద్ర ఫడ్నవీస్ సిఎం అయ్యారని గుర్తు చేశారు. ఆర్‌జెడి నేత తేజస్వీ యాదవ్ మాట్లాడుతూ ఎన్‌డిఎ సిఎం అభ్యర్థిని ఎందుకు ప్రకటించడం లేదని అమిత్‌షాను ప్రశ్నించారు. ప్రాంతీయ పార్టీ అయిన జెడియును ఓడించడానికి ఆ పార్టీలోని నేతలు బిజెపితో కలిసి పనిచేస్తున్నారని విమర్శించారు. ఇడి, సిబిఐలను పంపడం ద్వారా తమను బెదిరించడానికి ఎన్‌డిఎ ప్రయత్నిస్తోందని, భయపడేది లేదని స్పష్టం చేశారు. నితీష్ సిఎంగా ఉన్న 20 ఏళ్లలో 70 వేల మంది హత్యకు గురయ్యారని, జంగిల్ రాజ్ ఇప్పుడే నడుస్తోందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. రూ.70 వేల కోట్ల ఖర్చులకు లెక్కలు చూపించలేదని కాగ్ స్పష్టం చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ మీడియా, ప్రచార విభాగం హెడ్ పవన్ ఖేరా, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ (విఐపి) అధ్యక్షుడు ముఖేశ్ సహాని, సిపిఐ (ఎంఎల్) ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 28న మేనిఫెస్టో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. బీహార్‌లో నవంబర్ 6, 11 తేదీల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్లను లెక్కించనున్నారు.

'ఆరోగ్యశ్రీ' ఆసుపత్రుల యాజమాన్యాల ఉద్యమబాట

- బకాయిల విడుదల కోసం ప్రత్యక్ష ఆందోళన
- తక్షణమే రూ.650 కోట్ల విడుదలకు డిమాండ్

విజయవాడలోని ధర్నా చౌక్‌లో ధర్నా చేస్తున్న 'ఆరోగ్య శ్రీ' అమలు చేస్తున్న నెట్‌వర్క్ ఆసుపత్రుల యజమానులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆరోగ్య శ్రీ (ఎన్‌టిఆర్ వైద్యసేవ) పథకం అమల్జేస్తున్న నెట్‌వర్క్ ఆసుపత్రులు యజమానులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యక్ష ఆందోళనకు దిగారు. విజయవాడలోని ధర్నా చౌక్‌లో ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పటల్స్ అసోసియేషన్ (ఆశా) ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. వైద్య సేవలందించినందుకు గాను తమకు రావాల్సిన బకాయిలు కోట్లాది రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని, దీనివల్ల తాము తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నామని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిల్లో కనీసం రూ.650 కోట్లు అయినా తమ ఖాతాల్లో జమ చేయాలని, లేదంటే సేవలందించసాధ్యం కాదని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల తాము ఆసుపత్రులను మూసివేయాల్సిన పరిస్థితి నెలకొందని అసోసియేషన్ అధ్యక్షులు విజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. తాము ఎదురు పెట్టుబడి పెట్టి పేదలకు వైద్య సేవలందించామని తెలిపారు. ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో తమ సిబ్బందికి అప్పులు చేసి జీతాలు ఇవ్వాల్సివస్తోందన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడుతున్న తమ కష్టాలను ప్రభుత్వం గుర్తించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పేషంట్ డిశ్చార్జి అయినప్పటి నుంచి బిల్లు మంజూరు, విడుదల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి దాపురిస్తోందన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.2600 కోట్ల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బుధవారం ప్రకటించిన రూ.250 కోట్లను తాము అంగీకరించడం లేదన్నారు. పూర్తి బకాయిలు చెల్లించేవరకు తమ ఆందోళన కొనసాగిస్తామని చెప్పారు. పెండింగ్ బకాయిల్లో తక్షణమే రూ.650 కోట్లను వెంటనే విడుదల చేయాలని, మిగిలిన బకాయిల మిగతా 7లో

క్వాంటమ్ టెక్నాలజీ పరిశోధనకు సహకారం

- మెల్‌బోర్న్ వర్సిటీ విసికి నారా లోకేష్ వినతి
- ఆస్ట్రేలియా పర్యటనలో పలువురితో భేటీ

2లో

డబ్బు తీసుకుని ఓటు తొలగించారు !

- ఆరుగురు అనుమానితుల గుర్తింపు
- కర్ణాటకలో ఓటు చోరీ యత్నాలపై దర్యాప్తులో నిర్ధారించిన సిట్ బృందం

7లో

అత్యాచార నిందితుడు మృతి

- ఆత్మహత్య అని చెప్పిన పోలీసులు
- అనుమానాలున్నాయని కుటుంబ సభ్యుల ఆందోళన

నారాయణరావు (ఫైల్)

ప్రజాశక్తి - తుని(కాకినాడ జిల్లా)

కాకినాడ జిల్లా తునిలో బాలికపై లైంగికదాడికి పాల్పడిన స్థానిక టిడిపి నాయకుడు, మాజీ కౌన్సిలర్ తాటిక నారాయణరావు ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ప్రకటించారు. న్యాయమూర్తి ముందు హాజరుపర్చడానికి బుధవారం రాత్రి తీసుకుపోతున్న సమయంలో బహిర్భూమికి వెళ్లాలంటూ వ్యాన్ దిగిన నారాయణరావు పరిగెత్తుకుంటూ వెళ్లి అక్కడ ఉన్న చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. వెంటనే అప్రమత్తమై తాము గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం కనిపించలేదని, గురువారం ఉదయం మృతదేహం లభ్యమైనట్లు వారు వివరించారు. అయితే, పోలీసులు చెబుతున్న ఈ కథనంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నారాయణరావు కుటుంబసభ్యులు సైతం ఆయన మృతి పట్ల అనుమానాలు వ్యక్తంచేస్తూ ఆందోళనకు దిగారు. నారాయణరావు చేసిన దుర్మార్గాన్ని తాము సమర్ధించడం లేదని చెబుతూనే ఆయన కుటుంబ సభ్యులు పోలీసుల కథనం పట్ల పలు అనుమానాలు వ్యక్తం చేశారు. ఘటన జరిగిన వెంటనే తమకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని వారు ప్రశ్నిస్తున్నారు. 'నలుగురు పోలీసులు రాత్రి మా ఇంటికి వచ్చి కాగితాలపై సంతకాలు పెట్టించుకుని పోయారు. ఎందుని అడిగితే మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చడానికి అన్నారు. రాత్రి పదన్నర గంటల ప్రాంతంలో చెరువు దూకాడని చెబుతున్నారు. పోలీసులు మా ఇంటికి దాదాపుగా అదే సమయంలో వచ్చారు. చెరువులో దూకిన విషయం అప్పుడే ఎందుకు చెప్పలేదు. సంతకాలు చేయించుకున్న తరువాత గురువారం ఉదయం ఏడు గంటలకు చెప్పారు' అని నారాయణరావు కొడుకు, కోడలు విలేకరులకు చెప్పారు. పోలీస్‌స్టేషన్ నుండి చెరువు వరకు ఉన్న సిసి కెమెరాల రికార్డులను బయట పెట్టాలని వారు డిమాండ్ చేశారు. మరోవైపు హాస్టల్‌లో చదువుకుంటున్న మైనర్ బాలికకు వరుసకు తాతనవుతానంటూ హాస్టల్ సిబ్బందిని నారాయణరావు నమ్మించినట్లు చెబుతు న్నారు. బాలికకు తండ్రి లేకపోవడంతో హాస్టల్ సిబ్బంది ఆయన మాటలు నమ్మి గతంలో ఐదు సార్లు ఇలా బయటకు పంపినట్లు వెలుగులోకి వచ్చింది.

బాలికలకు రక్షణ కల్పించాలి : ఐద్వా

తుని ఘటన సభ్యసమాజం మిగతా 7లో

పొలాల్లోకి దూసుకెళ్లిన స్కూల్ బస్సు.. ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - ఉండి (పశ్చిమ గోదావరి జిల్లా)

పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం పెదపుల్లేరు శివార్లలో గురువారం స్థానిక ప్రయివేటు పాఠశాలకు చెందిన బస్సు పొలాల్లోకి దూసుకెళ్లిన ఘటనలో ముగ్గురు విద్యార్థులు గాయపడ్డారు. భీమవరం పట్టణ శివార్లలో నరసింహపురం వద్ద ఉన్న వెస్ట్‌ఫీల్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ బస్సులో ఆరుగురు విద్యార్థులు ఉండి మండలం అర్తమూరు గ్రామంలో ఎక్కారు. పెదపుల్లేరు శివారు మేడవరంలో మిగిలిన విద్యార్థులను ఎక్కించుకునేందుకు వెళ్తుండగా మార్గమధ్యంలో పెదపుల్లేరు శివార్లలో మలుపు వద్ద బస్సు అదుపు తప్పి పొలాల్లోకి వెళ్లింది. ఈ సమయంలో బస్సు డ్రైవర్ మద్యం సేవించివున్నాడని గమనించిన స్థానికులు అతణ్ణి చితకబాదారు. అనంతరం పోలీసులకు అప్పగించారు.

1 నుంచి డిఎల్‌డిఒల కార్యాలయాలు ప్రారంభం

- ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ పాలనాపరమైన సంస్కరణలు తీసుకువచ్చామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే నెల 1వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా డివిజనల్ అభివృద్ధి అధికారుల కార్యాలయాలు (డిఎల్‌డిఒ)ను ప్రారంభించాలని ఆదేశించారు. క్లస్టర్ విధానం రద్దు చేసి 13,531 గ్రామ పంచాయతీలను స్వతంత్ర యూనిట్లుగా చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామ పంచాయతీలకు, గ్రామీణాభివృద్ధికి నిధులు సమకూరుస్తున్నామని వెల్లడించారు. పల్లె పండుగ 2.0తో గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులపై పూర్తి స్థాయి ప్రణాళిక అందించాలని ఆదేశించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తికి కృషి

- గృహనిర్మాణ సంస్థ ఎమ్‌డి అరుణ్‌బాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహనిర్మాణ పథకాల్లో భాగంగా ఇళ్ల నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయడానికి ఉద్యోగులు కృషి చేయాలని గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి.అరుణ్‌బాబు తెలిపారు. విజయవాడలోని నిర్మాణ్ భవన్‌లో, గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి.అరుణ్‌బాబును ఆ సంస్థ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) నాయకులు గురువారం కలిశారు. ఈ సందర్భంగా అరుణ్‌బాబు మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఎండిని కలిసిన వారిలో జెఎసి చైర్మన్ ఒ.భాస్కరరావు, వర్కిగ్ చైర్మన్ మనోజ్ కుమార్, కో చైర్మన్ రమణ, ఎఇల సంఘం అధ్యక్షులు చక్రవర్తి, కార్యదర్శి తిరుపతి నాయక్, ఇతర నాయకులు మల్లిఖార్జున, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల విచారణకు భూమన

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

తిరుపతి ఎస్‌వి గోశాలలో అత్యధికంగా గోవులు మృతి చెందాయని గతంలో టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన ఆరోపణల నేపథ్యంలో గురువారం ఆయనను పోలీసులు విచారించారు. భూమన ఆరోపణలపై టిటిడి పాలక మండలి సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి మార్చి 11న ఎస్‌వి యూనివర్సిటీ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనను పోలీసులు విచారించారు. విచారణ అనంతరం మీడియాతో భూమన మాట్లాడుతూ... గత నెలలో తనను విచారణకు పిలిచారని, తాజాగా గురువారం కూడా విచారణకు పిలిచారని చెప్పారు. డిఎస్‌పి భక్తవత్సలం, సిఐ రామయ్య అడిగిన ప్రశ్నలకు తాను సమాధానాలు ఇచ్చానన్నారు. తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని చెప్పారు.

తెలంగాణ స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అందుకు వీలుగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018లో సెక్షన్ 21(3)ని తొలిగించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో సమావేశమైన మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆర్డినెన్స్ ద్వారా పంచాయతీరాజ్, పురపాలక చట్టాల సవరణ చేయనున్నారు. ఎస్-ఎల్‌బిసి టన్నెల్ పునరుద్ధరతో పాటు పలు పాలనాపర అంశాలపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకున్నారు.

క్వాంటమ్ టెక్నాలజీ పరిశోధనకు సహకారం

- మెల్‌బోర్న్ వర్శిటీ విసికి నారా లోకేష్ వినతి
- ఆస్ట్రేలియా పర్యటనలో పలువురితో భేటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో క్వాంటమ్ టెక్నాలజీ పరిశోధనకు, ఎఐ, తదితర అత్యాధునిక అంశాల అభివృద్ధికి సహకరించాలని మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్మాజాన్సన్‌ను రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కోరారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ఐదో రోజు అయిన గురువారం నాడు ఆయన పలువురితో భేటీ అయ్యారు. మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి ఎమ్మాజాన్సన్‌తో సమావేశమయ్యారు. క్వాంటమ్ టెక్నాలజీ రీసెర్చ్‌కు సహకరించాలని తెలిపారు. పంట దిగుబడులు, వాటర్‌మేనేజ్‌మెంట్, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను మెరుగుపరచడంపై ఆచార్య ఎన్‌జి రంగా విశ్వవిద్యాలయంతో కలిసి పరస్పర సహకారంతో పరిశోధనలు నిర్వహించాలని కోరారు. స్థానిక సంస్థలను భాగస్వాములుగా చేసి డిజిటల్ హెల్త్ సొల్యూషన్స్, టెలీ మెడిసిన్ ద్వారా ఆరోగ్య సేవలను మెరుగుపర్చేందుకు సహకారం అందించాలని తెలిపారు. స్మార్ట్ సిటీ ప్లానింగ్, వ్యర్థ నిర్వహణ, పునరుత్పాదక విద్యుత్ రంగాల్లో నైపుణ్యాలను పంచి ఎపి పట్టణ అభివృద్ధి లక్ష్యాల సాధనకు మద్దతుగా నిలవాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు.

ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఎపిలో ఫార్మసీ, పారా మెడికల్ కోర్సుల్లో పాఠ్యప్రణాళిక అభివృద్ధికి సహకారం అందించాలని యూనివర్సిటీ ఆఫ్ టాస్మానియా డిప్యూటీ వైస్ ఛాన్సలర్ నటాలీ బ్రౌన్‌ను కలిసి మంత్రి కోరారు.ఆయా కోర్సులకు సంబంధించిన శిక్షణలో డిజిటల్ హెల్త్ టూల్స్ అనుసంధానించాలని తెలిపారు. వైద్య కళాశాలలు, స్కిల్ యూనివర్సిటీకి టాస్మానియా వర్సిటీ ఫార్మా, హెల్త్ కే నెట్‌వర్క్‌ను అందించి పరిశ్రమ భాగస్వామ్యాలకు సహకరించాలని పేర్కొన్నారు. ఆస్ట్రేలియా అర్హతలకు అనుగుణంగా ఎపి ఫార్మసీ విద్యార్థుల స్కిల్ సర్టిఫికేషన్స్‌ను బెంచ్ మార్కు చేయాలని విజ్ఞప్తి చేశారు.

విశాఖలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలి

విశాఖపట్నంలో బుపా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్(జిసిసి) ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని బ్రిటీష్ మల్టీనేషనల్ హెల్త్ కేర్ అండ్ ఇన్సూరెన్స్ సంస్థ బుపా ఆసియా పసిఫిక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజల్ సెజ్ పాల్, ఎంటర్ ప్రైజ్ ఇంటిలిజెన్స్ హెడ్ దినేష్ కంతేటిని లోకేష్ కోరారు.

గ్రామీణ డిజిటల్ ఆరోగ్య సేవల కోసం రాష్ట్రప్రభుత్వంతో కలిసి పనిచేయాలని సూచించారు. ఎపి పర్యాటకశాఖతో కలిసి హెరిటేజ్ టూరిజం, మార్కెటింగ్, ఎకో సర్టిఫికేషన్‌పై కలిసి పనిచేయాలని విక్టోరియా రాష్ట్ర పర్యావరణ, టూరిజం, స్పోర్ట్స్ శాఖల మంత్రి స్టీవ్ డిమోపౌలోస్‌ను మరో భేటీలో లోకేష్ కోరారు. గ్రేట్ ఓషన్ రోడ్ తరహా పర్యావరణ బ్రాండింగ్‌కు విక్టోరియా నైపుణ్యాన్ని ఎపికి అందించాలని విజ్ఞప్తి చేశారు.

మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయం విసి జాన్సన్ బృందంతో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్

అమరావతిలో విపత్తు నిర్వహణ ప్రణాళిక

- కన్సల్టెంట్లను ఆహ్వానించిన సిఆర్‌డిఎ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర రాజధాని అమరావతిలో విపత్తు నిర్వహణ ప్రణాళిక రూపొందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. దీనిలో భాగంగా ఆసక్తి వ్యక్తీకరణ టెండర్లను ఆహ్వానించింది. ప్రపంచబ్యాంకు నిధులిస్తున్న నేపథ్యంలో అమరావతి రాజధానిలో విపత్తు నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి ఉందని నిబంధనల్లో పేర్కొంది. దీనిలో భాగంగా రాబోయే 30 సంవత్సరాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన నివేదికను తయారు చేయాల్సి ఉంటుంది. అమరావతి రాజధానిలో కొండవీటివాగు, కృష్ణానది, భారీ వర్షాలు, తుఫానుల నుండి తీసుకోవాల్సిన రక్షణ చర్యలను కన్సల్టెన్సీ సంస్థ రూపొందించాలి ఉంటుంది. అలాగే భూకంపజోన్-3లో ఉండటంతో దానికి అనుగుణంగా భవనాల నిర్మాణంపైనా ప్రత్యేక నివేదికను రూపొందించాలి. అమరావతిలో నిర్మించే భవనాలు భూకంపాలను, ఇతర ప్రకృతి విపత్తులను తట్టుకునేలా ఉండాలని 2017 నవంబరు 17వ తేదీన ఎన్‌జిటి ఇచ్చిన ఆదేశాల ప్రకారమూ విపత్తు నిర్వహణ ప్లాను తప్పనిసరిగా రూపొందించాల్సి ఉంది. ప్రణాళికలో భాగంగా ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పులకు సంబంధించిన నివేదికను అధ్యయనం చేయాలని నిర్ణయించారు. ఈ నివేదికలో వరదలు, అగ్ని ప్రమాదాలు జరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించాల్సి ఉంటుంది. అలాగే ముంపు ప్రాంతాల్లో ఉన్న నిర్మాణాలు, సంస్థల జాబితానూ ఎప్పటికప్పుడు రూపొందించాల్సి ఉంటుంది. అమరావతిలో కొత్తగా కన్సల్టెన్సీని నియమించాలనే నిర్ణయం చర్చనీయాంశం అవుతోంది. ఇప్పటి వరకూ ప్రకృతి విపత్తుల ప్లాను ఉందని, వరదల ముంపు నివారణ కోసం ఉండవల్లి వద్ద లిఫ్టు ఏర్పాటు చేశారని, మరలా కొత్తగా కన్సల్టెన్సీ చేయాల్సిందేమిటనే దానిపై రైతుల్లో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ధర్నా చేస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

అదాని సిమెంట్ ఫ్యాక్టరీ రద్దుకు వామపక్షాల ధర్నా

ప్రజాశక్తి - గాజువాక (విశాఖపట్నం)

ప్రజలకు, పర్యావరణానికి హాని కలిగించే అదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని విశాఖ గాజువాకలోని పెదగంట్యాడలో ఏర్పాటు చేయొద్దంటూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెదగంట్యాడ తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం జగ్గునాయుడు మాట్లాడుతూ ఫ్యాక్టరీ ఏర్పాటును రద్దు చేస్తూ ముఖ్యమంత్రి చేత స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. ప్రజాభిప్రాయమే ఫైనల్ అని పల్లా చెబుతున్నారని, ఆ మాటకు కట్టుబడి ఉండి, చిత్తశుద్ధితో వ్యవహరించి ఫ్యాక్టరీని రద్దు చేయించాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా నాయకులు కె సత్యనారాయణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఏరియా కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ ప్రజా పోరు జిల్లా కార్యదర్శి కె దేవసహాయం మాట్లాడుతూ ఇప్పటికే గంగవరం పోర్టుతో గాజువాక నియోజకవర్గం మొత్తం కాలుష్యమయమై ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటైతే గాజువాక నివాసయోగ్యంకాని ప్రాంతంగా మారుతుందన్నారు. నగరంపైనా కాలుష్య ప్రభావం ఉంటుందన్నారు. ధర్నా అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు, మల్కాపురం జోన్ కార్యదర్శి పి.పైడిరాజు, వామపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వీధికెక్కిన వివాదాలు

- కూటమి పార్టీల ఆధిపత్యపోరు
- సొంత నేతల విమర్శల హోరు
- తలపట్టుకున్న 'దేశం' అధిష్టానం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

కూటమి పార్టీల మధ్య ఆధిపత్యపోరు ఒక వైపు, స్వంత పార్టీ ప్రజాప్రతినిధుల మధ్యనే పొడసూపుతున్న విభేదాలు మరో వైపు టిడిపి అధిష్టానాన్ని తీవ్రంగా కలవరపెడుతున్నాయి. ఇవి చాలదన్నట్లు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్, టిడిపి నేత జెసి ప్రభాకర్‌రెడ్డి పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సభలో అనంతపురం జిల్లా అదనపు ఎస్‌పినుద్దేశించి ఎత్తుకున్న తిట్ల పురాణం పోలీస్‌శాఖకు, ప్రభుత్వానికి మధ్య అగాధం సృష్టించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వేర్వేరుగా విదేశీ పర్యటనలలో ఉన్న సమయంలో కూటమిలో, స్వపక్షంలో నెలకొన్న కీచులాటలు రాజకీయగా దుమారం రేపాయి. ఈ పరిణామాలు ప్రతిపక్షాలకు, ప్రధానంగా వైసిపికి అస్త్రాలుగా మారడంతో పరిస్థితులను ఏ విధంగా చక్కదిద్దాలన్నదానిపై టిడిపిలోని కీలక నేతలు తీవ్రంగా మధన పడుతున్నారు. విదేశాల్లో ఉన్న చంద్రబాబు, లోకేష్ అక్కడి నుండే ఈ వ్యవహారాలపై దృష్టి సారించారు.

తిరువూరు చిచ్చు

ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు టిడిపి ఎంఎల్‌ఎ కొలికపూడి శ్రీనివాసరావుకు, స్వంత పార్టీకే చెందిన విజయవాడ ఎంపి కేసినేని చిన్ని మధ్య కొంత కాలంగా నెలకొన్న అంతర్గత విభేదాలు గురువారం ఒక్కసారిగా రచ్చకెక్కి తీవ్రరూపం దాల్చాయి. ఎంఎల్‌ఎ టిక్కెట్ కోసం నానికి తాను రూ.ఐదు కోట్లు ఇచ్చానంటూ బ్యాంక్ వివరాలతో సహా కొలికపూడి సోషల్ మీడియాలో పోస్టు పెట్టడం సంచలనమైంది. మరిన్ని విషయాలు శుక్రవారం తెలుపుతానని ఆయన పేర్కొన్నారు. దానికి ఎంపి చిన్న ఘాటుగా జవాబిచ్చారు. తిరువూరులో దొంగే .. 'దొంగ దొంగ' అని అరుస్తున్నారని, వైసిపి కోవర్టుగా మారారని ఆయన ఎంఎల్‌ఎపై విరుచుకుపడ్డారు. ఎంపి, ఎంఎల్‌ఎ మధ్య గొడవలను చక్కదిద్దేందుకు టిడిపి అధిష్టానం రంగంలోకి దిగింది. దుబాయ్‌లో ఉన్న చంద్రబాబు అక్కడి నుండే ఈ వ్యవహారంపై స్పందించారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌తో మాట్లాడారు. ఇరువురు నేతలన పిలిచి మాట్లాడతానని పల్లా శ్రీనివాస్ అనగా, అవసరం లేదని యుఎఇ నుండి వచ్చిన తరువాత తానే స్వయంగా దృష్టి సారిస్తానని బాబు చెప్పినట్లు సమాచారం. దీంతో శుక్రవారం ఆ ఇరువురు నేతలతో నిర్వహించ తలపెట్టిన సమావేశాన్ని పల్లా శ్రీనివాస్ రద్దు చేశారు. కొలికపూడి వ్యవహారశైలి గతంలో పలుమార్లు వివాదాస్పదమైంది. అప్పట్లో టిడిపి అధిష్టానం పరిస్థితిని చక్కబెట్టే చర్యలు చేపట్టినా పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదు.

డిప్యూటీల కౌంటర్లు

పశ్చిమగోదావరి జిల్లా భీమవరం డిఎస్‌పి జయసూర్య జూదగృహాలు, ఇత్యాది అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నట్లు తనకు ఫిర్యాదులందాయని, దర్యాప్తు చేసి నివేదిక ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ ఆ జిల్లా ఎస్‌పిని, రాష్ట్ర డిజిపిని ఆదేశించారు. దానిపై భీమవరం ప్రాంతానికే చెందిన ఉప సభాపతి, టిడిపి ఎంఎల్‌ఎ రఘురామ కృష్ణరాజు ప్రెస్ మీట్ పెట్టి మరీ సదరు డిఎస్‌పి మంచి అధికారని, ఆయనకు మంచి ట్రాక్ రికార్డు ఉందని పవన్‌కు కౌంటర్ ఇచ్చినంతపని చేశారు. ఆరోపణలెదుర్కొంటున్న డిఎస్‌పికి డిప్యూటి స్పీకర్ ఎలా మద్దతిస్తారని జనసేన ఆగ్రహంతో ఊగిపోతోంది. రఘురామ ఆ డిఎస్‌పితో అసాంఘిక కార్యక్రమాల నిర్వహణకు పరోక్షంగా మద్దతిస్తున్నారని ఆరోపిస్తోంది. మొదటి నుంచీ జనసేన-టిడిపి మధ్య ఆధిపత్య కీచులాటలు తరచు బయట పడుతునే ఉన్నాయి. పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకర్గంలో టిడిపి మాజీ ఎంఎల్‌ఎ వర్మకు స్థానిక నాయకత్వానికి పడట్లేదు. ఈ మధ్యనే నాగబాబు ఎంఎల్‌సి అయ్యాక ఒక సభలో చేసిన వ్యాఖ్యలు రెండు పార్టీల మధ్య ప్రకంపనలు రేపాయి. శాంతి భద్రతలపైనా, హోం మంత్రి అనితపైనా డిప్యూటి సిఎం హోదాలో పవన్ చేసిన వ్యాఖ్యలు సైతం టిడిపి, జనసేన కూటమిలో అసంతృప్తులకు కారణమయ్యాయి. ఇప్పుడు భీమవరం డిఎస్‌పి వ్యవహారంతో వ్యవహారం మరింత ముదిరింది.

జెసి గోల

అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినం సభా వేదికపై టిడిపి నేత జెసి ప్రభాకర్‌రెడ్డి జిల్లా ఎఎస్‌పి రోహిత్ కుమార్‌పై తిట్ల దండకం ఎత్తుకున్నారు. పనికిమాలిన ఆఫీసర్‌వంటూ దుర్భాషలాడారు. దీనిపై పోలీస్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండించడంతోపాటు జెసిని శిక్షించాలని డిమాండ్ చేసింది. అనంతపురం ఎస్‌పి పి జగదీష్ సైతం జెసి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. జెసి టిడిపి నాయకుడైనందునే పోలీసులు ఆయనపై చర్యలు తీసుకోలేదని ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని టార్గెట్ చేసి విమర్శలు సంధిస్తున్నాయి. ఈ పరిమామంతో టిడిపి, కూటమి ప్రభుత్వం ఎటూ పాల్పోకుంది.

డిస్కమ్‌ల్లో రూ.40 వేల కోట్ల అవినీతి

- ఆ భారమంతా వినియోగదారులపైనే
- రిటైర్డ్ డిజిపి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ :

రాష్ట్రంలోని విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కమ్)ల్లో రూ.40 వేల కోట్ల మేర అవినీతి చోటుచేసుకుందని రిటైర్డ్ డిజిపి ఎబి వెంకటేశ్వరరావు ఆరోపించారు. ఎస్‌పిడిసిఎల్ పరిధిలో జరిగిన ఈ భారీ అవినీతిపై విచారణ చేపట్టాలని కోరుతూ ఆ సంస్థ సిఎండి శివశంకర్‌కు ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... విద్యుత్ రంగంలో తప్పు జరిగితే ఆ భారమంతా ప్రజలపై పడుతుందన్నారు. పాలన సౌలభ్యం కోసం ఎస్‌పిడిసిఎల్‌ను మూడు డిస్కమ్‌లుగా విభజించారని, కానీ విభజన తర్వాత అవినీతి భారీగా పెరిగిపోయిందన్నారు. ప్రణాళిక, పారదర్శకత లోపం వల్ల రూ.40 వేల కోట్లకు పైగా అవినీతి జరిగిందని, ఈ భారం ప్రజలపై పడిందని, వారు ఇప్పుడు కట్టకపోయినా మరో ఐదేళ్ల తర్వాత అయినా తప్పక కట్టాల్సిందేనన్నారు. గత సిఎండి సంతోష్ రావు హయాంలో అవినీతి సమస్య తీవ్రమైందన్నారు. ఆర్‌టిఐ ద్వారా సమాచార ఇవ్వాలని అర్జీలు పెట్టినా.. స్పందన లేదన్నారు. గత సిఎండిని ప్రభుత్వం బదిలీ చేయడంతో తాత్కాలిక ఉపశమనం కలిగిందన్నారు. కానీ దీనిపై పూర్తి విచారణ జరిపి అందుకు బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పూర్తిస్థాయి విచారణ కోరుతూ సిఎండి శివశంకర్‌ను కలిసి విన్నవించామని, అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.

రెండవ ఎఎన్‌ఎంల సమస్యలపై ఆందోళన

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌కు నోటీసు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా పని చేస్తున్న రెండవ ఎఎన్‌ఎంల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వచ్చే నెల నుంచి ఆందోళన కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఎపి గవర్నమెంట్ కాంట్రాక్ట్ 2వ ఎఎన్‌ఎం యూనియన్ ప్రకటించింది. ఈ మేరకు ఆందోళనా కార్యక్రమాల వివరాలతో కూడిన నోటీసును ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్‌కు, యూనియన్ గౌరవాధ్యక్షులు ఎ.వి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె.రవీనా జ్యోతి గురువారం అందజేశారు. పని సర్దుబాటు పేరుతో అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్న 2వ ఎఎన్‌ఎంలను సుదూర ప్రాంతాలకు, ప్రస్తుతం నూతనంగా ఏర్పడిన వేరే జిల్లాలకు బదిలీ చేశారని, దీని వల్ల దాదాపు 3 ఏళ్లుగా ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. గతంలో మాదిరిగా యూనిఫాం, అలవెన్స్ చెల్లించాలని కోరారు. రెండవ ఎఎన్‌ఎంలు చేస్తున్న వివిధ పనులకు సంబంధించిన ప్రోత్సాహకాలను ఎఎన్‌ఎంలకే చెల్లించాలన్నారు. గతంలో నెలకు రూ.2వేలు చెల్లించేవారని చెప్పారు. ఎంటిఎస్‌ను అమలు చేయాలని, జిఒ 60లో పేర్కొన్న విధంగా నెలకు రూ.27 వేలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం హెఆర్ పాలసీని అమలు చేయాలన్నారు. జిఎన్‌ఎం స్పెషల్ ఇన్‌టెన్సిఫైడ్ కోర్సు పూర్తి చేసిన వారి సేవలను రాష్ట్ర ప్రభుత్వ వైద్య, ఆరోగ్య శాఖ వినియోగించుకునేలా చర్యలు చేపట్టాని కోరారు. ఇతర పలు సమస్యలు, అంశాలను నోటీసులో పేర్కొన్నారు. ఆందోళన కార్యక్రమంల్లో భాగంగా తొలుత ఆయా జిల్లా కలెక్టర్లు, డిఎం అండ్ హెచ్‌ఒలకు వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. వచ్చే నెల 10వ తేదీన కలెక్టరేట్, డిఎం అండ్ హెచ్‌ఒ కార్యాలయాల వద్ద ధర్నాలు, 24వ తేదీన ముఖ్యమంత్రి, మంత్రి, ముఖ్య కార్యదర్శి, కమిషనర్‌లకు వినతి పత్రాలు పంపడం, డిసెంబరు 8, 9వ తేదీల్లో విజయవాడలో రిలే దీక్షలు నిర్వహించనున్నట్లు నోటీసులో పేర్కొన్నారు.

జీపు జాతాలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు పి రామ్మోహన్

గిరిజన విద్యార్థుల ప్రాణాలంటే అంత అలుసా?

- ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో తక్షణమే సమస్యలు పరిష్కరించాలి
- జీపు జాతాలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు పి రామ్మోహన్

ప్రజాశక్తి - పాచిపెంట (పార్వతీపురం మన్యం జిల్లా)

గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుతున్న నిరు పేద విద్యార్థుల ప్రాణాలంటే పాలకులకు లెక్కలేనితనంగా మారిందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు పి రామ్మోహన్ విమర్శించారు. కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో విష జ్వరాలు, ఇతర జబ్బుల బారిన పడి గిరిజన విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నా నిరక్ష్యంగా వ్యవహరిస్తుండటం దుర్మార్గమన్నారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో కనీస సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటినీ పరిష్కరించాలని కోరారు. పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంటలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్ద ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి అనిల్, పి అఖిల్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జీపుజాతాను రామ్మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల సమస్యలపై ఇప్పటికైనా స్పందిచకపోతే రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే గిరిజన విద్యార్థులు మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రతి వారానికి రెండుసార్లు హెల్త్ చెకప్ చేయాలని, అన్ని ఆశ్రమ పాఠశాలలకు ఎఎన్‌ఎంలను నియమించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ అనారోగ్యంతో మరణించిన 11 మంది విద్యార్థుల కుటుంబ సభ్యులకు రూ.50 లక్షలు చొప్పున పరిహారం అందించాలని, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు డి పండు, శరత్, శ్రావణి, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు జె రామయ్య, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ జెవివి ప్రచురించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆ సంస్థ అధ్యక్షులు కెఎస్ లక్ష్మణరావు

ప్రభుత్వ రంగంలోనే వైద్య కళాశాలలు

- జెవివి అధ్యక్షులు కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ రంగంలోనే వైద్య విద్య, ప్రజారోగ్య వ్యవస్థ కొనసాగాలని జన విజ్ఞాన వేదిక (జెవివి) రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో జెవివి రాష్ట్ర కమిటీ ప్రచురించిన "పిపిపి పేరుతో వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వద్దు' అనే పుస్తకాన్ని గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో జీవించే హక్కు కల్పించిందని, అందులో భాగంగా దేశంలోని ప్రతి పౌరుడు ప్రభుత్వం ద్వారా వైద్యం, ఆరోగ్యం పొందవచ్చన్నారు. ప్రభుత్వమే నిర్మించి, నిర్వహించాల్సిన 10 ప్రభుత్వ వైద్య కళాశాలలను జిఒ 590తో పిపిపి విధానంలోకి మార్చడం ప్రజల హక్కులన కాలరాయడమేనని వెల్లడించారు. ఈ వైద్య కళాశాలతో వైద్య విద్యను పొందడమే కాకుండా ప్రతి కళాశాలకు అనుబంధంగా 300 పడకల ఆసుపత్రి అందుబాటులో ఉండటంతో ఆయా ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలు ఉచిత వైద్య సదుపాయాలు పొందవచ్చని తెలిపారు.మెడికల్ రిప్రెజెంటివ్స్ యూనియన్ నాయకులు యు.కృష్ణయ్య మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య హక్కులకు, పేద ప్రజల వైద్యానికి హామీ ప్రభుత్వ వైద్య కళాశాలలోనే సాధ్యమవుతుందని, గతంలో మంజూరైన 17 వైద్య కళాశాలల్లో 10 కళాశాలలను పిపిపి పేరుతో ప్రైవేటీకరించే చర్యలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. ప్రజారోగ్య వేదిక నాయకులు రామావతారం మాట్లాడుతూ.. వైద్య విద్యను, ఆరోగ్యాన్ని అంగడి సరుకుగా మార్చే పిపిపి విధానాలను విరమించుకోవాలని, 10 వైద్య కళాశాలల నిర్మాణ, నిర్వహణ బాధ్యతను ప్రభుత్వమే చేపట్టాలని డిమాండ్ చేశారు. జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. పిపిపి విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకునేలా చేసే కృషిలో భాగంగా 'పిపిపి పేరుతో వైద్య కళాశాలల ప్రవేటీకరణ వద్దు అనే పుస్తకాన్ని ప్రచురించినట్లు చెప్పారు. ప్రభుత్వ వైద్య కళాశాలల రక్షణకు జెవివి చేస్తున్న కృషిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్ నాయకులు సూర్యారావు, జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు శోభన్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లు పబ్లిక్ సర్వెంట్లు కాదు

- పవన్‌కళ్యాణ్‌పై కేసులో హైకోర్టు వ్యాఖ్య

ప్రజాశక్తి, అమరావతి

వలంటీర్లు పబ్లిక్ సర్వెంట్ నిర్వచన పరిధిలోకి రారని హైకోర్టు వ్యాఖ్యానించింది. వలంటీర్లు కేవలం ప్రభుత్వ పథకాల సేవల్ని అందజేస్తున్నారని, వాళ్లు పొందేది గౌరవ వేతనం మాత్రమేనని గుర్తు చేసింది. ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై గుంటూరు కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ దాఖలు చేసిన క్రిమినల్ కేసు విచారణార్హతపై హైకోర్టు సందేహాన్ని వ్యక్తం చేసింది. పవన్ కళ్యాణ్‌పై ప్రాసిక్యూషన్ ఉపసంహరణకు సంబంధించిన పిటిషన్ ఇతర వివరాలు అందజేయాలని పిటిషనర్‌ను జస్టిస్ వై.లక్ష్మణరావు గురువారం ఆదేశించారు. విచారణను రెండు వారాలకు వాయిదా వేశారు. వారాహి యాత్రలో భాగంగా పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ వలంటీర్లు సేకరించిన సమాచారం అసాంఘీక శక్తుల చేతుల్లోకి వెళ్లడం వల్ల మహిళలు అపహరణ జరుగుతోందని విమర్శించారు. దీనిపై అప్పటి వైసిపి ప్రభుత్వం ఆదేశాల మేరకు ఐపిసి సెక్షన్ 499, 500 కింద గుంటూరు కోర్టులో పవన్ కల్యాణ్‌పై క్రిమినల్ కేసు దాఖలయింది. పవన్ విమర్శలు తమ ప్రతిష్టకు విఘాతం చేకూర్చేలా ఉన్నాయంటూ ఐదుగురు వలంటీర్ల అఫిడవిట్లను జత చేసింది. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పవన్ కళ్యాణ్‌పై ప్రాసిక్యూషన్ ఉపసంహరణకు అనుమతించాలని ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను గుంటూరు కోర్టు అనుమతిచ్చింది. కింది కోర్టు నిర్ణయం చట్ట వ్యతిరేకమంటూ సరళ సహా నలుగురు హైకోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్ వేశారు. వీరి తరపున న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ వాదనలు వినిపిస్తూ వలంటీర్లు పబ్లిక్ సర్వెంట్ నిర్వచనం పరిధిలోకి వస్తారని తెలపడంపై హైకోర్టు పైవిధంగా ప్రశ్నించింది. క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేసే అర్హత పిటిషనర్లకు లేదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రతివాదన చేశారు. విచారణను రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

అధిక ఫీజు వసూలు చేస్తే చర్యలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వం విడుదల చేసిన నిబంధనలకు విరుద్ధంగా కన్వీనర్, ప్రభుత్వ కోటా కింద సీట్లు కేటాయించిన విద్యార్థులకు అదనపు రుసుం వసూలు చేసినా, ప్రవేశాన్ని నిరాకరించిన చర్యలు తీసుకుంటామని ఉన్నత విద్యామండలి ఉన్నత విద్య కళాశాలలకు హెచ్చరించింది. ఈ మేరకు కార్యదర్శి తిరుపతిరావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. సుప్రీంకోర్టు, ఎపి ర్యాగింగ్ నిషేధ చట్టం మార్గదర్శకాల ప్రకారం కళాశాల ప్రాంగణంలో గానీ, వెలుపల గానీ ర్యాగింగ్ నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధిక ఫీజులు, ర్యాంగింగ్ సమస్యలను ఎదుర్కొంటే సంబంధిత అనుబంధ విశ్వవిద్యాలయానికి, ఎపి ఉన్నత విద్య నియంత్రణ మరియు పర్యవేక్షణకు, ఉన్నత విద్యామండలికి ఫిర్యాదు చేయాలని తెలిపారు.

విషజ్వరాల బారిన కస్తూర్బా విద్యార్థినులు

- విద్యార్థిని మృతి
- 30 మందికి దగ్గు, జలుబు

ప్రజాశక్తి - గూడూరు (కర్నూలు జిల్లా)



కర్నూలు జిల్లా గూడూరులోని కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు విషజ్వరాల బారిన పడ్డారు. నాలుగు రోజుల క్రితం తీవ్ర అస్వస్థతకు గురైన ఏడవ తరగతి విద్యార్థిని వడ్డే స్నేహ (13) చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మరణించారు. ఈ సంఘటనపై కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ జరీనా తెలిపిన వివరాల ప్రకారం...పాఠశాలలో ఐదవ తరగతి నుంచి ఇంటర్ వరకు 270 మంది విద్యార్థినులు చదువుతున్నారన్నారు. నాలుగు రోజుల క్రితం స్నేహ అనే విద్యార్థికి తీవ్ర జ్వరం రావడంతో ఆమె తల్లిదండ్రులకు సమాచారమిచ్చామన్నారు. వారు వచ్చి ఇంటికి తీసుకువెళ్లారని, కోడుమూరులో చికిత్స పొందుతూ విద్యార్థిని మరణించినట్లు తెలిసిందన్నారు. పాఠశాలలోని 30 మంది విద్యార్థులు తలనొప్పి, జలుబు, జ్వరంతో బాధపడుతున్నట్లు తెలియడంతో గూడూరు వైద్యులతో చికిత్స అందించామని తెలిపారు. వీరిలో నలుగురికి తీవ్రమైన జ్వరం రావడంతో ఆస్పత్రికి తరలించామన్నారు. విద్యార్థినులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థుల అనారోగ్యంపై గూడూరు వైద్యులను వివరణ కోరగా వారు సరైన సమాధానం చెప్పలేదు.

ప్రాంతీయ ప్రత్యక్ష పన్నుల సలహా కమిటీలో పీయూష్‌కుమార్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ప్రాంతీయ ప్రత్యక్ష పన్నుల సలహా కమిటీలో రాష్ట్ర ప్రతినిధిగా ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. హైదరాబాద్‌లోని ఆదాయ పన్నుశాఖ ముఖ్య కమిషనర్ అధ్వర్యంలో ఈ కమిటీ పనిచేస్తుంది. ఈ కమిటీకి వ్యక్తిని ప్రతిపాదించాలని వచ్చిన లేఖ మేరకు పీయోష్‌ను ఆ స్థానానికి ఎంపికచేసినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ గురువారం జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-నంద్యాల కలెక్టరేట్

కలెక్టరేట్ ఎదుట రైతుల ధర్నా

నంద్యాల కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న మొక్కజొన్న రైతులు, ఎపి రైతుల సంఘం నాయకులు

మొక్క జొన్న రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ రాజశేఖర్, టి రామచంద్రుడు మాట్లాడుతూ మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడానికి అన్ని మండల కేంద్రాల్లో ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాకు రూ.2,400 వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధిక వర్షంవల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.40 వేలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. రైతులందరికీ పంటల బీమా వర్తింప చేయాలని, వర్షాలు వచ్చినప్పుడు ధాన్యం తడువకుండా ఉండేందుకు ఉచిత టార్పాలిన్ పట్టలు ఇవ్వాలని కోరారు. ప్రతి గ్రామంలో రైతుల పంటలు ఆరబోసుకునేందుకు స్థలాన్ని కేటాయించాలని, గోదాములు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ జి రాజకుమారికి వినతిపత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరిగిన పంట నష్టంపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాథమిక అంచనా పంపామన్నారు. పూర్తిస్థాయి విచారణ నిమిత్తం జిల్లాలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నివేదిక తయారు చేస్తామన్నారు. రైతులందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి సుబ్బరాయులు, టి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శులు ఎ సురేష్, పి రామ్మోహన్, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు, రైతులు పాల్గొన్నారు.

పూనెం సత్యనారాయణ స్థూపాన్ని ఆవిష్కరించి నివాళి అర్పిస్తున్న లోకనాథం

పూనెం సత్యనారాయణ స్థూపం ఆవిష్కరణ

ప్రజాశక్తి - విఆర్.పురం (అల్లూరి జిల్లా)

సిపిఎం ఎఎస్ఆర్ రంపచోడవరం పూర్వ జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ ప్రథమ వర్ధంతి సందర్భంగా అల్లూరి జిల్లా విఆర్ పురం రేఖపల్లి జంక్షన్‌లో ఆయన పేరిట నిర్మించిన స్థూపాన్ని పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాథం గురువారం ఆవిష్కరించారు. పార్టీ సీనియర్ నాయకులు సున్నం రాజులు పతాకావిష్కరణ చేశారు. అనంతరం జంక్షన్ నుంచి సిపిఎం కార్యాలయం వరకూ ర్యాలీ చేశారు. అక్కడ పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సత్యనారాయణ వర్ధంతి సభలో లోకనాథం మాట్లాడారు. సత్యనారాయణ ప్రజల మనిషి అని, ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపైనా, ఆదివాసీల సమస్యలపైనా పోరాటాలు కొనసాగించడమే ఆయనకిచ్చే నివాళి అని పేర్కొన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం సత్యనారాయణ కడవరకూ పనిచేశారన్నారు. మండల అభివృద్ధిలో ఆయన పాత్ర మరువలేనిద ్నారు. టిడిపి మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, సిపిఐ తెలంగాణ నాయకులు సీతామహాలక్ష్మి తదితరులు సత్యనారాయణ పోరాటాలను, సేవలను గుర్తుచేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మర్లపాటి నాగేశ్వరరావు, పల్లపు వెంకట్, సత్యనారాయణ భార్య సరోజిని, కుమారులు ఎంపిటిసి ప్రదీప్ కుమార్, కిరణ్ కుమార్, విఆర్ పురం ఎంపిపి కారం లక్ష్మి, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీల, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నకిలీ మద్యంపై కఠిన చర్యలు

- మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - గాజువాక (విశాఖపట్నం)

ఎపి ఎక్సైజ్ సురక్ష యాప్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర తదితరులు

నకిలీ మద్యం తయారీ, విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఎపి ఎక్సైజ్ సురక్ష యాప్ పోస్టర్‌ను గురువారం ఆయన గాజువాకలో ఆవిష్కరించారు. కూర్మన్నపాలెం జంక్షన్ హ్యాపీ వైన్స్ దుకాణం వద్ద మద్యం అమ్మకాలను పరిశీలించారు. యాప్ ద్వారా స్కాన్ చేసి నకిలీ మద్యాన్ని ఎలా గుర్తించాలో అక్కడి వారికి వివరించారు. అనంతరం గాజువాకలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగానే నకిలీ మద్యం కుట్ర సాగిందన్నారు. వైసిపి నేత జోగి రమేష్ చిన్ననాటి స్నేహాన్ని దుర్వినియోగం చేసి సెప్టెంబర్ 23న తాడేపల్లిలో ఆ కుట్ర చేశారన్నారు. తదుపరి రోజు ఆఫ్రికాకు వెళ్లాల్సిన జనార్ధనరావును నకిలీ మద్యం కేసులో ఇరికించారని పేర్కొన్నారు. వైసిపి పాలనలో రూ.3,500 కోట్ల లిక్కర్ మాఫియా నడిచిందని ఆరోపించారు. నకిలీ మద్యం, గూగుల్ పెట్టుబడులపై వైసిపి నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో మూడు లక్షల బెల్ట్ షాపులు నడిచాయని, ఇప్పుడు వాటిని మూసివేశామని తెలిపారు.

మత్స్యకారులను క్షేమంగా తీసుకొస్తాం

- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

బంగ్లాదేశ్ సముద్ర జలాల్లోకి ప్రవేశించి అక్కడి నేవీ అధికారులకు చిక్కిన విజయనగరం జిల్లా భోగాపురానికి చెందిన ఎనిమిది మంది మత్స్యకారులను క్షేమంగా స్వస్థలాలకు తీసుకొస్తామని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్‌తో చర్చించినట్లు ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని జై శంకర్ తెలిపారని చెప్పారు. బంగ్లాదేశ్‌లో ఉన్న ఇండియా మిషన్, కోస్టుగార్డులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు.

ఫారం - జి

ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానం
మెసర్స్ వి.ఆర్. కమోడిటీస్ ప్రైవేట్ లిమిటెడ్
ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం వద్ద స్టీమ్‌కోల్ వ్యాపారంలో ఉన్నది

(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తుల కొరకు ఇన్‌సాల్వెన్సీ తీర్మాన ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2016 లోని రెగ్యులేషన్ 36A లోని సబ్-రెగ్యులేషన్ (1) క్రింద)

సంబంధిత వివరములు		
1.	పాన్ & సిఐఎన్ / ఎల్ఎల్‌పి నెం. తో కార్పొరేట్ డెటార్ పేరు	మెసర్స్ వి.ఆర్.కమోడిటీస్ ప్రైవేట్ లిమిటెడ్ PAN: AAHCV1924G CIN: U52100AP2019PTC113509
2.	నమోదిత కార్యాలయ చిరునామా	సర్వే నెం. 133/7, శ్రీ షిర్డీ సాయి వెటర్నరీ కాలనీ, హనుమంతవాక, గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నెం. 166, విశాలాక్షినగర్, గవర్నమెంట్ డైరీ ఫామ్, విశాఖపట్నం, విశాఖపట్నం (అర్బన్), ఆంధ్రప్రదేశ్, ఇండియా-530040. కార్పొరేట్ ఋణగ్రహీత యొక్క ఖాతాల పుస్తకాలు ఇక్కడ నిర్వహించబడతాయి : 6-3-652/K/16/4, నాల్గవ అంతస్తు, కౌటిల్య కాంప్లెక్స్, సోమాజిగూడ, హైదరాబాద్, నాంపల్లి, తెలంగాణ, ఇండియా-500082
3.	URL వెబ్‌సైట్	లేదు
4.	స్థిరాస్థులు మెజారిటీ ఉన్న స్థలం యొక్క వివరాలు	కార్పొరేట్ ఋణగ్రహీత గతంలో వ్యాపార కార్యకలాపాల్లో ఉన్నారు. ఆస్థులు పైన పేర్కొన్న వరుస నెం.2 చిరునామాలో ఉన్నాయి
5.	ప్రధాన ఉత్పత్తులు / సేవల యొక్క వ్యవస్థాపించిన సామర్థ్యం	ఇది ఒక ట్రేడింగ్ కంపెనీ కావున వర్తించదు.
6.	గత ఆర్థిక సంవత్సరంలో విక్రయించబడిన ప్రధాన ఉత్పత్తులు / సేవల పరిమాణం మరియు విలువ	2023-2024 ఆర్థిక సంవత్సరానికి T/O 95.74 లక్షలు, 2022-2023 ఆర్థిక సంవత్సరానికి T/O 15,562.44 లక్షలు. 2023-2024 ఆర్థిక సంవత్సరానికి అందుబాటులో ఉన్న ఆడిట్ చేయబడిన FS ప్రకారం
7.	ఉద్యోగుల / వర్క్‌మాన్ యొక్క సంఖ్య	PF రికార్డుల ప్రకారం ఒకే ఒక్క ఉద్యోగి
8.	రెండు సంవత్సరాల చివరిగా అందుబాటులో ఉన్న ఆర్థిక నివేదికలు (షెడ్యూళ్ళతో) సహా మరిన్ని వివరాలు, ఋణదాతల జాబితాలు URL లో అందుబాటులో ఉన్నాయి	ఆసక్తిగల PRA లు రిజల్యూషన్ ప్రొఫెషనల్ ఇ-మెయిల్ cirp.vrcommodities2025@gmail.com కు అభ్యర్థన పంపడం ద్వారా పొందవచ్చును.
9.	కోడ్ యొక్క సెక్షన్ 25(2) (హెచ్) క్రింద రిజల్యూషన్ దరఖాస్తుదారుల తీర్మానం కొరకు అర్హత లభించు యుఆర్ఎల్	ఆసక్తిగల PRA లు రిజల్యూషన్ ప్రొఫెషనల్ ఇ-మెయిల్ cirp.vrcommodities2025@gmail.com కు అభ్యర్థన పంపడం ద్వారా పొందవచ్చును.
10.	ఆసక్తి వ్యక్తీకరణ స్వీకరణకు ఆఖరి తేది.	08-11-2025
11.	ఔత్సాహిక తీర్మాన దరఖాస్తుదారుల తాత్కాలిక జాబితా జారీ తేది.	18-11-2025
12.	తాత్కాలిక జాబితాకు అభ్యంతరములు దాఖలు చేయుటకు ఆఖరి తేది.	23-11-2025
13.	ఔత్సాహిక తీర్మాన దరఖాస్తుదారుల తుది జాబితా జారీ తేది.	03-12-2025
14.	ఔత్సాహిక తీర్మాన దరఖాస్తుదారులకు తీర్మాన ప్లాన్ల కొరకు అభ్యర్థన మరియు ఇన్‌ఫర్మేషన్ మెమోరాండం ఎవాల్యుయేషన్ మ్యాట్రిక్స్ జారీ తేది.	08-12-2025
15.	తీర్మాన ప్లాన్ల యొక్క దాఖలుకు ఆఖరి తేది.	07-01-2026
16.	ఆసక్తి వ్యక్తీకరణను సమర్పించడానికి ఇమెయిల్ ఐడిని ప్రాసెస్ చేయండి	cirp.vrcommodities2025@gmail.com

సం/- CA ఇమ్మానేని చైతన్య కిరణ్
రిజల్యూషన్ ప్రొఫెషనల్
IBBI Reg No: IBBI/IPA-002/IP-N01257/2023-2024/14280
40-26-22, మొహిద్దిన్ స్ట్రీట్, చంద్రమౌళిపురం,
BSNL టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ఎదురుగా, లబ్బీపేట, ఎమ్.జి.రోడ్,
విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010
మెసర్స్ వి.ఆర్.కమోడిటీస్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున (In CIRP)

తేది. : 24-10-2025
ప్రదేశం : విజయవాడ

విశాఖలో కంటైనర్ మెగా పోర్టు

- రాష్ట్రానికి నీతిఆయోగ్ సూచన

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

విశాఖపట్నంలో కంటైనర్ మెగా పోర్టును ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నీతి ఆయోగ్ సూచించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌తో నీతిఅయోగ్ సిఇఒ సుబ్రహ్మణ్యం గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఈ మేరకు సూచించిచారు. . తూర్పుతీరంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందున్నట్లు ఆయన చెప్పారు. కేంద్రం అమలు చేస్తున్న పూర్వోదయ పథకం ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను వివరించిన ఆయన అందులో భాగంగానే విశాఖ గ్రోత్ హబ్‌పైనా చర్చించారు. ఈ పథకం ద్వారా తీర ప్రాంతంలో అనేక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆస్కారం ఉందన్నారు. రాష్ట్రంలో అనేక ఓడరేవులు ఉన్నప్పటికీ వాటికి అదనంగా కంటైనర్ మెగా పోర్టును ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఆ దిశగా ప్రయత్నాలు చేయాలని ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సూచించారు. త్వరలో జరగనున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల సమావేశంలో సమగ్రాభివృద్ధిపై చర్చ ఉంటుందని సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఇందుకోసం వినూత్న పథకాలపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చేందుకు వీలుగా నివేదికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇదే సమయంలో విశాఖ, అమరావతి, తిరుపతి గ్రోత్ కారిడార్ల ఏర్పాటు, దానివల్ల కలిగే ప్రయోజనాల పైనా సమీక్షించారు.సిఎస్ విజయానంద్ మాట్లాడు తూ విశాఖ గ్రోత్ హబ్ పనుల వేగవంతానికి ప్రత్యేకంగా ఒక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. కేంద్రం నుంచి అవసరమైన నిధులు వచ్చేలా నీతి అయోగ్ సిఫార్సు చేయాలని సుబ్రహ్మణ్యంను కోరారు.

ఏమిటీ 'పూర్వోదయం' ?

తూర్పు తీరంలో ఉన్న ఆంధ్రా, ఒడిషా, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో అభివృద్ధికోసం పూర్వోదయ పథకాన్ని ఏర్పాటు చేశారు. సాంస్కృతిక వారసత్వం, సహజ వనరుల ను ఉపయోగించుకోవడంద్వారా మౌళిక వసతుల ను సృష్టించుకోవడం, ఉపాధి అవకాశాలను పెంచు కోవడం, స్థిరమైన ఆర్థికాభివృద్ధిని సాధించడం ఈ పథకం లక్ష్యాలు. మౌళికాభివృద్ధిలో భాగంగా రహదారులు, వంతెనల నిర్మాణం, విమానాశ్రయాలు, ఓడరేవులు, విద్యుత్ ప్లాంట్లు వంటివి ఏర్పాటుచేస్తారు.. ఈ భేటీలో నీతి అయోగ్ అదనపు సిఇఓ పార్థసారధిరెడ్డి, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్, విద్యాశాఖ కార్యదర్శి శశిధర్, ఆర్థికశాఖ కార్యదర్శి వినయ్‌చంద్, ప్రణాళికశాఖ సంయుక్త కార్యదర్శి అనంత్ శంకర్, నైపదుణ్యాభివృద్ధి సంస్థ ఎండి గణేష్‌కుమార్ పాల్గొన్నారు.

ఇక బ్యాంక్ ఖాతాకు నలుగురు నామినీలు..!

ముంబయి : ఇకపై బ్యాంక్ ఖాతాదారులు తమ ఖాతాకు నలుగురేసి నామినీలను నియమించుకోవడానికి అవకాశం కల్పిస్తోన్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. దీనికి సంబంధించి బ్యాంకింగ్ చట్టాల సవరణ చట్టం-2025లో మార్పులు చేసిన విషయాన్ని గుర్తు చేసింది. ఈ కొత్త నిబంధనలు నవంబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయని ఆర్థిక శాఖ పేర్కొంది. తన మరణానంతరం ఖాతాలో ఉన్న డబ్బును బ్యాంక్ ఎవరికి చెల్లించాలన్న విషయాన్ని ఖాతాదారుడు ముందు తెలపాల్సి ఉంటుంది. నామినీల్లో ఎవరికి ఎంత శాతం చెందాలో కూడా పేర్కొవచ్చు.

యుపిఐ రికార్డ్ లావాదేవీలు

- ఒకే రోజు రూ.1.02 లక్షల కోట్లు

న్యూఢిల్లీ : దేశంలో డిజిటల్ చెల్లింపులు సరికొత్త రికార్డ్‌ను నమోదు చేశాయి. ఈ ఏడాది అక్టోబర్‌లో సగటు రోజువారీ లావాదేవీలు ఏకంగా 94,000 కోట్లకు చేరాయని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) వెల్లడించింది. సెప్టెంబర్‌తో పోల్చితే 13 శాతం పెరిగాయని తెలిపింది. ఈ నెల 18న ఏకంగా రూ.1.02 లక్షల కోట్ల విలువైన.. 75.4 కోట్ల యూపీఐ చెల్లింపులు జరిగాయి. ఇది ఒక రోజులో జరిగిన అత్యధిక లావాదేవీలు కావడం విశేషమని ఎన్‌పిసిఐ పేర్కొంది. జిఎస్‌టి సవరణ, ధంతేరాస్, దీపావళి వంటివి చెల్లింపులు పెరగడానికి మద్దతునిచ్చాయని తెలిపింది.

జిమ్నీ లక్ష యూనిట్ల విక్రయం

ముంబయి : మారుతి సుజుకి కంపెనీ తన జిమ్నీ 5 డోర్ మోడల్ అమ్మకాల్లో నూతన మైలురాయిని సాధించినట్లు తెలిపింది. ఈ వాహనాన్ని విడుదల చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు లక్ష యూనిట్ల అమ్మకాలను చేరినట్లు పేర్కొంది. భారత్‌లో తయారైన జిమ్నీ 5 డోర్ మోడల్ ఎస్‌యువిని 100 దేశాలకు ఎగుమతి చేస్తోన్నట్లు తెలిపింది. 2023 నుంచి ఈ కారును జపాన్, మెక్సికో, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, చిలీ వంటి అంతర్జాతీయ మార్కెట్లలోనూ అమ్ముతోన్నట్లు పేర్కొంది. ఫ్రాంక్స్ క్రాస్‌ఓవర్ తర్వాత జిమ్నీ 5 డోర్ ఇప్పుడు మారుతి సుజుకి ఎక్కువగా ఎగుమతి చేస్తున్న రెండవ వాహనంగా మారిందని తెలిపింది.

రోజుకు 7 కిలోల బంగారం కొనుగోలు

- ఆర్‌బిఐ నిల్వలు 880 టన్నులకు చేరిక

న్యూఢిల్లీ : అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు భగ్గుమంటున్నప్పటికీ.. సెంట్రల్ బ్యాంక్‌లు మాత్రం కొనుగోళ్లను ఆపడం లేదు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) 200 కిలోల బంగారాన్ని కొనుగోలు చేసింది. రోజుకు సగటున 7 కిలోల బంగారాన్ని సొంతం చేసుకున్నట్లయ్యింది. ఈ ఏడాది బంగారం ధర 60 శాతం పైగా పెరిగినప్పటికీ.. ఇంత భారీ కొనుగోళుచేయడం గమనార్హం. దీంతో ఆర్‌బిఐ మొత్తం బంగారు నిల్వలు 880 టన్నుల స్థాయిని దాటింది. వీటి మొత్తం విలువ 95 బిలియన్ (దాదాపు రూ.8.34 లక్షల కోట్లు) డాలర్లుగా ఉంది. సెప్టెంబర్‌తో ముగిసిన ఆరు నెలల కాలంలో రిజర్వ్ బ్యాంక్ ఏకంగా 600 కిలోల బంగారాన్ని కొనుగోలు చేసింది. ఆర్థిక సంవత్సరం 2024-25 చివరి నాటికి 879.58 టన్నులుగా ఉన్న మొత్తం బంగారం నిల్వలు.. సెప్టెంబర్ చివరి నాటికి 880.18 టన్నులకు చేరింది. అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు. ప్రపంచ ఆర్థిక, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు పెరుగుతున్న కారణంగా సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారానికి ఇటీవల చాలా డిమాండ్ పెరిగింది. ఈ కారణంగానే అంతర్జాతీయంగా బంగారం ధరలు పెరిగాయి. ఈ కేంద్ర బ్యాంకులు, పెట్టుబడిదారులు ఆర్థిక ఆస్తిగా బంగారాన్ని నిరంతరం కొనుగోలు చేయడం వలన దేశీయ ధరలు కూడా పెరిగాయి. ఈ డిమాండ్ కారణంగానే సెప్టెంబర్ నెలలో బంగారం ధరలు అత్యధిక స్థాయికి చేరుకున్నాయి.

స్వల్పంగా తగ్గిన పసిడి ధర

బంగారం ధరల్లో వరుసగా రెండో రోజూ తగ్గుదల చోటు చేసుకుంది. గుడ్ రిటర్న్స్ ప్రకారం.. గురువారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.10 తగ్గి రూ.1,26,030గా పలికింది. 22 క్యారెట్ల పసిడి ధర రూ.94,570గా నమోదయ్యింది. కిలో వెండిపై రూ.1000 తగ్గి రూ.1,59,000గా చోటు చేసుకుంది.

ఈ ఏడాది 6.9 శాతం వృద్ధి

- డెలాయిట్ అంచనా

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటు 6.7 శాతం నుంచి 6.9 శాతం మధ్య నమోదయ్యే అవకాశాలున్నాయని ఆర్థిక సేవల కంపెనీ డెలాయిట్ ఇండియా పేర్కొంది. ఇది కేంద్ర ప్రభుత్వం వేసిన 6.8 శాతానికంటే ఎక్కువ కావడం విశేషం. అదే విధంగా ఇంతక్రితం డెలాయిట్ వేసిన అంచనా కంటే 0.3 శాతం పాయింట్లను పెంచింది. అంతర్జాతీయ భౌగోళిక ఆందోళనలు, అధిక టారిఫ్‌లు, రిస్కుల మధ్య కూడా ఆర్థిక వ్యవస్థ పెరగనుందని ఆ సంస్థ పేర్కొనడం గమనార్హం.

రెండేళ్లలో 500 ఎక్స్‌క్లూజివ్ స్టోర్స్‌కు విస్తరిస్తాం

- స్టోవ్‌క్రాఫ్ట్ ఎండి వెల్లడి

హైదరాబాద్ : పిజియన్, గిల్మా, బ్లాక్‌డెకర్ వంటి బ్రాండ్ల మాతృసంస్థ స్టోవ్‌క్రాఫ్ట్ భారీ విస్తరణపై దృష్టి పెట్టింది. 2027 ఏప్రిల్ నాటికి 500 ఎక్స్‌క్లూజివ్ స్టోర్లకు చేరుకోవాలని నిర్దేశించుకున్నామని ఆ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ రాజేంద్ర గాంధీ తెలిపారు. ఫ్రాంచైజీ మోడల్ ద్వారా స్టోర్లను అందుబాటులోకి తేనున్నామన్నారు. మెట్రో నగరాలు సహా తృతీయ శ్రేణీ నగరాలపై దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.

LAURUS Labs
Chemistry for Better Living

లారస్ ల్యాబ్స్ లిమిటెడ్
(CIN : L24239AP2005PLC047518)
రిజిష్టర్డు ఆఫీసు: లారస్ ఎన్‌క్లేవ్, ప్లాట్ ఆఫీసు 01, ఇ, బోనంగి గ్రామం, పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్, 531021 ఇండియా.
కార్పొరేట్ ఆఫీసు: 2వ అంతస్తు, ఎస్‌డిఇ సెరీన్ చాంబర్స్, రోడ్ నెం.7, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ, ఇండియా.
టెలిఫోన్: +91 40 3980 4333 ; **ఫ్యాక్స్** : +91 040 3980 4320 ; **ఇ-మెయిల్:** secretarial@lauruslabs.com; **వెబ్‌సైట్:** www.lauruslabs.com

30 సెప్టెంబరు, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సర కాలవ్యవధి కొరకు ఆడిట్‌చేయని ఏకీకృత ఆర్థిక ఫలితాల సారాంశం ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌ను అనుసరించి సిద్ధం చేయబడినవి

(రూ.కోట్లలో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన అర్ధ సంవత్సరం		ముగిసిన సంవత్సరం
		30-Sep-25	30-Jun-25	30-Sep-24	30-Sep-25	30-Sep-24	31-Mar-25
		(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేసినవి)
1	కార్యకలాపాల నుండి పూర్తి ఆదాయం	1,653.47	1,569.57	1,223.70	3,223.04	2,418.61	5,553.96
2	కాలవ్యవధి కొరకు నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ అంశములకు ముందు)	269.73	224.22	22.81	493.95	41.27	484.29
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ అంశముల తరువాత)	269.73	224.22	22.81	493.95	41.27	484.29
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ అంశముల తరువాత)	194.49	161.68	19.95	356.17	32.63	358.34
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	188.82	160.97	19.53	349.79	32.52	354.69
6	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ అంశముల తరువాత) ఆపాదించబడిన						
	1) కంపెనీ యొక్క ఈక్విటీ వాటాదారులు	194.97	163.02	19.84	357.99	32.35	358.32
	2) నాన్-కంట్రోలింగ్ ఇంట్రెస్ట్‌లు	(0.48)	(1.34)	0.11	(1.82)	0.28	0.02
7	కాలవ్యవధి అట్రిబ్యూటెడ్ కొరకు పూర్తి సమగ్ర ఆదాయం						
	1) కంపెనీయొక్క ఈక్విటీ వాటాదారులు	189.30	162.31	19.42	351.61	32.24	354.67
	2) నాన్-కంట్రోలింగ్ ఇంట్రెస్ట్‌లు	(0.48)	(1.34)	0.11	(1.82)	0.28	0.02
8	ఈక్విటీ వాటా మూలధనం	107.96	107.96	107.83	107.96	107.83	107.85
9	ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా నిల్వలు (రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి) మరియు నాన్-కంట్రోలింగ్ ఇంట్రెస్ట్‌లు						4,364.71
10	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున)						
	1. బేసిక్ : రూ.*	3.61	3.02	0.37	6.63	0.60	6.65
	2. డైల్యూటెడ్: రూ.*	3.61	3.02	0.37	6.63	0.60	6.64

* ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సర కాలవ్యవధి కొరకు వార్షికం కానివి.

గమనికలు:

1) 30 సెప్టెంబరు, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సర కాలానికి ఆడిట్‌చేయని స్టాండాలోన్ ఆర్థిక ఫలితాలపై అదనపు సమాచారం.

(రూ.కోట్లలో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన అర్ధ సంవత్సరం		ముగిసిన సంవత్సరం
		30-Sep-25	30-Jun-25	30-Sep-24	30-Sep-25	30-Sep-24	31-Mar-25
		(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేసినవి)
1	కార్యకలాపాల నుండి పూర్తి ఆదాయం	1,566.60	1,432.75	1,184.85	2,999.35	2,301.78	5,216.98
2	పన్నుకు ముందు లాభం	288.84	211.44	58.09	500.28	96.89	503.81
3	పన్ను తరువాత లాభం	215.67	157.94	42.44	373.61	71.22	380.39
4	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	215.48	157.75	42.73	373.23	71.79	379.63

2) సెబీ (లిస్టింగ్ అబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజితో దాఖలు చేయబడిన త్రైమాసికం/ అర్ధ సంవత్సర కాలానికి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విదంగా ఉన్నవి. త్రైమాసికం/ అర్ధ సంవత్సర కాలానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్ మరియు కంపెనీ వెబ్‌సైట్: www.bseindia.com, www.nseindia.com and www.lauruslabs.com నందు అందుబాటులో ఉన్నాయి. ఈ సమాచారాన్ని క్రింద ఇచ్చిన QR CODE స్కాన్ చేయడం ద్వారా కూడా పొందవచ్చును.

3) ఆడిట్ కమిటీచే సమీక్షించినట్లుగా కంపెనీ యొక్క పై పేర్కొన్న ఆర్థిక ఫలితాలు 23 అక్టోబరు, 2025న నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 23 అక్టోబరు, 2025

బోర్డు ఆదేశాల మేరకు
లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ తరపున
డా. సత్యనారాయణ చావ
పూర్తికాలిక డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

సంపాదకీయం

శాంతి ఒప్పందానికి తూట్లు

రెండేళ్ల పాటు పాలస్తీనాపై విరుచుకుపడి, 68 వేలమందిని పొట్టన పెట్టుకున్నా ఇజ్రాయెల్ రక్తదాహం తీరలేదు. 20 సూత్రాల శాంతి పథకం పేరిట యుద్ధ విరమణ ప్రకటించాక కూడా నయవంచనకు పాల్పడుతోంది. నరమేధానికి తెగబడుతోంది. యుద్ధ విరమణ చేయించానని గప్పాలు కొట్టుకున్న అమెరికా అధినేత ట్రంప్ ఈ దాష్టీకాన్ని, దారుణాలనూ చూస్తూ ఊరుకుంటున్నారు తప్ప - మాట తప్పుతున్న మతిమాలిన చర్యలపై కిమ్మనటం లేదు. యుద్ధం ముగించామని చెప్పిన కొద్ది గంటల వ్యవధిలోనే ఇజ్రాయెల్ మిలటరీ పాలస్తీనా పౌరులపై కాల్పులకు బరి తెగించింది. యుద్ధం ముగిసిందని సంబరపడి సొంతూరుకు వస్తున్న ఒక కుటుంబంపై కాల్పులు జరిపి, 11 మంది ప్రాణాలు బలిగొంది. అన్ని రకాల అంతర్జాతీయ సూత్రాలను, మానవతా విలువలను కర్కశంగా అణగదొక్కి నెతన్యాహు నేతృత్వంలోని ఇజ్రాయెల్ యుద్ధ కావరం ప్రదర్శిస్తూనే ఉంది. తన ఉన్మాదపు దాడుల్లో ఆసుపత్రులు ధ్వంసమైనా, పాఠశాలలు కుప్పకూలినా, వేలాది మంది పసిపిల్లలు ప్రాణాలు కోల్పోయినా, అమాయక పౌరులు బలైనా - ఈ రెండేళ్ల కాలంలో ఒక్క చిన్న పశ్చాత్తాప ప్రకటన కూడా చేయలేదు. కళ్లు మూసుకొని విచక్షణారహితంగా రక్తపాతం సృష్టిస్తూనే ఉంది.

ఈ మారణకాండను ఐక్యరాజ్య సమితి తప్పు పట్టింది. అంతర్జాతీయ నేరవిచారణ న్యాయస్థానం నెతన్యాహుపై అరెస్టు వారంటు జారీ చేసింది. ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో అతడు మాట్లాడబోతుంటే- అనేక ప్రపంచ దేశాలు వేదికను బహిష్కరించాయి. ప్రపంచవ్యాప్తంగా పౌర సమాజం తీవ్రంగా ప్రతిస్పందించింది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ సహా అన్ని దేశాల్లో లక్షలాది మంది వీధుల్లోకి వచ్చి, ఇజ్రాయెల్ దుర్మార్గ దాడులను ఖండిస్తూ- పాలస్తీనా సంఘీభావ ప్రదర్శనలు నిర్వహించారు. అయినా, ఆ దేశం కళ్లు తెరవలేదు. కనీస మానవతా దృక్పథాన్ని ప్రదర్శించలేదు. పాలస్తీనా పట్ల అత్యంత కర్కశంగా, అమానవీయంగా వ్యవహరించింది. ఆకలితో అల్లాడుతున్న పిల్లలు ఆహార ట్రక్కుల వద్దకు అర్రులు చాచి పరుగులు పెడితే- బాంబులు కురిపించింది. మానవతా సాయం అందిస్తున్న ఐక్యరాజ్యసమితి సిబ్బంది పైనా, గాజా దుర్భర స్థితిని బయటి ప్రపంచానికి నివేదిస్తున్న విలేకరులపైనా కాల్పులకు తెగబడింది. సుమారు 300 మంది విలేకరులను, 1700 మంది వైద్య సిబ్బందిని పొట్టన పెట్టుకొంది. ఒకప్పుడు హిట్లర్ జాత్యాహంకారానికి బలైన ఇజ్రాయెల్ ఈనాడు ఇంతగా బరితెగించటానికి దాని దురాక్రమణ కాంక్ష ఒక్కటే కాదు; సామ్రాజ్యవాద అమెరికా వంత కూడా కారణమే! యుద్ధవిరమణ ప్రకటన తొలి రోజు నుంచే ఉల్లంఘనకు గురవ్వటానికి టెల్ అవీవ్‌తో పాటు వాషింగ్టన్ కూడా బాధ్యత వహించాల్సిందే!

వాస్తవానికి 20 సూత్రాల పథకం పేరుకే శాంతిమంత్రం. ఇజ్రాయెల్ ఆధిపత్యానికి, దురాక్రమణ దాష్టీకానికి చెల్లుచీటి రాసే నిబంధన అందులో ఒక్కటీ లేదు. ఇజ్రాయెల్ మిలటరీ పాలస్తీనాలో ఇంకా తిష్ట వేసుకునే ఉంది. దురాక్రమించిన గాజా భూభాగంలోని 53 శాతాన్ని తన గుప్పిట్లోనే పెట్టుకొంది. తనకు ఇచ్ఛ కలిగిన ప్రతి రోజూ కాల్పులు జరుపుతూనే ఉంది. అనుమానం వచ్చిన లక్ష్యాలపైనే తమ దాడులు కొనసాగుతున్నాయని నెతన్యాహు నిస్సిగ్గుగా ప్రకటించటం, విరమణ అనంతర హత్యలను సమర్థించుకోవటం ఎంత అమానుషం! హమాస్ నిరాయుధం అయ్యేదాకా తమ కత్తులు గాజా మెడపై వేలాడుతూనే ఉంటాయని ఇజ్రాయెల్ హూంకరించటం ... ఎలాంటి శాంతిస్థాపనో ఒప్పందంపై గొప్పలు వల్లిస్తున్న అమెరికా వివరించాలి.

గాజాను నిర్మానుష్యం చేసి, దానిని చెరబట్టటమే వ్యూహంగా ఇజ్రాయెల్ సాగుతున్నట్టు కనిపిస్తోంది. యుద్ధ విరమణ అనేది నిబద్ధత లేని ఒక ప్రహసనంగా గడచిన ఇరవై రోజుల్లో తేలిపోయింది. గతంలో కాల్పుల విరమణ సందర్భంలోనూ ఇజ్రాయెల్ ఇలాంటి ఏకపక్ష ఉల్లంఘనలకే పాల్పడింది. నిజంగానే శాంతిస్థాపన చేయాలనుకుంటే - ఇజ్రాయెల్ యుద్ధకావరానికి గట్టి కళ్లెం వేయాలి. అమెరికా, బ్రిటన్ వంటి అగ్రదేశాలు ఉదాసీన వైఖరిని విడనాడాలి. శాంతిస్థాపన అనేది స్విచ్ బటన్ లాంటిది కాదు. అదొక నిరంతరమైన దౌత్య ప్రక్రియ. అలాంటి చిత్తశుద్ధితో కూడిన కృషి ఇప్పుడు చాలా అవసరం. తీవ్రమైన విద్వేషానికి, విధ్వంసానికి గురైన పాలస్తీనాకు తన భూభాగం మీద సర్వ స్వతంత్రత కల్పించి, ప్రపంచ దేశాలు అండదండగా నిలబడాలి.

మంచి మాట



కొద్దిపాటి కార్పొరేషన్లు,
కొన్ని శక్తివంతమైన దేశాలూ
భూమి మీది వనరులన్నిటినీ
చేజిక్కించుకుని...ప్రతిదాన్నీ
అమ్మకం-కొనుగోలు వస్తువులుగా
మార్చేసి...మొత్తం భూగోళాన్ని
ఒక సూపర్ మార్కెట్‌గా
తయారుచేశాయి.

- వందనా శివ,
ప్రకృతి పరిరక్షణా కార్యకర్త.

Vandana Shiva

విద్యుత్ కార్మికులను ఊరించి ఉసూరుమనిపించిన ప్రభుత్వం

విమర్శ



ఏ.వి.నాగేశ్వరరావు

మన రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల్లో 57 వేల మందికి పైగా పనిచేస్తున్నారు. ఇందులో 27,300 మంది కాంట్రాక్ట్ కార్మికులు, పీస్ రేటు కార్మికులు. సుమారు 30 వేల మంది రెగ్యులర్ ఉద్యోగులు. 1995లో చంద్రబాబు నాయుడు ప్రపంచ బ్యాంకు వద్ద అప్పు తెచ్చి విద్యుత్ సంస్థలో సంస్కరణల పేరుతో ప్రైవేటీకరణ విధానాలు ప్రారంభించడం వల్ల రెగ్యులర్ ఉద్యోగుల స్థానంలో వారితో సమానంగా పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు, ఔట్‌సోర్సింగ్, పీస్ రేటు కార్మికులు చాలీచాలని వేతనాలతో సేవలందిస్తున్నారు. చట్ట ప్రకారం అమలు కావాల్సిన 'సమాన పనికి సమాన వేతనం' ఊసే లేదు. తెలంగాణ తరహాలో సంస్థలో విలీనం చేయాలని కాంట్రాక్ట్ కార్మికులు అనేక సంవత్సరాలుగా కోరుకుంటున్నారు. దళారీ వ్యవస్థను రద్దు చేసి కనీసం సంస్థ ద్వారా అయినా వేతనాలు చెల్లించాలని అడుగుతున్నారు. కానీ ఈ సమస్యలను పరిష్కరించడంలో విద్యుత్ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నాయి. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతున్న కాంట్రాక్ట్ కార్మికులకు నష్ట పరిహారం అందించడంలో, గాయపడిన వారికి చివరిదాకా వైద్యం అందించడంలో కూడా వివక్ష చూపుతున్నాయి.

రెగ్యులర్ ఉద్యోగులతో పాటు సమానంగా పనిచేస్తున్న తమను యాజమాన్యం, ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వివిధ సంఘాల ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు ఉమ్మడి రాష్ట్రం నాటి నుండి ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఆందోళనలతో కొన్ని సమస్యలు పరిష్కరించుకున్నా ప్రధాన సమస్యలైన సంస్థలో విలీనం, నేరుగా వేతనాలు పొందడం వంటివి తెలంగాణలో పరిష్కారం చేసుకున్నా, ఆంధ్రాలో అపరిష్కృతంగా ఉన్నాయి. వీటికి పరిష్కారం దొరుకుతుందన్న ఆశతో ప్రధానంగా ఉన్న రెగ్యులర్ ఉద్యోగ సంఘాల జెఏసి లో కొన్ని కాంట్రాక్ట్ సంఘాలు చేరి ఇటీవల సమ్మె పోరాటానికి పిలుపునిచ్చాయి. కానీ కాంట్రాక్ట్ కార్మికుల ప్రధాన సమస్య అయిన సంస్థలో విలీనం, రెగ్యులరైజేషన్ పరిష్కారం కాకుండానే ఎరియర్స్, కొన్ని ఆర్థిక సమస్యలు పరిష్కారానికి పరిమితమై పవర్ జెఏసి సమ్మె పోరాటాన్ని విరమించాయి. ఈ సమస్యలు పరిష్కారం చేసేదాకా ఐక్య ఉద్యమాన్ని, సమ్మెను జెఏసి నిర్వహించి ఉంటే కొంతైనా సమస్యపై నిర్దిష్టత వచ్చి ఉండేది. కానీ అలా జరగకపోవడం వలన ప్రధానంగా కాంట్రాక్ట్ కార్మికుల్లో తీవ్ర నిరాశ మిగిల్చింది. భవిష్యత్‌లోనైనా సమస్యలు పరిష్కారమయ్యేదాకా ఐక్యంగా చిత్తశుద్ధితో పోరాటాలు నిర్వహించాలి.

పవర్ జెఏసి యాజమాన్యంతో చేసుకున్న ఒప్పందంలో కొన్ని అంశాల్లో నిర్దిష్టత లేదు. కాంట్రాక్ట్ వర్కర్లను సంస్థలో విలీనం చేయడం, డైరెక్ట్ పేమెంట్ ఊసే లేదు. కాంట్రాక్ట్ వర్కర్లకు ఎరియర్లు చెల్లిస్తామని చెబుతున్నా అవి ఎప్పటిలోగా చెల్లిస్తారో, ఏ విధంగా చెల్లిస్తారో పేర్కొనలేదు. 2024 ఏప్రిల్ 1వ తేదీ నుండి కొత్త వేతన సవరణ జరగాలి. ఆ సవరణ వీరికి అమలు చేయడంపై స్పష్టత లేదు. వాచ్‌మెన్ల నుండి కోర్టు ద్వారా అర్హత పొంది ప్రస్తుతం షిఫ్ట్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న వారికి పాత వారి కన్నా తక్కువ వేతనాలు ఇస్తున్నారు. ఏ సంస్థలోనైనా నూతన పోస్టులో వేతనాలు పెరగాలి. కానీ ఉన్న వేతనాలను విద్యుత్ సంస్థలో తగ్గించారు. నూతనంగా నియమించిన షిఫ్ట్ ఆపరేటర్లకు కూడా ప్రస్తుత ఆపరేటర్లకన్నా తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారు. కనీసం దీన్ని సవరిస్తూ 'ఒకే క్యాడర్-ఒకే వేతనం' విధానాన్ని అమలు చేయించే పని ఈ ఒప్పందంలో జరగలేదు. కేవలం రాబోయే పి.ఆర్.సి కమిటీకి నివేదిస్తామని ముగించారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్, పీస్ రేటు కార్మికులకు విధి నిర్వహణలో ప్రమాదాలు జరిగినప్పుడు కనీసం అవసరమైన వైద్య సౌకర్యం, బీమా సౌకర్యాలు వర్తించడానికి కూడా కమిటీ వేస్తామని మాత్రమే చెప్పారు. ఆ కమిటీ ఎప్పటిలోగా నివేదికనిస్తుందో ఈలోగా గాలిలో కలుస్తున్న ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారో? స్పష్టత లేని పరిస్థితిలో ఈ ఒప్పందం ఉంది. వీటన్నింటి రీత్యా 27 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర నిరాశకు గురయ్యారు. రెగ్యులర్ సంఘాల పవర్ జె.ఎ.సి తమను మరోసారి మోసం చేసిందని భావిస్తున్నారు. మరో జె.ఎ.సి అయిన స్ట్రగుల్ కమిటీ బేషరతుగా సమ్మెకు మద్దతు ఇచ్చిన తర్వాత కూడా విరమించకుండా జె.ఎ.సి నాయకులు పోరాటాన్ని కొనసాగించాల్సి ఉండాల్సింది.

> **చర్చల పేరుతో విద్యుత్ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కార్మికులను, నాయకులను మోసం చేసింది. కాంట్రాక్ట్ కార్మికుల విలీనం పేరుతో గతంలో అనేక కమిటీలు వేసినా కాలయాపనే తప్ప ఒరిగిందేమీ లేదు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విద్యుత్ సంస్థల్లో కాంట్రాక్ట్ కార్మికులు అన్ని కోర్ యాక్టివిటీల్లో పని చేస్తున్నారు. అత్యంత ప్రమాదకరమైన పనుల్లో ఉన్నారు. విధి నిర్వహణలో అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు. కార్మికుల న్యాయమైన హక్కును కాలరాయడం దుర్మార్గం. యువగళంలో నారా లోకేష్ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీ అమలుకు ఐక్యంగా ఉద్యమించాలి.**

పీస్‌రేటు వర్కర్లుగా పనిచేస్తున్న బిల్ కలెక్టర్లు, మీటర్ రీడర్లు, స్టోర్ హమాలీలు తదితర క్యాడర్లు తమకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, తమను విద్యుత్ సంస్థ కార్మికులుగా గుర్తించాలని కోరుకుంటున్నారు. కానీ వీరి సమస్యలు కనీసం యాజమాన్యంతో ప్రస్తావనకే నోచుకోలేదు.

సచివాలయాల ద్వారా నియమించబడిన గ్రేడ్ 2 జె.ఎల్.ఎం లు తమకు ఎ.పి.ఎస్.ఇ.బి సర్వీసు రెగ్యులేషన్స్ అమలు చేయాలని కోరుకుంటున్నారు. తమను జె.ఎల్.ఎం లుగా నియమించకుండా ఆరు సంవత్సరాలుగా పని చేయించుకుంటున్నారని, తమకు సర్వీసు రెగ్యులేషన్ అమలు చేసి ఇతర విద్యుత్ ఉద్యోగులతో సమానంగా సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వీరికి సర్వీసు నిబంధనలు అమలు చేస్తామని చెబుతున్నా ఎప్పటి నుండి ఏ విధంగా అమలు చేస్తారో స్పష్టత లేదు. ఇప్పటికే వీరు 6 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న వారు. రెండు ఇంక్రిమెంట్లు పొందారు. సర్వీసు నిబంధనలు అమలు చేసినప్పుడు పే ప్రొటెక్షన్ ఇస్తారా? లేదా? స్పష్టత లేదు. ఈ కాలంలో వీరికి వచ్చిన లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ కొనసాగుతుందా? లేదా? స్పష్టత లేదు. వీరిని ఈ రోజు నుండీ సర్వీసు రెగ్యులేషన్ అమలు చేస్తే ప్రమోషన్ పొందడానికి కనీసం 2 సంవత్సరాలు ఆగాలి. అంటే ఇప్పటి దాకా చేసిన 6 సంవత్సరాల సర్వీసు ఏమైనట్లు!

రెగ్యులర్ ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాల్లో గతంలో జె.ఎల్.ఎం, ఎల్.డి.సి పోస్టులు ఇచ్చే వారు. కానీ గత ప్రభుత్వం హయాంలో అతి తక్కువ వేతనాలతో గ్రేడ్ 2 జె.ఎల్.ఎం పోస్టులు మాత్రమే ఇస్తున్నారు. దీన్ని సరి చేసి గతంలో వలే జె.ఎల్.ఎం, ఎల్.డి.సి పోస్టులను ఇస్తామని యాజమాన్యం తెలిపింది. ఇది స్థూలంగా యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఒప్పందం. సమస్యలు పరిష్కారమయ్యేదాకా పోరాటాలు నిర్వహిస్తామని, అక్టోబర్ 15 నుండి సమ్మె చేస్తామని, వెనక్కి తగ్గేదే లేదంటూ ఐక్యతతో జె.ఎ.సి పోరాటాన్ని ప్రారంభించింది. కానీ ముఖ్యమైన సమస్యలేవీ పరిష్కారం కాకుండానే వెనక్కి తగ్గింది. దాంతో అన్ని క్యాడర్ల ఉద్యోగుల్లో ప్రధానంగా 27 వేల మంది కాంట్రాక్ట్ కార్మికుల్లో తీవ్ర నిరాశ, కోపం కలిగించింది. చర్చల పేరుతో విద్యుత్ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కార్మికులను, నాయకులను మోసం చేసింది. కాంట్రాక్ట్ కార్మికుల విలీనం పేరుతో గతంలో అనేక కమిటీలు వేసినా కాలయాపనే తప్ప ఒరిగిందేమీ లేదు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విద్యుత్ సంస్థల్లో కాంట్రాక్ట్ కార్మికులు అన్ని కోర్ యాక్టివిటీల్లో పని చేస్తున్నారు. అత్యంత ప్రమాదకరమైన పనుల్లో ఉన్నారు. విధి నిర్వహణలో అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు. కార్మికుల న్యాయమైన హక్కును కాలరాయడం దుర్మార్గం. యువగళంలో నారా లోకేష్ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీ అమలుకు ఐక్యంగా ఉద్యమించాలి. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులరైజేషన్, ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఈఫీ) దేశవ్యాప్త పిలుపు మేరకు నవంబర్ 20న అన్ని రాష్ట్రాల్లో "చలో విద్యుత్ సౌధ" కార్యక్రమంలో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలి. విద్యుత్ యాజమాన్యం ఇప్పటికైనా...తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేలా... కార్మికులు ఐక్యంగా ఒత్తిడి తేవాలి.

దేశవ్యాప్తంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆదేశాలతో వివిధ రాష్ట్రాల్లో డిస్కాంలను, విద్యుత్తు రంగాన్ని ప్రైవేటీకరిస్తున్నారు. అదానీ, అంబానీ వంటి కార్పొరేట్లకు అప్పగిస్తున్నారు. మన రాష్ట్రంలోనూ అదే విధానాలను గత వైసిపి, ప్రస్తుత కూటమి ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయి. స్మార్ట్‌మీటర్ల పేరుతో అదానీకి ప్రయోజనం కలిగించడానికి దోపిడీకి పాలకులే సహకరిస్తున్నారు. విద్యుత్ రంగాన్ని ఆర్థికంగా దివాళా తీయించే విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తుంది. ఇటువంటి విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పశ్చిమ బెంగాల్, చండీగఢ్, పాండిచ్చేరి, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున ఇంజినీర్లతో సహా విద్యుత్ ఉద్యోగులు రోడ్లపైకి వచ్చి పోరాటాలు నిర్వహించడంతో అక్కడి ప్రభుత్వాలు ప్రైవేటీకరణ విధానాలు అవలంభించబోమని చెప్పక తప్పలేదు. కానీ మన రాష్ట్రంలో మాత్రం ఎక్కువ రెగ్యులర్ ఉద్యోగ సంఘాలు తమ సంస్థను కాపాడుకోవడానికి, తమ ఉద్యోగ భద్రతను కాపాడుకోవడానికి, ప్రజలపై ప్రైవేటీకరణ భారాలు తగ్గించడానికి ఇటువంటి ప్రతిఘటనకు ముందుకు రావకపోవడం శోచనీయం. ఇప్పటికైనా ఈ దిశగా ఆలోచించి పోరాటాలకు సన్నద్ధం కావడం ద్వారానే సంస్థను, తమ మనుగడను కాపాడుకోగలరు.

/ వ్యాసకర్త ఎ.పి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్, టీచర్స్, వర్కర్స్ జెఏసి చైర్మన్/

పండుగలు - ప్రజా సాంస్కృతిక ఉత్సవాలు

ఎం.బి విజ్ఞాన కేంద్రం అనుభవాలు

విశ్లేషణ

పి.మురళీకృష్ణ

మనం జరుపుకొనే పండుగలు, ఉత్సవాలు, జాతరలు, కొలుపులు మొదలైనవన్నీ మన సంస్కృతిలో భాగం. పండుగలు, ఉత్సవాలు అన్నీ మతపరమైనవి కాదు. మానవుడు మనుగడ కోసం ప్రకృతితో సాగించిన పోరాటంలో ఒక్కో విజయం సాధించడం ద్వారా అభివృద్ధి చెందాడు. సామూహికంగా, సమిష్టిగా పోరాడాడు. మాతృస్వామిక వ్యవస్థలో మహిళలదే కుటుంబాధిపత్యం. వేల సంవత్సరాలైనా అనేక ప్రదేశాలలో మహిళా దేవతలను ప్రజలు ఈనాటికీ ఆరాధిస్తున్నారు.

"చెడుపై మంచి విజయం" సాధించిన రోజు విజయదశమిగా భావిస్తారు. అదే దసరా పండుగగా ప్రసిద్ధి చెందింది. ఈ సందర్భంలో వివిధ ప్రాంతాలలో వివిధ రకాల సాంస్కృతిక కళా రూపాలు ప్రదర్శిస్తారు.

రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేనలతో కలిసి బిజెపి కూటమి ప్రభుత్వంలో భాగస్వామి అయ్యింది. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ లు తిరుపతి లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు కలిసిందని దుష్ప్రచారం చేశాయి. తిరుమల తిరుపతి దేవస్థానంలో అనేక దశాబ్దాలుగా ఉద్యోగాలు చేస్తున్న అన్య మతస్తులు ఉండరాదని డిమాండ్ లేవనెత్తారు. కూటమి ప్రభుత్వం వీరి చర్యలకు వంత పాడుతూ సహకరించడం విషాదకరం. రాష్ట్ర ప్రభుత్వం వినాయక చవితి పందిళ్ళకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేసింది. విశ్వ హిందూపరిషత్ "హైందవ శంఖారావం" పేరుతో జరిపిన సభకు ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల బస్‌లను వాడారు. ఆర్.ఎస్.ఎస్ పరివారం ప్రతి సందర్భాన్ని మత కోణంతో ఉద్రిక్తతలు రెచ్చగొడుతున్నాయి. ప్రజలు ఐచ్ఛికంగా జరుపుకొనే పండుగలలో ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసి మత ప్రచారాలకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. కోలాటాలు, నృత్యాలు నేర్పి దేవాలయాలు కేంద్రంగా మత కార్యకలాపాలు సాగించడం, తీర్థ యాత్రలకు ఉచితంగా తీసుకెళ్ళడం లాంటివి చేస్తున్నారు. హనుమాన్ యాత్రల పేరిట వందలాది మంది యువకులతో ప్రదర్శనలు చేయిస్తూ మతపర నినాదాలతో ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నారు.

విజయవాడ మహోత్సవ్ పేరుతో తెలుగుదేశం ఎం.పి ఆధ్వర్యంలో కోట్ల రూపాయలు ఖర్చు చేసి ముంబాయి, ఇతర రాష్ట్రాల నుండి ప్రముఖ డ్యాన్సర్లను, సినీ రంగ ప్రముఖులను తీసుకొచ్చి మిరిమిట్లుగొలిపే డిజిటల్స్‌తో కార్పొరేట్ సంస్కృతిని ప్రవేశ పెట్టారు. రాష్ట్ర టూరిజం శాఖ, ప్రభుత్వ యంత్రాంగాన్ని అంతా దీనికి వినియోగించింది. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం మతతత్వ, కార్పొరేట్ శక్తుల కలయికగా సాంస్కృతిక రంగాన్ని తయారుచేస్తున్నది. రాష్ట్రం విడిపోయి 11 సంవత్సరాలైనా రాజధాని ప్రాంతమైన విజయవాడలో లలిత కళల అకాడమీని ఏర్పాటు చేయలేదు. కళాకారుల శిక్షణలకు, ప్రదర్శనలకు సరైన వేదికలు లేవు.

ఈ నేపథ్యంలో విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం 'ప్రజల దసరా' జరపడానికి ప్రయత్నించింది. ప్రజలను ప్రేక్షకులుగా కాకుండా భాగస్వాములుగా చేయడం ద్వారా పండుగల స్ఫూర్తిని నేటి తరానికి అందించడం కీలకం. సాంస్కృతిక కార్యక్రమాలలో వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు. 11 మహిళా సంస్థలను ఉత్సవ కమిటీగా ఏర్పాటు చేసి కార్యక్రమాలను నిర్వహించడానికి కృషి చేసింది. కాలేజీలు కేంద్రంగా సాంస్కృతిక ఉత్సవాలు జరిగాయి. సెప్టెంబరు 18న సిద్ధార్థ కళాశాలలో 19న ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో ఇవి జరిగాయి. కోలాటాలు, వీధినాటికల పోటీలు, దాండియా, నర్సింగ్ కాలేజి కేరళ విద్యార్థులు తిరువైది (ఓనం) నృత్యం, ఎం.బి.వి.కె. తయారు చేసిన దాండియా ప్రదర్శనలు చేశారు. 30 కళాశాలల నుండి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. స్పృహప్తి బృందం బొమ్మల కొలుపు ద్వారా గర్భంలో ఆడపిల్ల దగ్గర నుండి బాలికలు, మహిళల జీవితాలలో సవాళ్ళు, మార్పులు, వివిక్షతా రూపాలను "క్లిప్ ఆర్ట్" రూపంలో తయారుచేసిన కార్యక్రమం ఆకట్టుకొన్నది. దేశభక్తి, అభ్యుదయ, జానపద పాటల నృత్యాలు, లఘు నాటికలు, రీల్స్, ఒక నిముషం స్ఫూర్తిదాయక ప్రసంగం పోటీలు జరిగాయి. మూఢవిశ్వాసాలు, మాదక ద్రవ్యాలు నివారణ మీద నాటికలు ప్రదర్శించారు. మహిళా సమస్యలపై బుర్రకథ ఆలోచింపచేసింది. కనకదుర్గ దుష్ట సంహారం కోసం నవ దుర్గల పేరిట 9 రకాల అవతారాలు ఎత్తిందని ప్రజల నమ్మకం. ఈనాటి సమాజం పురోగమనం కోసం కృషి చేస్తున్న విశిష్ట మహిళలైన శాంతా సిన్హా, వందనా శివ, రుక్మాబాయ్, రచయిత్రి మొల్ల, సునీతా విలియమ్స్, దువ్వూరి సుబ్బమ్మ, సోఫియా ఖురేషి, సోమయాజుల లలిత, యూసఫ్ మలాలా జీవితాలను ప్రతిబింబిస్తూ ఇచ్చిన ప్రదర్శనలు గొప్ప ఉత్తేజాన్ని కలిగించాయి. కళాశాలల ప్రిన్సిపాళ్లు, సాంస్కృతిక విభాగాల అధ్యాపకులు సహకరించారు. రెండు రోజుల కార్యక్రమంలో 1352 మంది కళాకారులతో కలిపి 1800 మంది పాల్గొనడం విశేషం. 'హింసా రహిత సమాజం-పర్యావరణ పరిరక్షణ' థీమ్ ప్రధానంగా ఫోకస్ అయ్యింది.

వీర వనితల ప్రభ మహోత్సవం

అక్టోబరు 1వ తేదీన 9 మంది వీర వనితల ఫోటోలతో ప్రభల మహోత్సవంలో 1000 మంది బాలబాలికలు పాల్గొన్నారు. మహిళా పోరాట యోధులు, సంఘ సేవకులైన ఝాన్సీ లక్ష్మీబాయి, రాణి రుద్రమదేవి, వీర గున్నమ్మ, డా॥ లక్ష్మీ సెహగల్, మదర్ థెరిస్సా, సావిత్రీబాయి పూలే, డా॥ కొమర్రాజు అచ్చమాంబ, దూబగుంట రోశమ్మ, హేమలతా లవణం చిత్రాలతో చేసిన ప్రదర్శన గొప్ప ఉత్తేజం కలిగించింది. ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 6.30 గంటల వరకు 8 గంటల పాటు నిరంతరాయంగా విజయవాడ సింగ్‌నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో 1425 కళాకారులతో కలిపి 2500 మంది పాల్గొనడం విశేషం.

సాధారణంగా దసరా సెలవులలో బాలబాలికలు బంధువుల ఇళ్ళకు, విహార యాత్రలకు వెళతారు. సెలవులైనా 10 రోజులపాటు ఆసక్తితో నృత్యాలు, కోలాటాలు నేర్చుకొన్నారు. ప్రధానంగా బడ్జెట్ స్కూళ్ల విద్యార్థుల్లో కేంద్రీకరించి జరిగాయి. ఇవన్నీ కార్మిక నివాస ప్రాంతాల్లో ఉన్నాయి. వేసవి కాలంలో సమ్మర్ క్యాంపులు నిర్వహించడం, స్కూళ్ళలో భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు, కన్నెగంటి హనుమంతు వంటి యోధులపై నాటికలు నేర్పడం ద్వారా ఆ సంబంధాలు కొనసాగించడం జరిగింది. నలుగురు డ్యాన్సు మాస్టర్లు 15 అభ్యుదయ పాటలతో కోలాటం, దాండియా, జానపద నృత్యాలకు 12 స్కూళ్ళల్లో శిక్షణ ఇచ్చారు. స్కూళ్ల యాజమాన్యాలు, తల్లిదండ్రులు తమ సొంత ఖర్చులతో వచ్చి ఉత్సవాలలో పాల్గొన్నారు. డ్యాన్సు నేర్పే సంస్థలు, కోలాట దళాలు డ్రస్‌లు, మేకప్‌లకు డబ్బు తీసుకోకుండా స్వచ్ఛందంగా వచ్చాయి. ఆటపాటలతో కూడిన విద్య లేనందున, నేర్చుకున్న సాంస్కృతిక రూపాలకు వేదికలు లేనందున ఈ ప్రోగామ్‌ను మంచి అవకాశంగా భావించారు.

> **విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం 'ప్రజల దసరా' జరపడానికి ప్రయత్నించింది. ప్రజలను ప్రేక్షకులుగా కాకుండా భాగస్వాములుగా చేయడం ద్వారా పండుగల స్ఫూర్తిని నేటి తరానికి అందించడం కీలకం. సాంస్కృతిక కార్యక్రమాలలో వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు. 11 మహిళా సంస్థలను ఉత్సవ కమిటీగా ఏర్పాటు చేసి కార్యక్రమాలను నిర్వహించడానికి కృషి చేసింది. కాలేజీలు కేంద్రంగా సాంస్కృతిక ఉత్సవాలు జరిగాయి.**

సెప్టెంబరు 23వ తేదీన విజయవాడ వన్‌టౌన్ ప్రాంతంలో 32 దళాలతో 4 గంటల పాటు సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. 496 మంది కళాకారులతో కలిపి 800 మంది ప్రజలు పాల్గొన్నారు. దసరా ఉత్సవ కమిటీ దీనిని నిర్వహించింది. ఈ కార్యక్రమాలలో విశాల వేదికలను కలుపుకోవడం, స్థానిక పెద్దలతో కమిటీలు వేయడం ప్రజలు విరివిగా పాల్గొనడానికి తోడ్పడింది. నిర్వహించే ప్రాంతంలో సాంస్కృతిక దళాలపై సర్వే చేయడం ద్వారా దళాలను గుర్తించడం, వారందరినీ కదిలించడం సాధ్యమైంది.

సాంప్రదాయకంగా జరిగే పండుగలను ఆర్‌ఎస్‌ఎస్, హిందూత్వ సంస్థలు మతతత్వం వైపు మళ్ళించడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నాయి. మనం వాటిని ప్రజల ఐక్యతా సమాహారంగా, సాంస్కృతిక ఉత్సవాలుగా జరపడానికి చేసిన ఈ కృషి మంచి అనుభవాలను ఇచ్చింది. నూతన పద్ధతులతో పండుగ నిర్వహించడం ముఖ్యమైన అంశం. అభ్యుదయకర సాహిత్యంతో పాటు, నృత్యాలు, నాటికలను రూపొందించి పిడివాద సంస్కృతిని ఎదుర్కొనాలి. కార్మిక నివాస ప్రాంతాలలో, గ్రామసీమల్లో ఇటువంటి ఉత్సవాలు పెద్ద సంఖ్యలో జరపాలి. లౌకిక వాదులు, ప్రగతిశీల ప్రజా రంగాలు, వివిధ సాంస్కృతిక వేదికలు ప్రతి పండుగలో జోక్యం చేసుకోవాలి. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన "భారతీయ సంస్కృతిని" కాపాడుకోవాలి.

/వ్యాసకర్త ఎం.బి విజ్ఞాన కేంద్రం కార్యదర్శి /

కేంద్రమే సుప్రీమా? కొలీజియం పీచేముడ్?

అవీ ఇవీ

సుప్రీం కోర్టు కొలీజియం ప్రధాన న్యాయమూర్తి సిజెఐ నాయకత్వంలో అయిదుగురు సీనియర్ జడ్జిలతో పనిచేస్తుంటుంది. దాని సిఫార్సులను కేంద్రం నోటిఫై చేయాల్సి వుంటుంది. ఈ మధ్యలో బోలెడు జాప్యాలు జరుగుతుంటాయి. ఈ విధంగా జడ్జిలను జడ్జీలే నియమించుకునే పరిస్థితి మరెక్కడా లేదనీ అన్ని అనర్థాలకూ ఇదే కారణమనీ నిరంతరం ఒక దాడి జరుగుతుంటుంది. దీన్ని చక్కదిద్దేందుకోసమే నియామకాల కమిషన్ వేయాలని ఒక బిల్లు కూడా మోడీ ప్రభుత్వం తీసుకొచ్చింది. వాస్తవానికి న్యాయ వ్యవస్థలో సమూల మార్పుల కోసం న్యాయ కమిషన్ నియమించాలని గతంలో అభిప్రాయం వుంటే కేవలం నియామకాలు మాత్రమే గుప్పిట్లో పెట్టుకోవాలన్నట్టు వ్యవహరించింది కేంద్రం. అదీ సుప్రీం కోర్టులో చెల్లుబాటు కాలేదు. ఏమైనా వర్గ సమాజంలో న్యాయవ్యవస్థ కూడా అందుకు అతీతంగా వుండటం ఎలా కుదురుతుంది? కాకపోతే రాజ్యాంగ నిబంధనల వ్యాఖ్యానం పరిరక్షణ బాధ్యత సుప్రీం కోర్టుదే గనక కొన్నిసార్లు మంచి తీర్పులు ఇచ్చి హక్కులను కాపాడటం కూడా జరుగుతుంటుంది. ఇది కూడా ఏలిన వారికి మింగుడు పడేది కాదు. సాహసోపేతమైన శాసనాలకు కోర్టులే అడ్డంకి అన్నట్టు మాట్లాడుతుంటారు. కొరకరాని కొయ్యల వంటి వారు జడ్జీలైతే మొదటికే మోసం. ఈ కారణంగానే కొలీజియం సిఫార్సు చేసిన చాలా పేర్లను తొక్కిపడుతుంటారు. ఆ క్రమంలో ఒరిస్సా హైకోర్టు నుంచి జస్టిస్ మురళీధరరావు వంటివారు ఎప్పటికీ సుప్రీంను చేరుకోలేకపోయారు. నెలలు, సంవత్సరాలు గడిచాక కొలీజియం తనకు తానుగా ఆ పేర్లను వెనక్కు తీసుకుంటుంటుంది. గతంలో సిజెఐగా ఎన్.వి.రమణ హయాంలో విస్తారంగా నియామకాలు జరిగాయి. మధ్యప్రదేశ్ హైకోర్టు నుంచి జస్టిస్ అతుల్ శ్రీధర్‌ను కొలీజియం చత్తీస్‌గఢ్ హైకోర్టుకు బదిలీ చేస్తే కేంద్రం ఆమోదించలేదు. తగాదా ఎందుకుని కొలీజియం దిగివచ్చి వారు కోరినట్టు అలహాబాద్ హైకోర్టుకే బదిలీ చేసింది. తమాషా ఏమంటే సుప్రీం కోర్టు నియామకాల కన్నా హైకోర్టుల నియామకాలే ఎక్కువ సమస్య అవుతున్నాయట. అన్నట్టు ఈ మధ్య ఎ.పి హైకోర్టుకు కూడా గతంలో బదిలీ అయిన న్యాయమూర్తులు కొందరు తిరిగి రావడం కూడా వార్త అయింది.

అతివాదం తారుమారు

'శ్మశానాల వంటి నిఘంటువులు దాటి...' అన్నాడు శ్రీశ్రీ కవితలో. ఎందుకంటే మాటలకు శాశ్వతంగా ఒకే అర్థం వుండకపోవచ్చు. ఉదాహరణకు సుత్తి కొట్టడం, పంపు కొట్టడం వంటి మాటలు తీసుకుంటే బోరు కొట్టడం, బుట్టలో వేసుకోవడం వంటి అర్థాలు వచ్చాయి. మార్క్సుకు ముందు దోపిడీ అంటే శ్రమ దోపిడీ అన్న అర్థం లేదు. ముఖ్యంగా రాజకీయ, సామాజిక రంగాలలో ఈ సమస్య ఎక్కువ. జపాన్ తొలి మహిళా ప్రధానిగా వచ్చిన తకాయిచిని అతివాదిగా అభివర్ణిస్తూ ఈ రోజు ఒక పత్రిక సంపాదకీయం రాసింది. తీరా చూస్తే ఆమె లక్షణాలు, భావాలన్నీ కరుడుగట్టిన అభివృద్ధి నిరోధకత్వానికి ప్రతిరూపాలు. అందుకు అతివాదం, మితవాదం అనే పదాల వాడుకను అప్పుడప్పుడూ మననం చేసుకోవాలి. ప్రపంచీకరణకు ముందు సమాజంలో పురోగమనం, సంస్కరణలు కోరేవారిని అతివాదులు అనేవారు. మితవాదులు అంటే యథాతథ స్థితిని కోరడం, పాత పద్ధతులకే కట్టుబడటం, పాలక వ్యవస్థలకు లోబడి వుండటం. మితభాషి అంటే మాటలను జాగ్రత్తగా వాడతారని అర్థం చెప్పేవారు. కాని మితభాషి, మితవాది మాటలు ఒకటి కాదు. గత రెండు మూడు దశాబ్దాలుగా విచ్చలవిడిగా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ కోరేవారే అతివాదులనీ, ప్రజా వ్యతిరేక సంస్కరణలను అదుపు చేయాలని కోరేవారిపై మితవాద ముద్ర వేయడం పరిపాటి అయింది. ఈ నిర్వచనం ప్రకారం ట్రంప్ అతివాది. మోడీ అతివాది. ఇప్పుడు వచ్చిన జపాన్ ప్రధాని తకాయిచి కూడా అంతే, పదాలతో పొరబడితే మొదటికే మోసం.

పవన్ కల్యాణ్ హడావుడి

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభిభాషణలూ ఆవేశాలు బొత్తిగా అంతుపట్టని రీతిలో సాగుతున్నాయి. రాజ్యాంగ పరంగా ఆ పదవి గౌరవ ప్రదమైందే తప్ప నిర్దిష్ట అధికారాలేమీ వుండవు. ఎన్నికల కొత్తలో కూటమి ఐక్యత కోసం పవన్ అభిమానులను సంతృప్తిపర్చడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇద్దరి ఫోటోలనూ పెట్టాలని ఆదేశించారు. అయితే ఏడాదిన్నర కావచ్చిన తర్వాత అనేక మార్పులు తప్పవు కదా? ఇప్పుడు లోకేశ్ ఫోటో కూడా అన్ని చోట్లా కనిపిస్తున్నది. అలాగే మొదట్లో పవన్ కల్యాణ్ హోం శాఖపై అసంతృప్తి వ్యక్తం చేస్తే మంత్రి అనిత వెళ్లి సర్దిచెప్పి వచ్చారు. కానీ ఇప్పటికి రెండు మూడు సార్లు ఆయన ఆ శాఖపై అసంతృప్తి చెప్పడం ఇబ్బందికరంగా మారుతున్నట్టు టిడిపి వర్గాలు చెబుతున్నాయి. డిప్యూటీ సి.ఎం గా ఆయన గౌరవంగా చెప్పొచ్చు గాని అన్ని శాఖలూ సమీక్షిస్తానంటే ఎలా అని వారు ప్రశ్నిస్తున్నారు. మత్స్యకారుల ముందు చేసిన సన్యాసం, సవాళ్ల వంటివి కూడా కూటమికి సంకటం తెచ్చి పెడుతున్నాయంటున్నారు. తాజాగా భీమవరం డిఎస్‌పి బదిలీ విషయంలో ఏకంగా ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు భిన్న స్వరం వినిపించడం అంతర్గత రాజకీయ సమస్యగానే మారుతుందంటున్నారు మరి.

- పీపీ

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @ gmail.com

10కి పైగా రాష్ట్రాల్లో ఎస్ఐఆర్

న్యూఢిల్లీ : మొదటి దశలో దేశవ్యాప్తంగా 10కిపైగా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సమగ్ర పరిశీలన (ఎస్ఐఆర్) నిర్వహించనున్నట్లు ఎన్నికల కమిషన్ తెలిపింది. ఎన్నికల అధికారుల రెండు రోజుల సమావేశాలు గురువారం ఇక్కడ ముగిసాయి. వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న కేరళ, అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్‌సహా 10కు పైగా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ నిర్వహించేందుకు సంసిద్ధతపై ఈ సమావేశాల్లో చర్చించారు. త్వరలో కమిషన్ పూర్తిస్థాయిలో చర్చించి, షెడ్యూల్‌ను ప్రకటిస్తుందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE, TENALI
I.P.NO. 33 /2025

Gelli Prasad ..... PETITIONER
Vs
1) Alapati Basavayya
2) Alapati Venkateswara Rao
3) Alapati Chandrasekara Rao
4) Alapati Rajini
5) Bodhuluri Kiran Kumar
6) Bodhuluri Koteswarao
7) Boddu Venkatrao
8) Boddu Venkata Rathamma
9) Chava Srinivasa Rao
10) Chekuri Sankar
11) Garikapati Anandababu
12) Gelli Satyanarayana
13) Grandi Suseela
14) Gunukula Sailaja
15) Kakaraparthi Hanumantha Rao
16) Kakaraparthi Nirmala
17) Kakaraparthi Ranagarao
18) Kakaraparthi Sivakumar
19) Katragadda Sambasivarao
20) Kosaraju Dhanalakshmi
21) Kosaraju Dhanalakshmi
22) Kothapalli Annapurnamma
23) Kothapalli Sambasivarao
24) Kothapalli Sridhar
25) Mallipeddi Padmaja Rani
26) Laavu Siva Prasad
27) Manne Srinivasarao
28) Meka Sankara Rao
29) Mukkamala Subbarao
30) Myneni Hariprasad
31) Nagalingam Ragava Sarma
32) Narla Venkateswara Rao
33) Narla Padmavathi
34) Narla Krishnakumari
35) Narla Vajramma
36) Paruchuri Jayaprakash
37) Paruchuri Seetaramanjaneyulu
38) Paruchuri Somasekar
39) Raparla Nanarao
40) Shaik Meera Saheb
41) Shaik Ramjani
42) Veluvolu Subbarao
43) Venigalla Haribabu
44) Alapati Devakumar
45) Alapati Padmaja
46) Atmakuri Balakoteswara Rao
47) Katragadda Basavapunnayya
48) Kavuru Basavayya
49) Koduru Nageswara Rao
50) Kommalapati Ajay
51) Kommalapati Sumasri
52) Kotapati Sambayya
53) Kurra Balakrishna
54) Mandava Bhaskararao
55) Shaik Meera Saheb
56) Sukavasi Lakshmi
57) Sukavasi Thatharao
58) Uppala Ramesh
59) Vaanapala Narendra Varma Raju
60) Vaanapala Subbamma
61) Medarametla Lakshmi Sowjanya
62) Swami Sundara Rao
63) Yekkala Harish
64) Yekkala Pitcharao
65) Yekkala Subramanyam
66) Chunduri Satyanarayana
67) Manne Krishnayya
68) Pavuluri Venkata Rambabu
69) Thatikonda Narayana Murthy
70) Vankayala Venkatrao
71) Bolisetty Venkateswara Rao
72) Kothamasu Badri Narayana
73) Kothamasu Malli
74) Kothamasu Rambabu
75) Aathukuri Nagaratnam
76) Aathukuri Rama Guravayya
77) Alaparthi Satyavathi
78) Alaparthi Venkayya
79) Alapati Supriya
80) Chimakurthi Nagarajakumarl
81) Chimakurthi Sitaramanjaneya Gupta
82) Lakshmi Murali Mohan Rice & Flour Mill
83) Gaddipati Ramadevi
84) Garlapati Murallmohan
85) Kolla Challamma
86) Kotapati Ramu
87) Muppavarapu Jyothi
88) Muppavarapu Nagaraju
89) Padmanabam Chandram
90) Padmanabam Hari
91) Pathuru Kishore
92) Pathuru Nagarani
93) Perla Vamsi Krishna
94) Singu Pavani
95) Singu Ramesh
96) Thunuguntla Pattabi Ramula Guptha
97) Thunuguntla Shyam Guptha
98) The Official Receiver, O/o Dist. Judge Court Compound, Guntur
... ..RESPONDENTS

పై నెంబరు ఐ.పి. మీ అందరిపై దాఖలు చేయబడి యీ పిటీషనర్‌ని ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పిటీషన్ దాఖలు చేయగా, శ్రీ కోర్టువారు ఇందులోని రెస్పాండెంట్స్ అయిన మీ అందరికీ జనరల్ నోటీసు నిమిత్తం పేపరు ప్రకటన కొరకు శ్రీ కోర్టువారు ఆర్డరు వేసి వున్నందున **ది. 03-11-2025**వ తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ న్యాయవాది గారి ద్వారా గానీ శ్రీ కోర్టువారిఎదుట హాజరు కాబడి మీ ఆక్షేపణలు తెలియజేయని యెడల మీ పరోక్షమున పై పిటీషన్‌ను తీర్మానించెదరని మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 03-11-2025

ఇట్లు
సిహెచ్. పవన్ చక్రధర్,
పిటీషనర్ తరపు న్యాయవాది,
విజయవాడ.
సెల్ నెం : **8799987111**

రష్యాపై ట్రంప్ కఠిన చర్యలు

- రెండు భారీ ఆయిల్ కంపెనీలపై ఆంక్షలు
- పుతిన్‌తో భేటీ రద్దు, మాస్కో అణువిన్యాసాల నేపథ్యంలో కీలక పరిణామం
- అంతర్జాతీయ మార్కెట్లపై ప్రభావం

వాషింగ్టన్ : రష్యా - ఉక్రెయిన్ యుద్ధం ముగింపు విషయంలో ఇప్పటికీ ఒక్క అడుగు కూడా ముందుకు పడటం లేదు. రష్యాను ఎలాగైన కట్టడి చేయాలనే ఆలోచనలో ఉన్న డోనాల్డ్ ట్రంప్.. మాస్కోపై కఠిన చర్యలకు దిగారు. రష్యాలోని రెండు అతిపెద్ద ఆయిల్ కంపెనీలు రోస్నెఫ్ట్, లుకోయిల్‌లపై ఆంక్షలు విధించారు. రష్యా ఆయిల్ కంపెనీలను టార్గెట్ చేసుకుంటూ విధించిన ఈ ఆంక్షలపై యుఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ప్రకటన చేసింది. ఇప్పటి వరకు రష్యా ఎనర్జీ సెక్టార్ (ఆయిల్, గ్యాస్ వంటివి)పై భారీ ఆంక్షలు విధించేందుకు యుఎస్ ప్రభుత్వం వెనుకాడేది. ట్రంప్, పుతిన్ ల మధ్య హంగేరి రాజధాని బుడాపెస్ట్‌లో జరగాల్సిన భేటీ అనూహ్యంగా రద్దు కావటం, మరోపక్క రష్యా అణువిన్యాసాలు చేపడుతున్న తరుణంలో అమెరికా నుంచి ఈ ఆంక్షల నిర్ణయం రావటం గమనార్హం. తాజా ఆంక్షలతో యుఎస్ కంపెనీలు, వ్యాపారవేత్తలు సదరు ఆయిల్ కంపెనీలతో వ్యాపారం చేయలేరు. యుఎస్ రెండోసారి ఆంక్షలు విధించేందుకు కూడా సంకేతాలు పంపుతున్నది. అమెరికా ఆంక్షల నిర్ణయంతో చమురు ధరలు పెరిగి అంతర్జాతీయ మార్కెట్‌పై ప్రభావం పడిందని విశ్లేషకులు, నిపుణులు చెప్తున్నారు.

రష్యా ఆదాయ వనరును దెబ్బ కొట్టాలని ట్రంప్ భావిస్తున్నాడు. చమురు ద్వారా రష్యాకు వచ్చే రెవెన్యూను క్రమంగా తగ్గించాలని ప్రయత్నిస్తున్నాడు.

రష్యా నుంచి చమురు కొంటున్న పలు దేశాలపై ఆంక్షలు, సుంకాలు విధిస్తున్నాడు. భారత్, చైనాలపై అమెరికా సుంకాలు విధించిన విషయం విదితమే. ప్రస్తుతం అమెరికా ఆంక్షలు విధించిన రోస్నెఫ్ట్, లుకోయిల్‌లు రష్యా ఆయిల్ అవుట్‌పుట్‌లో భారీ వాటాను కలిగి ఉండటమేగాక ఆ దేశానికి పెద్ద ఎత్తున రెవెన్యూకు కారణమవుతున్నాయి.

పెరగనున్న ధరలు!

అమెరికా ఆంక్షల నిర్ణయం చమురు వాణిజ్యంపై ప్రభావం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి. సరఫరాపై ప్రభావం పడి అంతర్జాతీయ ధరలు పెరగనున్నాయి. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేసే దేశాలు పునరాలోచనలో పడనున్నాయి. అమెరికా ఆంక్షల ప్రభావం రష్యాపై ఏ మాత్రమూ ప్రభావం చూపదని కొంతమంది విశ్లేషకులు వాదిస్తున్నారు. రష్యా ప్రధాన ఆదాయ వనరు దేశీయ ఉత్పత్తిపై విధించే పన్నుల ద్వారానే అధికంగా వస్తుందనీ, ఇది పూర్తిగా ఎగుమతులపై ఆధారపడదని అంటున్నారు. అమెరికా తాజా ఆంక్షల నేపథ్యంలో రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేసే, ముఖ్యంగా భారత్, చైనా వంటి దేశాలు ఏ విధంగా వ్యవహరించబోతున్నాయనేది ఆసక్తిగా మారింది.

అన్ క్లయిమ్డ్ ఖాతాలపై నేటి నుంచి ప్రచారం

- ఎస్ఎల్‌బిసి కన్వీనర్ సివిఎన్ భాస్కరరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో ఉన్న అన్ క్లయిమ్డ్ డిపాజిట్లను వాటి ఖాతాదారులు, హక్కుదారులు తిరిగి పొందే విధానంపై ప్రజలకు శుక్రవారం నుంచి ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ కన్వీనర్ సివిఎన్ భాస్కరరావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆర్థిక సేవల విభాగం ఆధ్వర్యంలో 'మీ మూలధనం-మీ హక్కు' పేరుతో డిసెంబర్ 31వ తేది వరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్లు తెలిపారు. అన్ని బ్యాంకుల జిల్లా స్థాయి అధికారులు, నియంత్రణాధికారులు, ప్రధాన బీమా సంస్థలు, మ్యూచువల్ ఫండ్, పెన్షన్ ఫండ్ విభాగాల ప్రతినిధులు జిల్లా కేంద్రాల్లో నిర్వహించే క్యాంప్‌ల్లో పాల్గొంటారని వివరించారు.

లడఖ్ చర్చలు పునఃప్రారంభం

- డిమాండ్లపై తగ్గేది లేదంటున్న లడఖ్ ప్రజలు

లడఖ్ : అనేక నిరసనలు, అల్లర్ల అనంతరం లడఖ్ చర్చలు పునఃప్రారంభమయ్యాయి. ఆర్టికల్ 371 కింద ప్రత్యేక నిబంధనలను పరిగణలోకి తీసుకుంటామని కేంద్రం తెలిపింది. కేంద్ర హోం మంత్రిత్వశాఖ అధికారులతో సమావేశం తర్వాత అపెక్స్ బాడీ లేహ్, కార్గిల్ డెమొక్రాటిక్ అలయన్స్ ఈ విషయాన్ని తెలిపాయి. లడఖ్‌కు రాజ్యాంగ రక్షణలు కోరుతూ ఈ రెండు పౌర సమాజ సంకీర్ణాలు ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న విషయం విదితమే. లడఖ్‌కు రాజ్యాంగ రక్షణలు కోరుతూ జరిగిన నిరసనల్లో పోలీసులు జరిపిన కాల్పుల్లో నలుగురు వ్యక్తులు మరణించిన విషయం తెలిసిందే. ఈ ఘటన జరిగిన దాదాపు ఒక నెల తర్వాత ఈ రెండు పౌర సంఘాలు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అధికారులతో సమావేశమయ్యాయి. దీంతో తిరిగి చర్చలు ప్రారంభమయ్యాయి. గత మూడేళ్ల నుంచి కేంద్రపాలనకు వ్యతిరేకంగా లడక్ ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు చేస్తున్నారు. రాష్ట్ర హోదా కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. తమ భూభాగం, సంస్కృతి, వనరులకు రాజ్యాంగపరమైన రక్షణ కల్పించాలని కోరుతున్నారు. దీంతో ఈ డిమాండ్ల విషయంలో తాజాగా నిరసనలు తీవ్ర రూపం దాల్చిన విషయం విదితమే.

2019 ఆగస్టు 5న కేంద్రంలోని మోడీ ప్రభుత్వం.. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేసి.. ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. అందులో ఒకటి జమ్ముకాశ్మీర్ కాగా.. ఇంకోటి లడఖ్. ఆ సమయంలో లేహ్‌లో చాలామంది ఈ నిర్ణయాన్ని స్వాగతించినప్పటికీ.. ఏడాదిలోపే కేంద్రం నేతృత్వంలోని లెఫ్టినెంట్ గవర్నర్ పాలనలో రాజకీయ శూన్యత ఏర్పడిందని పేర్కొంటూ ఆందోళనలు మొదలయ్యాయి.

తాజా పరిణామంపై పౌర సంఘాలు తమ వైఖరిని స్పష్టం చేస్తున్నాయి. రాష్ట్ర హోదా, రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ కింద చేర్చాలన్న తమ డిమాండ్లను వారు పునరుద్ఘాటిస్తున్నారు. "లడఖ్‌కు ఆర్టికల్ 371ని పరిగణించవచ్చని హోం మంత్రిత్వ శాఖ అధికారులు మాకు సూచించారు. భారత రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ కింద చేర్చడం, రాష్ట్ర హోదా కల్పించాలన్న డిమాండ్ల పట్ల దృఢంగా ఉన్నాం" అని అపెక్స్ బాడీ లేహ్ సహ-కన్వీనర్ చెర్రింగ్ డోర్జయ్ లక్రుక్ తెలిపారు. కార్గిల్ డెమొక్రాటిక్ అలయన్స్‌కు చెందిన సజ్జాద్ కార్గిలి కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారు.

హింస తర్వాత జైలుపాలైన సామాజిక కార్యకర్త, లడఖ్ ఉద్యమ నేత సోనమ్ వాంగ్‌చుక్, మరో 20 మందిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూనే ఉంటామని లక్రుక్ చెప్పారు.

కేంద్రం చెప్తున్న ఆర్టికల్ 371 'తాత్కాలిక, పరివర్తన, ప్రత్యేక నిబంధనల'తోపాటు కొంతవరకు పరిపాలనా స్వయంప్రతిపత్తితో వికేంద్రీకృత పాలనను అందిస్తుంది. ఇది అసోం, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, గోవా, గుజరాత్, కర్నాటక, మహారాష్ట్ర, మణిపూర్, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, తెలంగాణ వంటి 12 రాష్ట్రాల్లో వర్తిస్తుంది.

మహాగట్ బంధన్‌పై మోడీ విమర్శలు

న్యూఢిల్లీ : బీహార్‌లో మహాగట్ బంధన్‌పై ప్రధానమంత్రి నరేంద్రమోడీ విమర్శలు గుప్పించారు. ప్రతిపక్షాలది 'మహాగట్‌బంధన్' కాదని.. 'లఠ్‌బంధన్ (నేరస్థుల కూటమి)' అని అన్నారు. ఆ పార్టీల నేతలంతా బెయిల్‌పై బయట తిరుగుతున్న వారేనని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

నెం.16/2025-26, నిట్ నెం.60 నుండి 64, తేది: 18.10.2025

కార్యపాలక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజన్, బాపట్ల పరిధిలోని వివిధ నియోజికవర్గములలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన 5 పనులకు **అంచనా విలువ:** రూ.85.00 లక్షలకు మంజూరు చేయబడినవి. టెండర్లు ది.27.10.2025 నుండి https://www.tender.apeprocurement.gov.in ద్వారా చూడగలరు. ఫోన్ నెం. 9394780575.

DIPRNo: 17839/CL/ADVT/1/1/2021-22

సం/- కార్యపాలక ఇంజనీరు,
పి.ఆర్.ఐ/పి.ఐ.యు డివిజన్, బాపట్ల

Piramal Finance
పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్(పిఎఫ్ఎల్)

రిజిస్టర్డ్ ఆఫీస్ చిరునామా: రిజిస్టర్డ్ ఆఫీస్ చిరునామా: యూనిట్ నెం.601, 6వ అంతస్తు పిరమల్ అమిత భవనం, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, కమానీ జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబై-400 070.
సిఐఎన్ : **L65910MH1984PLC032639** వెబ్ సైట్:- www.piramalfinance.com.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 (1)తో చదవబడుతుంది. కింద సంతకం చేసిన వ్యక్తి పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ (పిఎఫ్ఎల్) (గతంలో పిరమల్ క్యాపిటల్ మరియు హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) యొక్క అధీకృత అధికారి ...

లోన్ కోడ్/శాఖ/రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు)/హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి మొత్తం	సెక్యూర్డ్ ఆస్తి (స్థిర ఆస్తి) యొక్క వివరణ
లోన్ కోడ్ నెం: BLSA0000D498, గుంటూరు(బ్రాంచ్) ...	తేది: 16-09-2025, రూ.36,22,632/- ... ఎన్‌పిఎ (03-08-2025)	గుంటూరు జిల్లా ...
లోన్ కోడ్ నెం: BLSA00055091, గుంటూరు(బ్రాంచ్) ...	తేది: 16-09-2025, రూ.55,60,186/- ... ఎన్‌పిఎ (03-08-2025)	...
లోన్ కోడ్ నెం: BLSA0000A02B, గుంటూరు (బ్రాంచ్) ...	తేది: 26-09-2025, రూ.25,69,115/- ... ఎన్‌పిఎ (03-08-2025)	గుంటూరు జిల్లా ...
లోన్ కోడ్ నెం: HLSA0000DF48, విజయవాడ (బ్రాంచ్) ...	తేది: 26-09-2025, రూ.20,02,058.82/- ... ఎన్‌పిఎ (03-08-2025)	...
లోన్ కోడ్ నెం: BLSA0003EE66, విజయవాడ (బ్రాంచ్) ...	తేది: 10-09-2025, రూ.34,70,850/- ... ఎన్‌పిఎ (03-08-2025)	ఎస్.ఓ.ఎస్ నెం.463, డోర్ నెం.28-7-7, ... కృష్ణా- 520002, ఆంధ్రప్రదేశ్.
లోన్ కోడ్ నెం: M0161129, ...	తేది: 10-09-2025, రూ.45,87,789/- ... ఎన్‌పిఎ (03-08-2025)	113.2 చదరపు గజాలు లేదా 94.653 చదరపు మీటర్ల ...

పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు పిఎఫ్ఎల్‌కి చెల్లింపు చేయడంలో విఫలమైతే, పిఎఫ్ఎల్ చట్టంలోని సెక్షన్ 13(4) మరియు వర్తించే నిబంధనల ప్రకారం పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులపై చర్యలు తీసుకుంటుంది, ఖర్చులు మరియు పరిణామాలకు సంబంధించి రుణగ్రహీతల బాధ్యత పూర్తిగా ఉంటుంది. పిఎఫ్ఎల్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా పైన పేర్కొన్న ఆస్తులను బదిలీ చేయడం నుండి రుణగ్రహీతలను చట్టం ప్రకారం నిషేధించారు. ఈ చట్టంలోని నిబంధనలను లేదా దాని కింద చేసిన నియమాలను ఉల్లంఘించిన లేదా ఉల్లంఘించడానికి ప్రోత్సహించిన ఏ వ్యక్తి అయినా చట్టం ప్రకారం జైలు శిక్ష మరియు / లేదా జరిమానా విధించబడును.

తేది : 24.10.2025 / ప్రదేశం : విజయవాడ, ఆంధ్రప్రదేశ్
సం/- (అధీకృత అధికారి), పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్.

SMFG India Credit
ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్.

కార్పొరేట్ కార్యాలయం: ... 102 మరియు 103, 2 నార్త్ ఎవెన్యూ, మేకర్ మ్యాక్సిటి, బంద్రా కుర్లా కాంప్లెక్స్, బంద్రా (తూ), ముంబై-400051

స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ నోటీసు

... 9(1) నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ... 15 రోజుల ఇ-వేలం విక్రయ నోటీసు ...

రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/ లోన్ ఖాతా	డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం	స్థిరాస్తి వివరణ	రిజర్వ్ ధర, ఇఎండి మరియు ఇఎండి సమర్పణ చివరి తేది	ఇ-వేలం యొక్క తేది మరియు సమయం
1. ... 2. ... 3. ... లోన్ ఖాతా నెం: 212120911233855	16-10-2023 నాటికి రూ. 22,02,176/- ...	...	రిజర్వ్ ధర: రూ.30,07,125/- ... ఇఎండి: రూ.3,00,750/- ... ఇఎండి సమర్పణ చివరి తేది: 10-11-2025	తేది 11.11.2025 సమయం ఉ.11:00 నుండి మ.02:00 గం ల వరకు ఒక్కొక్కటి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో

... +91-9884776478 ... www.smfgindiacredit.com ... ఎస్ఎంఎఫ్‌జి/సెక్యూర్డ్ ...

తేది: 24-10-2025
ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్

AXIS BANK LIMITED

రిటైల్ లెండింగ్ మరియు పేమెంట్ గ్రూప్ (లోకల్ కార్యాలయం/శాఖ) : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డోర్.నం.30-22-79, శ్రీ టవర్స్, ... విజయవాడ-520002

రూల్ 8(1) క్రింద స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)

... ఎదురు, లా వద్ద గార్డెన్, ఎలిస్‌బ్రిడ్జి, అహ్మదాబాద్-380006 ... (లోకల్ కార్యాలయం/శాఖ) : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డోర్.నం. 30-22-79, ... సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ... సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో ...

క్ర. సం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు), హామీదారుల పేరు/ చిరునామా	బాకీ రూ.లలో	తనఖాకు సమానంగా ఆఫర్ చేయబడిన ఆస్తులు మరియు స్వాధీనత తేది
5.	1. శ్రీ గురుగుబెల్లి శ్రీ కిరణ్, తండ్రి. గురుగుబెల్లి అప్పారావు, ... శ్రీ గురుగుబెల్లి శ్రీ కిరణ్, తండ్రి. గురుగుబెల్లి అప్పారావు, ప్లాట్ నెం.18, సర్వే నెం.55, బ్లాక్ నెం.1, అన్నపూర్ణ కాలని, మీర్‌పేట గ్రామం, ఉప్పల్ (ఎం), కాప్రా సర్కిల్, హైదరాబాద్, తెలంగాణ - 500058 వద్ద కూడా, శ్రీ గురుగుబెల్లి శ్రీ కిరణ్, తండ్రి. గురుగుబెల్లి అప్పారావు, డోర్ నెం.6-153, ఏలూరు రోడ్, కైకలూరు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521333. 2. శ్రీ గురుగుబెల్లి పాండురంగ రావు, తండ్రి. గురుగుబెల్లి అప్పలనరసయ్య, డోర్ నెం.6-153, ఏలూరు రోడ్, కైకలూరు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521333 డిమాండ్ ప్రకటన తేది:-17-06-2025 లోన్ అకౌంట్ నం. PHR006905906902 & LTR006908684621	రూ. 98,20,747.26/- ... ఏడు రూపాయల ఇరవై ఆరు పైసలు మాత్రమే)	... నం.18లో, క్రొత్తగా నిర్మించబడిన ఇంటి వివరాలు సర్వే నం.55/ ... కొలతలు 150 చ.గ.లు లేదా 125.4 చ.మీ.లు, ప్లింత్ ... 3600 చ.అ.గు.లతో (గ్రౌండ్ ఫ్లోర్ 1200 చ.అ.గు.లు, 1 ... అంతస్తు 1200 చ.అ.గు.లు మరియు 2 వ అంతస్తు 1200 చ.అ.గు.లు) బ్లాక్ నం.1, అన్నపూర్ణ కాలని, మీర్‌పేట గ్రామం, ఉప్పల్ మండలం, జిహెచ్‌ఎంసి క్రింద, కప్ర సర్కిల్, మెడికల్, మల్కాజ్‌గిరి జిల్లా వద్ద వుంది. **సరిహద్దు: ఉత్తరం:** ప్లాట్ నం.17 **దక్షిణం:** ప్లాట్ నం.19 **తూర్పు:** 30' అడుగుల వెడల్పు రోడ్డు **పడమర:** ప్లాట్ నం.23 లాంఛనాప్రాయ స్వాధీనత : 22-10-2025

తేది: 24.10.2025
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
సం/- అధీకృత అధికారి
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

YES BANK
యస్ బ్యాంక్ లిమిటెడ్
క్రాంతి ఆర్కేడ్, డి.నెం.40/1/59, బెంజి సర్కిల్ దగ్గర, విజయవాడ-520010. మొబైల్ నెం.99493 98805

SARFAESI చట్టం నిబంధన 13(2) ప్రకారం నోటీసు ప్రకటన

ఈ క్రింద చెప్పబడిన ఋణగ్రహీత(లు), హామీదారు(లు)/తనఖాదారు(లు) తమ ఋణ ఖాతా అసలు మరియు వడ్డీ చెల్లింపుతో విఫలమైనందున పై బ్యాంకు వారిచే నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఏ)గా గుర్తించబడినవి. కనుక పై చట్టం, నిబంధన 13(2) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం, వీరికి మా వద్ద గల చివరిగా తెలిసిన చిరునామాలతో నోటీసు పంపగా మాకు తిరిగి వచ్చినందున ఈ బహిరంగ ప్రకటన జారీచేయడమైనది.

1. ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు, తనఖాదారుల పేర్లు: సముద్రాల లెనిన్ బాబు (ఋణగ్రహీత) సముద్రాల కాశింబీ (సహ-ఋణగ్రహీత /హామీదారు)
ఒప్పందం నెం.: **MIC012401508767**
ఋణ విధానం&లోన్ అమౌంట్ : మార్ట్‌గేజ్ ఋణ సౌకర్యం రూ.15,00,000/- (అక్షరాలా పదిహేను లక్షల రూపాయలు మాత్రమే)
13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.16.09.2025 నాటికి రూ.14,79,119/- (అక్షరాలా పద్నాలుగు లక్షల డెబ్బై తొమ్మిది వేల నూట పంతొమ్మిది రూపాయలు మాత్రమే)
ఎన్‌పిఏ తేది: 13-సెప్టెంబర్-2025 నోటీసు తేది: 17-సెప్టెంబర్-2025
సెక్యూర్డ్ ఆస్తి వివరాలు : ఆంధ్రప్రదేశ్-530001, విజయవాడ, రాజీవ్‌శర్మ నగర్, లంబాడీపేట, విద్యాధరపురం వద్ద, ఆర్.యస్.నెం.144/3బి, (డి.నెం.99ఎ/1) లోని డి.నెం.5-6-59/39-6సి, (పాత డోర్ నెం.5-6-59/39-6), క్రొత్త అసెస్‌మెంట్ నెం.35952, (పాత అసెస్‌మెంట్ నెం.35861, 3868డి/4డి), మున్సిపల్ వార్డు నెం.5 (పాత మున్సిపల్ వార్డు నెం.5బి) లోని 63.25 చ.గ.లు విస్తీర్ణంలో గల ఆర్‌సిసి భవనము ఆస్థి. హద్దులు : మొత్తం భవనమునకు హద్దులు : **ఉత్తరం** : బోగవల్లి సునీల్ కుమార్ గారి ఆస్థి, **దక్షిణం** : షేక్ బీబి ఫాతిమా గారి ఆస్థి వెడల్పు 32.6 అడుగులు, **తూర్పు** : సిహెచ్.రాజు గారికి చెందిన ఆస్థి-17.6 అడుగులు, **పడమర** : 10 అడుగులు వెడల్పు రోడ్డు వెడల్పు 17.6 అడుగులు.

కనుక పైన చెప్పిన ఋణగ్రహీత(లు) మరియు / లేదా, హామీదారు(లు) తనఖాదారు(లు), పై బ్యాంక్ వారికి బకాయి మొత్తం ఈ ప్రకటన తేదీ నుండి 60 రోజులలోపుగా చెల్లించవలెను. ఒక వేళ పై వ్యక్తులు విఫలమైనచో **SARFAESI** చట్టం యొక్క నిబంధన 13 యొక్క సబ్ సెక్షన్ (4) ప్రకారం, నోటీసు గడువు 60 రోజులు పూర్తి అయిన తరువాత (గడువు ముగిసిన) ఆ తదుపరి చర్యలు తీసికొనబడును.

మరియు, **SARFAESI** చట్టం యొక్క నిబంధన 13(8) ప్రకారం మా బకాయి వసూలు అగునంత వరకు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు కాస్ట్లు కలిపి అమ్మకం తేదీ ప్రకటన ముందువరకు, ఈ సెక్యూర్డ్ ఆస్తులను ఎట్టి అమ్మకం, బదలాయింపు జరపరాదని మీ దృష్టికి తెలియపరచడమైనది.

తేది: 23-10-2025, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, యస్ బ్యాంక్ లిమిటెడ్

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
కంచికచర్ల బ్రాంచి (13751)
కంచికచర్ల మండలం, ఎన్.టి.ఆర్ జిల్లా.

వాహనం అమ్మకం నోటీసు

ఈ క్రింద పేర్కొన్న వాహనం(లు) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (బ్యాంక్) ద్వారా ఫైనాన్స్ చేయబడి, నిర్ణిత గడువులో చెల్లింపు చేయని ఋణగ్రహీత/హామీదారు నుండి స్వాధీనం చేసుకోబడిన వాహనం అమ్మకానికి అందుబాటులో ఉంది. వాహనంను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్నవారు భౌతిక తనిఖీ మరియు వాహనం వివరాల కోసం క్రింద సంతకం చేసిన బ్యాంక్ వారిని సంప్రదించవచ్చు.

ఉద్దేశిత కొనుగోలుదారులు తమ ఆఫర్ లెటర్‌తో పాటు **రూ. 31,000/- (అక్షరాలా ముప్పై ఒక్క వేల రూపాయిలు మాత్రమే)** వాపసు చేయదగిన / సర్దుబాటు చేయదగిన బ్యాంకర్స్ చెక్ లేదా పే ఆర్డర్‌ను ఉపయోగించి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కంచికచర్ల** కు అనుకూలంగా, చెల్లింపబడే విధంగా వడ్డీ లేని ధరావత్తు సొమ్మును డిపాజిట్‌గా సమర్పించాలి.

ఉద్దేశిత కొనుగోలుదారులు తమ ఆఫర్‌ను "**వాహనం నెం. AP 39 SE 2908** కొనుగోలు కోసం కొటేషన్" అని ఉన్న సీలు చేసిన కవరులో సమర్పించాలి మరియు **ది. 24.11.2025న ఉదయం 10:00** గంటలలోపు క్రింద సంతకం చేసిన బ్యాంక్ వారికి చేరాలి. సీల్డ్ కోటేషన్లు **ది.24.11.2025న ఉదయం 11:00** గంటలకు తెరవబడతాయి మరియు తమ ఆఫర్‌లను సమర్పించిన కొనుగోలుదారులు ఆ సమయంలో హాజరు కాగలరు.

విజయవంతమైన బిడ్డర్లు కోట్ చేసిన ధరను కోటేషన్ తెరిచిన తేది నుండి 10 (పది) పని దినములలోపు లేదా బ్యాంక్ పొడిగించిన ఏదైనా సమయం లోపు పూర్తిగా జమ చేయాలి, అలా చేయడంలో విఫలమైనచో ధరావత్తు సొమ్ము జప్తు చేయబడుతుంది మరియు వాహనం(లు) తక్షణమే విక్రయించబడుతుంది.

వాహనం(లు) "ఉన్నది ఉన్నట్లుగా" విక్రయించబడుతుంది మరియు బ్యాంక్ వారు నిర్ణయించిన రిజర్వ్ ధర కంటే తక్కువకు విక్రయించబడదు. క్రింద సంతకం చేసిన బ్యాంక్ వారు ఎటువంటి కారణం చెప్పకుండా అన్ని లేదా ఏవైనా ఆఫర్‌లను ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికి అధికారం కలిగియున్నారు.

వాహనం వివరాలు (తయారీ & మోడల్ & సంవత్సరం)	రిజిస్ట్రేషన్ నెం.	రిజర్వు ధర
Maruti Suzuki Swift VXI 2023 Make	AP 39 SE 2908	రూ. 3,10,000/- (జిఎస్‌టి మినహాయించి)

చట్టబద్ధమైన బకాయిలు, నిర్వహణ ఛార్జీలు మరియు ఏవైనా ఇతర బకాయిలు/ఛార్జీలు ఉంటే వాటిని కాబోయే కొనుగోలుదారు తన సొంత వనరుల నుండి భరించాలి.

తేది: 22-10-2025
బ్రాంచి హెడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
లబ్బీపేట శాఖ,
డోర్ నెం.39-10-5, వి.యన్.ఆర్ టవర్స్, లబ్బీపేట, విజయవాడ-10
ఫోన్ :8928903431, ubin0803430@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ ప్రకటన (30 రోజుల నోటీస్) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

టూ : **ఋణగ్రహీతలు మరియు స్థిరాస్తి వివరములు**

ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) **శ్రీ ధనాల శ్రీనివాసరావు,** తండ్రి: తాతయ్య, 2) **శ్రీమతి ధనాల శ్రీదేవి,** భర్త: శ్రీనివాసరావు, డోర్ నెం.5-7/8-19, కె.యల్ రావు పార్క్ వెనుక, చిట్టినగర్, విజయవాడ-520004. స్థిరాస్థి వివరములు: షెడ్యూలు-1: విజయవాడ, విద్యాధరపురం, చిట్టినగర్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్,మున్సిపల్ వార్డ్ నెం.5/2, ఆర్.యస్ నెం. 144/5 & 1, డి.నెం.5-7/8-19 సమీపంలో మొత్తం 83.35 చ॥గ॥లలో 25 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా. దీనికి హద్దులు: **తూర్పు:** శ్రీమతి దోగిపర్తి భారతిదేవి గారి ఆస్తి, **దక్షిణం:** ఐటమ్ నెం.4 (ఇంటి నెం.1), **పడమర:** 12 అడుగుల జాయింట్ రోడ్, **ఉత్తరం:** దారిరేవుల జార్జి & ఒంగోలు శ్రీనివాసరావు గార్ల ఆస్తి. షెడ్యూలు-2: పైన పేర్కొన్న షెడ్యూల్-1లో 1వ అంతస్తులో 600 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో అన్ని సౌలభ్య హక్కులతో నిర్మించిన రెసిడెన్షియల్ ఫ్లాట్ శ్రీ ధనాల శ్రీనివాసరావు, తండ్రి.తాతయ్య గారికి చెందినది. దీనికి హద్దులు: **తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** స్టేర్ కేస్ & కామన్ కారిడార్, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.
డిమాండ్ నోటిసు తేది: 04-04-2018 **స్వాధీనత నోటిసు తేది: 20-08-2018**

ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) **శ్రీ దేవిరెడ్డి జగదీష్,** తండ్రి: దుర్గారావు, 2) **శ్రీ దేవిరెడ్డి దుర్గారావు,** తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు), డోర్ నెం.76-8/2-9/2, మానవ్‌మందిర్ రోడ్, భవానిపురం, విజయవాడ, 3) **శ్రీ దేవిరెడ్డి శివకుమార్,** తండ్రి: దుర్గారావు, 4) **శ్రీ దేవిరెడ్డి దుర్గారావు,** తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు), ఫ్లాట్ నెం. జిఎఫ్-2, (గ్రౌండ్ ఫ్లోర్, భవ్య రెసిడెన్సి), గొల్లపూడి గ్రామం, అయ్యప్ప స్వామి గుడి వెనుక, గొల్లపూడి గ్రామ పంచాయితీ, విజయవాడ. స్థిరాస్థి వివరములు: షెడ్యూలు-1: కృష్ణాజిల్లా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామపంచాయితి, గొల్లపూడి గ్రామం, (గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం. జిఎఫ్-2, ఫ్లాట్ నెం.13 డోర్ నెం.4-43 సమీపంలో సర్వే నెం.553/4 కలిగి మొత్తం 232.27 చ॥గ॥ల లేదా 196.42 చ॥మీ॥లలో 38.7 చ॥గ॥ల లేదా 32.358 చ॥ల॥ల అవిభాజ్యపు ఖాళీ స్థలం. దీనికి హద్దులు: **తూర్పు:** ... షెడ్యూలు-2: పైన పేర్కొన్న షెడ్యూల్-1లో, "భవ్య రెసిడెన్సి" ఫ్లాట్ నెం.జిఎఫ్-2, (గ్రౌండ్ ఫ్లోర్‌లో ...
డిమాండ్ నోటిసు తేది: 11-07-2018 **స్వాధీనత నోటిసు తేది: 22-05-2019**

ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) **శ్రీమతి కొమ్ము లక్ష్మీ,** భర్త: వెంకట సత్య రామ ప్రసాద్, 2) **శ్రీ కొమ్ము వెంకట సత్య రామ ప్రసాద్,** తండ్రి: నాగేశ్వరరావు, డోర్ నెం.23-24-54, సి-బ్లాక్, ఫెంట్ హౌస్, 3వ ఫ్లోర్, సాయి శ్యామ సుందర నిలయం, బ్రాహ్మయ పంతులు రోడ్, సత్యనారాయణపురం, విజయవాడ-520011. ...
డిమాండ్ నోటిసు తేది: 06-04-2021 **స్వాధీనత నోటిసు తేది: 10-01-2022**

ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) **శ్రీ కిలారు శివ ప్రసాద్,** తండ్రి: రామ మోహన్‌రావు, 2) **శ్రీ బోడె వెంకటేశ్వరరావు,** ... పోరంకి, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా-521137 ... చలపతిరావు గారికి చెందిన సైట్, **దక్షిణం:** బజార్, **పడమర:** బోడె కోటేశ్వరరావు గారికి చెందిన సైట్, **ఉత్తరం:** కర్లపూడి వెంకటేశ్వరరావు గారికి చెందిన సైట్. షెడ్యూలు-2: పైన పేర్కొన్న షెడ్యూల్-1లో, "అన్నపూర్ణ నిలయం" ఫ్లాట్ నెం. యస్.ఎఫ్-2, 2వ ఫ్లోర్, డి.నెం.13-99లో నిర్మించబడిన రెసిడెన్సియల్ ఫ్లాటు మరియు 815.00 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 258.00 చ॥అ॥ల బాల్కని ఏరియా, 135.00 చ॥అ॥ల కామన్ ఏరియా, 125.00 చ॥అ॥ల పార్కింగు ఏరియా **శ్రీ కిలారు శివ ప్రసాద్,** తండ్రి: రామ మోహన్‌రావు గారికి చెందినది. దీనికి హద్దులు: **తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:**మెట్లు మరియు కారిడార్. (నోటీసు తేదీ : 18-10-2025)
డిమాండ్ నోటిసు తేది: 24-01-2022 **స్వాధీనత నోటిసు తేది: 13-12-2023**

విషయం: SARFAESI Act (Act 54 of 2002) క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు తనఖా పెట్టిన పైన వివరించిన ఆస్థి బకాయి మొత్తము రాబట్టుటకు అమ్మకం జరుగుతుంది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లబ్బీపేట శాఖ, డోర్.నెం. 39-10-5, వి.యన్.ఆర్. టవర్స్, లబ్బీపేట, విజయవాడ-10.వారు సెక్షన్ 13(2) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ Act 2002.క్రింద తేదీన డిమాండ్ నోటీసు జారీచేసినారు అందులో నిర్మిత సమయంలో బకాయిలు చెల్లించమని కోరినారు.

మీరు తగు నోటీసుకు స్పందించనందున అధీకృత అధికారి సెక్షన్ 13(4) Act రీడ్ విత్ రూల్ 6/8 సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) నిబంధనలు 2002, క్రింద ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.

తగు ఆస్తులను స్వాధీనం చేసుకునపటికి మీరు బ్యాంకు కు బాకాయి చెలించలేదు కునుక మీ ఆస్తులను ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల తరువాత ఈ-వేలం ద్వారా అమ్ముటకు అధీకృత అధికారి నిర్ణయించడమైనది. ఈ-వేలం సమయం, తేదీ, రిజర్వు ధర సర్వీస్ ప్రొవైర్ వివరములు విడిగా తెలియచేయబడును మీరు గనక బ్యాంకు కు బకాయ ,వడ్డీ, ఖర్చులు ఈ వేలం సమయం లోపు చెలించనట్లయితే ఈ-వేలం ప్రక్రియ ఆపబడును మరియు సెక్షన్ 13(8) లో నిర్దేశించిన విధముగా మీరు మీ ఆస్తిని రెడీమ్ చేసుకోవచ్చు.

తేది : 10-09-2025
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రహస్య డ్రోన్ సర్వేను అడ్డుకున్న గిరిజనులు

- నవోదయ విద్యాలయం ఎదుట బైఠాయింపు

ప్రజాశక్తి - సరుబుజ్జిలి (శ్రీకాకుళం జిల్లా)

థర్మల్ ప్లాంట్ ప్రతిపాదిత గ్రామాల్లో రహస్యంగా డ్రోన్ సర్వే చేస్తున్న అధికారులను గిరిజనులు అడ్డుకున్నారు. శ్రీకాకుళం జిల్లా సరుబుజ్జిలి మండలం వెన్నెలవలస వద్ద థర్మల్ ప్లాంట్ ప్రతిపాదిత గ్రామాల్లో అధికారులు గురువారం రహస్యంగా డ్రోన్ సర్వే చేపట్టారు. నవోదయ విద్యాలయం లోపల నుంచి సర్వే చేపట్టగా, డ్రోన్లను గమనించిన గిరిజనులు పెద్దసంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. విద్యాలయం గేటు వద్ద బైఠాయించి ప్లాంట్ సర్వేకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. దీంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న ఆమదాలవలస సిఐ పి సత్యనారాయణ, ఎస్ఐలు, పోలీసు సిబ్బందితో వచ్చి గిరిజనులకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. లోపల ఉన్న అధికారులు బయటకు రావాలని, రహస్య సర్వే ఎందుకు చేస్తున్నారో చెప్పాలని గిరిజనులు పట్టుబట్టారు. సర్వే అధికారులను బయటకు పంపకపోతే తాము ఇక్కడ్నుంచి కదిలేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం దొంగచాటుగా సర్వేలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రెజ్లింగ్ ఓవరాల్ ఛాంప్ నెల్లూరు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్

అండర్-19 బాలుర అంతర్ జిల్లా కుస్తీ పోటీల్లో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జట్టు ఫ్రీ స్టైల్, గ్రీకో-రోమన్ విభాగాల్లో రెండు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లను గెలుచుకుంది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎస్‌జిఎఫ్‌ఎపి), సమగ్ర శిక్ష (ఎస్ఎస్), ఎన్‌టిఆర్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నున్న జిల్లా పరిషత్ హైస్కూల్ వారు ఈ టోర్నమెంట్ నిర్వహించారు.

కొనుగోళ్లలో జాగ్రత్తలు పాటించండి

- విద్యుత్ సమీక్షలో సిఎస్ విజయానంద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నిరంతరం నాణ్యమైన సరఫరా కోసం విద్యుత్ కొనుగోళ్ల విషయంలో విద్యుత్ సంస్థలు కచ్చితమైన, ఆర్థికపరమైన జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ అధికారులను ఆదేశించారు.నవంబర్ విద్యుత్ కొనుగోలుపై విద్యుత్ సంస్థల అధికారులతో గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో గరిష్ట ఉత్పత్తి సాధించేందుకు బొగ్గు నిల్వలు తగినంతగా ఉంచేందుందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. విటిపిఎస్, ఆర్‌టిపిపి ప్లాంట్ల పనులు మార్చి నాటికి పూర్తయ్యేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు తగిన చట్టపరమైన అనుమతులు త్వరగా పొందడం, టెండర్లు ప్రారంభించడం వంటి ప్రక్రియలను వేగవంతం చేయాలని ఆదేశించారు..ఈ సమావేశంలో జెన్‌కో ఎండి ఎస్ నాగలక్ష్మి, ట్రాన్స్‌కో జెఎండి జి సూర్యసాయి ప్రవీణ్ చంద్, రెండు సంస్థల డైరెక్టర్లు ఏకెవి భాస్కర్, జెవి రావు, ఎన్‌వి రమణమూర్తి, , ఎం సుజయ కుమార్, పి అశోక్ కుమార్ రెడ్డి, ఎపిపిడిసిఎల్ డైరెక్టర్ శ్రీనివాసరావు, నెడ్‌క్యాప్ ఎండి ఎం కమలాకర్ బాబు పాల్గొన్నారు.

జగన్ ఆరోపణల్లో నిజం లేదు : అనగాని

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేసిన ఆరోపణల్లో ఒక్క ఆధాం కూడా లేదని రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గూగుల్ తీసుకురావడంలో తన ప్రమేయం ఉందని చెప్పుకోవడం హాస్యాస్పదమని, ఈ మాటలు జగన్ కుటుంబ సభ్యులు కూడా నమ్మరని పేర్కొన్నారు. గూగుల్‌పై జగన్ అబద్ధాలు చెబుతున్నారని టిడిపి అధికార ప్రతినిధి, ఎపి బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలయపాలెం విజయ్ కుమార్ విమర్శించారు. 2019 ఫిబ్రవరిలోనే చంద్రబాబు రూ.70 వేల కోట్లతో అదానీ డేటా సెంటర్‌ను విశాఖలో శంకుస్థాపన చేశారని ఒక ప్రకటనలో తెలిపారు.

ఏనుగుల గుంపులను ట్రాక్ చేయండి : పవన్ కల్యాణ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పార్వతీపురం మన్యం జిల్లా సరిహద్దు ప్రాంతానికి ఒడిశావైపు నుంచి వస్తున్న మదపుటేనుగుల సమస్యలను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వన్య ప్రాణి బోర్డు స్టాండింగ్ కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎనుగుల కదలికలను ఎప్పటికప్పుడు ట్రాక్ చేయాలని ఆదేశించారు.

ఇనాం భూములకు అన్నదాత సుఖీభవ

పార్వతీపురం జిల్లాలోని వండువ పరిధిలో ఇనాం భూములు సాగు చేసుకుంటున్న రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తించేలా తక్షణం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు గురువారం సూచించారు. గ్రామంలో 653 మంది రైతులు ఇనాం భూములు సాగు చేసుకుంటుండగా, వారికి ఈ పథకంలో సాయం అందలేదనే విషయాన్ని పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

వాడపల్లి క్షేత్రానికి రహదారి

కోనసీమ తిరుమలగా పేరొందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి జాతీయ రహదారి నుంచి గోదావరి గట్టు మీదగా నేరుగా చేరుకునేందుకు రహదారి నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆమోదం తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ నిధుల నుంచి రూ.6 కోట్లతో ఈ రహదారి నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానందరావు ఉపముఖ్యమంత్రిని కలిసి రహదారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపారు.

IN THE COURT OF THE 8TH MACT, (CBI-II), BHUBANESWAR
MAC No. 78/2022
Between
Bishnupriya Sahoo and others ... Petitioners.
Versus
Seetha Pandiripalli and another ... Opp.parties.
NOTICE U/O-5, RULE-20 C.P.C

To,
Seetha Pandiripalli, W/o.: Krishna Rao, At: 61-11-8/1, Bhavani ST, Ramalingeswaranagar, Vijaywada, Vijayawada Urban, Krishna, Andhra Pradesh, PIN-520001

Whereas the petitioners Bishnupriya Sahoo and others have Instituted a MAC Case against you for realization of compensation for death of Pradeep Kumar Sahoo, S/o.: Rajendra Kumar Sahoo of Village/P.O.: Sarakana, P.S.: Balianta, Dist.: Khordha in a motor accident.

You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the case or who shall accompanied by same person able to answer all such questions on the **07th day of November 2025** at O'clock in the noon to answer claim and you are directed to produce on that day all documents upon which you intend to rely support of your defence.

Take notice that in default of your appearance on the day before mentioned, the case will be heard and determined in your absence.

Given under my hand and the seal of the court This **18th day of October 2025.**

Sd/- JUDGE

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అయోధ్యనగర్ బ్రాంచి : డోర్ నెం. 18-1-34, ప్రభాస్ కాలేజి బిల్డింగ్, సి.కె. రెడ్డి రోడ్డు, కేదారేశ్వరపేట, విజయవాడ - 520003
అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)
ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ ఆబ్లిగెంట్ (లు) : మెస్సర్స్ శ్రీ కనకదుర్గ ట్రేడర్స్, ప్రొ॥ టి. రాణి, డి.నెం. 31-23-29ఎ, ...
షెడ్యూల్ ఆస్తి వివరాలు
తేదీ : 12-09-2025 ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, 4వ ఫ్లోర్, ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి-520001
E-mail: arb.vijayawada@unionbankofindia.bank
అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేసే ప్రకటన (30 రోజుల నోటీస్)
RULE 6(2)/8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002
స్థిరాస్తి వివరములు
తేది : 22-10-2025 ప్రదేశం : విజయవాడ
ఫీఫ్ మేనేజర్ / అధీకృత అధికారి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్ విజయవాడ

ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: నెం.769, స్పెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు ఫేజ్-2, అన్నాశాలై చెన్నై, టిఎన్-600 002
స్వాధీనతా ప్రకటన
(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1))(స్థిరాస్తి కొరకు)
ఏదైతే, క్రింది సంతకందారు ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది కంపెనీల చట్టం, 1956 క్రింద ఇన్‌కార్పొరేటెడ్ కంపెనీ మరియు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్-2 (20) భావంతో ...
S.No.1: ఋణం నెం: 700010703988 ...
S.No.2: ఋణం నెం: 700009558627 ...
S.No.3: ఋణం నెం: 700007090202 ...
తేది: 22.10.2025 ప్రదేశం: గుంటూరు & ఎన్‌టిఆర్ జిల్లా
అధీకృత అధికారి, ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001, Email: arb.vijayawada@unionbankofindia.bank
అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేసే ప్రకటన (30 రోజుల ప్రకటన)
RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002
షెడ్యూల్డు స్థిరాస్తి వివరములు
స్థలం : విజయవాడ, తేదీ : 22-10-2025 సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అయోధ్యనగర్ బ్రాంచి : డోర్ నెం. 18-1-34, ప్రభాస్ కాలేజి బిల్డింగ్, సి.కె. రెడ్డి రోడ్డు, కేదారేశ్వరపేట, విజయవాడ - 520003
అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)
షెడ్యూల్ ఆస్తుల వివరాలు
తేదీ : 12-09-2025 ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అయోధ్యనగర్ బ్రాంచి : డోర్ నెం. 18-1-34, ప్రభాస్ కాలేజి బిల్డింగ్, సి.కె. రెడ్డి రోడ్డు, కేదారేశ్వరపేట, విజయవాడ - 520003
అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)
షెడ్యూల్ ఆస్తి వివరాలు
తేదీ : 12-09-2025 ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అయోధ్యనగర్ బ్రాంచి : డోర్ నెం. 18-1-34, ప్రభాస్ కాలేజి బిల్డింగ్, సి.కె. రెడ్డి రోడ్డు, కేదారేశ్వరపేట, విజయవాడ - 520003
అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)
షెడ్యూల్ ఆస్తి వివరాలు
తేదీ : 12-09-2025 ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అయోధ్యనగర్ బ్రాంచి : డోర్ నెం. 18-1-34, ప్రభాస్ కాలేజి బిల్డింగ్, సి.కె. రెడ్డి రోడ్డు, కేదారేశ్వరపేట, విజయవాడ - 520003
అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)
షెడ్యూల్ ఆస్తి వివరాలు
తేదీ : 25-09-2025 ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అయోధ్యనగర్ బ్రాంచి : డోర్ నెం. 18-1-34, ప్రభాస్ కాలేజి బిల్డింగ్, సి.కె. రెడ్డి రోడ్డు, కేదారేశ్వరపేట, విజయవాడ - 520003
అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)
షెడ్యూల్ ఆస్తి వివరాలు
తేదీ : 12-09-2025 ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గగన్‌యాన్ మిషన్ పనులు 90శాతం పూర్తి

- ఇస్రో చైర్మన్ నారాయణన్

నారాయణన్

బెంగళూరు : గగన్‌యాన్ మిషన్‌కు సంబంధించిన కార్యక్రమాలు దాదాపు 90శాతం పూర్తయ్యాయని ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. గురువారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మిషన్‌కు సంబంధించిన సాంకేతికాభివృద్ధి పనులు చాలా జరుగుతున్నాయని అన్నారు. నంబర్ వన్ రాకెట్ రేటింగ్ కలిగి వుండాలని, లైఫ్ సపోర్ట్ సిస్టమ్, సిబ్బంది తప్పించుకునే వ్యవస్థ, మానవులకు సంబంధించిన, ఇతర అంశాలకు సంబంధించి ఇప్పటివరకు 90శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు. గగన్‌యాన్ మిషన్ 2027లో చేపడతామని, దానికన్నా ముందు ఇస్రో మూడు సిబ్బంది రహిత మిషన్లను చేపడుతుందని చెప్పారు.

ఈ ఏడాది చివరిలోగా మొదటి మానవ రహిత మిషన్ హ్యూమనాయిడ్ వాయుమిత్ర ప్రారంభమ వుతుందన్నారు. ముగ్గురు సభ్యులతో కూడిన బృందాన్ని 400 కిలోమీటర్ల దూరంలో గల కక్ష్యలోకి ప్రవేశపెట్టి మూడు రోజులపాటు వుంచి, తిరిగి సురక్షితంగా హిందూ మహా సముద్ర జలాల్లో దింపాలన్నది గగన్‌యాన్ ప్రాజెక్టు లక్ష్యంగా వుంది. ఈ ఏడాది జులై 30న నాసా, ఇస్రో కలిసి ప్రయోగించి సింథటిక్ అపెర్చ్యూర్ రాడార్ (నిసార్) ఉపగ్రహం బాగా పని చేస్తోందని, మరో పది పదిహేను రోజులు పాటు దీని కార్యకలాపాలు వుంటాయని నారాయణన్ చెప్పారు.

మధ్యప్రదేశ్‌లో ఘోరం

- దీపావళి కార్బైడ్ గన్‌తో 14మంది చిన్నారులకు అంధత్వం
- మరో 122 మందికి తీవ్రమైన నేత్ర సమస్యలు

కార్బైడ్ గన్‌లు

వాటిని వినియోగించి ఆసుపత్రి పాలైన చిన్నారులు

భోపాల్ : మధ్యప్రదేశ్‌లో దీపావళి కార్బైడ్ గన్ వినియోగించిన చిన్నారులు అంధత్వానికి గురయ్యారు. బాణసంచా వ్యాపారులు అందుబాట్లోకి తీసుకొచ్చిన ఈ గన్ వినియోగించిన 14 మందికంటిచూపు కోల్పోయారు. వందల మంది ఆసుపత్రి పాలయ్యారు. వారిలో 122 మంది పిల్లలు తీవ్రమైన కంటి గాయాలతో చేరారని సంబంధిత ఆసుపత్రుల వైద్యులు తెలిపారు. బాధితులు, సంబంధిత వర్గాలు తెలిపిన సమాచారం ప్రకారం... 'దేశీ ఫైర్ క్రాకర్ గన్' పేరుతో కార్బైడ్ గన్‌ను తయారు చేసి, దీపావళి సందర్భంగా విక్రయించారు. రూ.150 నుండి రూ.200 ధరతో వీటి అమ్మకాలు సాగాయి. రీల్స్ చేసి, విస్తృతంగా ప్రచారం చేశారు. టిన్ పైపులు, గన్‌పౌడర్, కాల్షియం కార్బైడ్, అగ్గిపుల్లల మందుతో వీటిని తయారు చేశారు. వీటి విక్రయాలు విదిష, భోపాల్, ఇండోర్, జబల్‌పూర్ తదితర ప్రాంతాల్లో ఎక్కువగా జరిగాయి. వీటిని వినియోగించిన వెంటనే చిన్నారుల చేతుల్లోనే బాంబుల మాదిరిగా పేలాయి. దీంతో, వారి ముఖం, కళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం వెలుగులోకి రావడంతో వీటి విక్రయాలపై నిషేధం విధిస్తున్నట్లు ఈ నెల 18న ప్రభుత్వం ప్రకటించి, చేతులు దులుపుకుంది. యథేచ్ఛగా వీటిని విక్రయిస్తున్నా అధికార యంత్రాంగం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ గన్స్ వినియోగంతో విదిష జిల్లా ఎక్కువగా ప్రభావితమైంది. మూడు రోజుల్లోనే భోపాల్, ఇండోర్, జబల్‌పూర్, గ్వాలియర్ ఆస్పత్రుల్లో కంటి వార్డులు చిన్నారులతో నిండిపోయాయి. భోపాల్‌లోని హమీడియా ఆస్పత్రిలోనే 72 గంటల్లో 26మంది పిల్లలు చేరారు.

శాశ్వత అంధత్వానికి గురయ్యే ప్రమాదం : సిఎంహెచ్ఒ

ఇది సాధారణ బొమ్మ తుపాకీ కాదని, ఇంప్రూవైజ్డ్ పేలుడు పదార్థమని హమీడియా ఆస్పత్రి సిఎంహెచ్ఒ డాక్టర్ మనీష్ శర్మ తెలిపారు.

ఈ పరికరం కళ్లకు తీవ్రంగా హాని కలిగిస్తుందని, పేలుడు కారణంగా వెలువడే లోహపు శకలాలు రెటీనాకు ప్రమాదమని హెచ్చరించారు. ఇవి శాశ్వత అంధత్వానికి దారితీయవచ్చని అన్నారు. కొంతమంది ఐసియులో చికిత్స పొందుతున్నారని, చాలామందికి కంటిచూపు వచ్చే అవకాశం చాలా తక్కువని అన్నారు. వీటిని వినియోగించకుండా చూడాలని తల్లిదండ్రులను కోరారు.

ఆరుగురి అరెస్టు

ఈ గన్‌లను అక్రమంగా విక్రయించిన ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు విదిష ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఇన్‌స్టాగ్రామ్స్, యూట్యూబ్ వీడియోలతో ఈ గన్ కొనుగోళ్లు అధికంగా జరిగాయని చెప్పారు. 'ఫైర్ క్రాకర్ గన్ ఛాలెంజ్' అని ట్యాగ్ చేయబడిన వీడియోలు వైరల్‌గా మారాయని చెప్పారు.

తదుపరి సిజెఐగా జస్టిస్ సూర్యకాంత్!

- నవంబర్ 23న జస్టిస్ బిఆర్ గవాయి పదవీ విరమణ

సూర్యకాంత్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తదుపరి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియామకం కానున్నారు. ప్రస్తుత సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయి నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో తదుపరి ప్రధాన న్యాయమూర్తిని నియమించే ప్రక్రియను ప్రభుత్వం గురువారం ప్రారంభించిందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. సిజెఐ జస్టిస్ గవాయి తదుపరి సిజెఐని పేర్కొనమని కోరుతూ రాసిన లేఖను శుక్రవారం అందించనున్నట్లు తెలిసింది. సంప్రదాయకంగా సిజెఐగా ఉన్నవారు 65 ఏళ్ల వయసు పూర్తయి, పదవీ విరమణ చేయడానికి ఒక నెల ముందు లేఖ పంపుతారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ప్రస్తుత సిజెఐ తరువాత అత్యంత సీనియర్ న్యాయమూర్తి కావడంతో ఆయనే సుప్రీంకోర్టు సిజెఐ అయ్యే అవకాశం ఉంది. ఆయన నవంబర్ 24న నియమితులై, 2027 ఫిబ్రవరి 9 వరకు దాదాపు 15 నెలల పాటు ఆ పదవిలో ఉండే అవకాశముంది.

జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీలో ఎన్‌సి, బిజెపి సభ్యుల వాగ్యుద్ధం

- సత్యపాల్ మాలిక్‌సహా మృతులకు నివాళి

శ్రీనగర్ : జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ శీతాకాల సమావేశాల ప్రారంభం రోజునే నేషనల్ కాన్ఫరెన్స్, ప్రతిపక్ష బిజెపి సభ్యుల మధ్య వాగ్యుద్ధం జరిగింది. 2019లో 370వ అధికరణను రద్దు చేయడంలో మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ పాత్రపై ఇరు పక్షాల మధ్య వాడిగా వేడిగా చర్చ సాగింది. మాలిక్ కొన్ని రాజ్యాంగ విరుద్ధమైన పనులు చేశారని, వాటిని చరిత్రలో లిఖించాల్సి వుందంటూ కొంతమంది ఎన్‌సి ఎంఎల్‌ఎలు అనడంతో బిజెపి సభ్యులు నిరసన తెలిపారు. మాలిక్‌తో సహా ఈ మధ్యకాలంలో మరణించిన వారి గౌరవార్థం సభ రెండు నిముషాలు మౌనం పాటించింది. ఆ సందర్భంగా ఈ చర్చ జరిగింది.

పూర్వపు జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర 10వ, చివరి గవర్నర్ సత్యపాల్ మాలిక్ ఈ ఏడాది ఆగస్టులో మరణించారు. 370వ అధికరణ రద్దులో ఆయన పాత్ర వివాదాస్పదమంటూ నేషనల్ కాన్ఫరెన్స్ ఎంఎల్‌ఎ బషీర్ వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలను రికార్డుల నుండి తొలగించాలని బిజెపి సభ్యుడు శామ్‌లాల్ శర్మ అన్నారు. చనిపోయిన వారిని గౌరవించాలంటూ సూచించిన స్పీకర్ అబ్దుల్ రహీమ్ రాథర్... ఎన్‌సి సభ్యుడి వ్యాఖ్యలను రికార్డుల నుండి తొలగించడానికి ఆమోదించలేదు. అనంతరం ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ, మాలిక్ తాను మంచి చేస్తున్నానని భావించి వుండొచ్చన్నారు. కాంగ్రెస్ శాసనసభా పక్ష నేత మిర్ మాట్లాడుతూ మాలిక్ మంచినేత అని, చివరిలో ప్రజలకు నిజం తెలియచేసేందుకు ఇబ్బందులు పడ్డారని అన్నారు. పిడిపి ఎంఎల్‌ఎ రఫీక్ స్పందిస్తూ తమకు మాలిక్‌తో విభేదాలున్నాయని చెప్పారు. ఈ ప్రపంచంలో లేని వ్యక్తి గురించి వ్యతిరేకంగా మాట్లాడకూడదని ప్రతిపక్ష నేత సునీల్ శర్మ అన్నారు.

మర్యాదపూర్వకంగానే విమర్శలు చేయొచ్చు : తరిగామి

సిపిఎం ఎంఎల్‌ఎ తరిగామి మాట్లాడుతూ గౌరవంతోపాటు ప్రభుత్వ బాధ్యతలను చేపట్టిన వ్యక్తి చర్యలను కూడా అంచనా వేసుకోవాలని అన్నారు. లేకపోతే అది రొటీన్ ప్రక్రియగా మారుతుందన్నారు. మర్యాదపూర్వకమైన పరిధుల్లో వుండి కూడా విమర్శలు చేయవచ్చని వ్యాఖ్యానించారు.

న్యూజిలాండ్‌లో ఉద్యోగుల మెగా సమ్మె...

- ఉద్యోగ భద్రత, నిధుల కేటాయించాలని డిమాండ్

ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

వెల్లింగ్టన్ : న్యూజిలాండ్‌లో ఉద్యోగులు మెగా సమ్మె చేపట్టారు. గురువారం దేశ వ్యాప్తంగా విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ప్రధాన పట్టణాల్లో నిరసనకారులు ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు ఇవ్వాలని వారు నినదించారు. సమ్మెతో ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించిపోయాయి. ప్రధాన పట్టణాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ప్రభుత్వ హాస్పటల్స్, పాఠశాలలు, నగర కౌన్సిల్ కార్యాలయాలు, సలహా విభాగాలు, స్థానిక సేవా కేంద్రాలతో పాటు అగ్నిమాపక కేంద్రాలు మూతపడ్డాయి. గత నాలుగు శతాబ్దాల కాలంలో ఇదే అతిపెద్ద సమ్మెగా రికార్డు సృష్టించింది. ఈ సమ్మెకు అసోసియేషన్ ఆఫ్ మెడికల్ స్పెషలిస్టు (ఎఎస్ఎంఎస్), ది న్యూజిల్యాండ్ నర్స్ ఆర్గనైజేషన్ (ఎన్‌జెడ్ఎన్ఒ), పబ్లిక్ సర్వీస్ అసోసియేషన్ (పిఎస్ఒ), ఉపాధ్యాయ, పాఠశాల సిబ్బంది యూనియన్లు నాయకత్వం వహించాయి. ఈ సందర్భంగా ఎఎస్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ సిల్వియా అక్లాండ్‌లోని అయోటియా స్కేర్‌వద్ద జరిగిన ర్యాలీలో మాట్లాడుతూ విద్య, వైద్య రంగాల్లో నిధులు తగ్గించడంతో ప్రమాణాలు పడిపోయాయని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్ మీడియాతో మాట్లాడుతూ దేశం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న సమయంలో ఆందోళనలు చేయడం సరికాదని అన్నారు. ప్రధాని వ్యాఖ్యలపై యూనియన్ నేతలు స్పందిస్తూ సమస్యలు పరిష్కారమయ్యే వరకూ ఆందోళనలు కొనసాగుతాయని ప్రకటించారు.

ఆసియాన్ సదస్సుకు

ప్రధాని మోడీ గైర్హాజరు

- ట్రంప్ నుండి తప్పుకోవడానికేనన్న కాంగ్రెస్

న్యూఢిల్లీ : ఈ వారాంతంలో జరగనున్న ఆసియన్ సదస్సుకు ప్రధాని మోడీ హాజరు కావడం లేదని అధికార వర్గాలు గురువారం తెలిపాయి. ప్రధాని మోడీ కూడా సోషల్ మీడియా పోస్టులో ఈ విషయం తెలిపారు. ఈ సదస్సులో తాను వర్చువల్‌గా పాల్గొంటానని చెప్పారు. సదస్సుకు ఎందుకు హాజరు కావడం లేదో కారణాన్ని విదేశాంగ శాఖ వెల్లడించలేదు. ఈ నేపథ్యంలో విదేశాంగ మంత్రి జై శంకర్ నేతృత్వంలో భారత ప్రతినిధి బృందం ఆసియాన్ సదస్సుకు హాజరవుతుందని తెలుస్తోంది.

ట్రంప్ నుంచి తప్పించుకోవడానికే...

ప్రధాని ఈ సదస్సుకు గైర్హాజరు కావడంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో చిక్కడం ప్రధాని మోడీకి ఇష్టం లేదని, అందుకే ఈ సదస్సుకు గైర్హాజరవుతున్నారని వ్యాఖ్యానించింది. ఆపరేషన్ సిందూర్‌ను తామే నిలిపివేశామని ఇప్పటికి 53సార్లు, రష్యా నుండి చమురు కొనుగోళ్లను నిలిపివేస్తామని భారత్ హామీ ఇచ్చిందని ఐదుసార్లు చెప్పుకున్న ట్రంప్‌తో కలిసి మెలిసి తిరగడమంటే ప్రధాని మోడీకి చాలా ప్రమాదకరమైన విషయమని కాంగ్రెస్ కమ్యూనికేషన్ వ్యవహారాల ప్రతినిధి జైరాం రమేష్ పేర్కొన్నారు. ట్రంప్ కూడా ఈ సదస్సుకు రావడమే ప్రధాని మోడీ గైర్హాజరు కావడానికి కారణమన్నారు. కొన్ని వారాల క్రితం ఈజిప్టులో జరిగిన గాజా శాంతి ఒప్పంద ఖరారు సమావేశానికి హాజరు కావాలని ప్రధాని మోడీకి ఆహ్వానం అందిందని, ట్రంప్ హాజరవుతున్నారనే కారణం వల్లే తిరస్కరించారని జైరాం రమేష్ అన్నారు.

న్యూఢిల్లీలో ఎన్‌కౌంటర్

- నలుగురు బీహార్ గ్యాంగ్‌స్టర్లు మృతి

న్యూఢిల్లీ : గురువారం తెల్లవారుజామున న్యూఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు బీహార్ గ్యాంగ్‌స్టర్లు మృతి చెందారు. ఢిల్లీ, బీహార్ పోలీసుల సంయుక్త బృందం ఆధ్వర్యాన ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. పోలీసు అధికారులు తెలిపిన సమాచారం ప్రకారం బీహార్‌లో వివిధ హత్య కేసుల్లో సంబంధం ఉన్న గ్యాంగ్‌స్టర్లు కొన్ని రోజుల నుంచి ఢిల్లీలో దాక్కున్నారనే సమాచారంతో రోహిణి ప్రాంతంలో ఈ సంయుక్త బృందం తనిఖీలు ప్రారంభించింది. ఈ బృందంపై ఒక్కసారిగా గ్యాంగ్‌స్టర్లు కాల్పులు ప్రారంభించారు. పోలీసులు జరిపిన కాల్పుల్లో గ్యాంగ్‌స్టర్లు రంజన్ పాఠక్, విమలేష్ మహతో, మనీష్ పాఠక్, అమన్ ఠాకూర్ తీవ్రంగా గాయపడ్డారు. వీరిని రోహిణిలోని ఒక ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు అక్కడి వైద్యులు నిర్ధారించారు. ఈ గ్యాంగ్‌లో కీలక సూత్రధారి అయిన రంజన్ పాఠక్ బీహార్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లో క్రిమినల్ నెట్‌వర్క్‌ను నిర్వహిస్తున్నాడని పోలీసులు తెలిపారు.

రూ. 79 వేల కోట్ల ఆయుధాల సేకరణకు ఓకే

- ప్రతిపాదనలకు కేంద్ర రక్షణమంత్రిత్వ శాఖ ఆమోదం
- మూడు నెలల వ్యవధిలోనే తాజా ప్రపోజల్స్

న్యూఢిల్లీ: మోడీ ప్రభుత్వం తాజాగా మరిన్ని ఆయుధాల కొనుగోలుకు అనుమతించింది. ఈ ఆయుధాల కొనుగోలు అమెరికా సహా బడా కంపెనీల లబ్ధి కోసమేనని రక్షణశాఖ ఉద్యోగ సంఘాలు విమర్శిస్తున్నాయి. సైన్యం పోరాట సామర్థ్యాలను పెంచడానికి నాగ్ క్షిపణులు, ఉభయచర యుద్ధ నౌకలు, ఎలక్ట్రానిక్ ఇంటెలిజెన్స్, నిఘా వ్యవస్థలతో సహా రూ. 79 వేల కోట్ల విలువైన ఆయుధాలు, సైనిక హార్డ్‌వేర్‌ను సేకరించడానికి ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదించింది. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన రక్షణ సముపార్జన మండలి (డిఎసి) సమావేశంలో సేకరణ ప్రతిపాదనలకు పచ్చజెండా ఊపారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఆయుధాల సేకరణపై ఇది రెండవ ప్రధాన నిర్ణయం కావటం గమనార్హం. ఆగస్టు 5న రూ.67వేల కోట్ల విలువైన సేకరణకు ఆమోదం లభించింది. మూడు నెలల వ్యవధిలో మరోసారి తాజా ప్రతిపాదనలకు మోడీ సర్కార్ అనుమతించింది. భారత నావికాదళం కోసం, ల్యాండింగ్ ప్లాట్‌ఫామ్ డాక్స్ (ఎల్‌పీడీ), 30-ఎంఎం నావల్ సర్ఫేస్ గన్స్ (ఎన్ఎస్‌జీ), అడ్వాన్స్‌డ్ లైట్ వెయిట్ టార్పెడోలు (ఎఎల్‌డబ్ల్యూటీ), ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రా-రెడ్ సెర్చ్ అండ్ ట్రాక్ సిస్టమ్ ,76-ఎంఎం సూపర్ రాపిడ్ గన్ మౌంట్ కోసం స్మార్ట్ మందుగుండు సామగ్రి కొనుగోలుకు ఆమోదం లభించింది.

ఎల్‌పిడి సేకరణ వల్ల సైన్యం, వైమానిక దళంతో పాటు ఉభయచర కార్యకలాపాలను చేపట్టడంలో సహాయపడుతుందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

వెస్ట్‌బ్యాంక్‌ను ఆక్రమిస్తే శాంతి ఒప్పందానికి ముప్పే!

- హెచ్చరించిన అమెరికా
- బిల్లును ఆమోదించిన ఇజ్రాయిల్ పార్లమెంట్
- గాజాలో కొనసాగుతున్న కాల్పులు

సమావేశమైన ఇజ్రాయిల్ పార్లమెంట్

కైరో/టెల్ అవీవ్ : వెస్ట్‌బ్యాంక్‌ను ఆక్రమించుకోవడానికి ఇజ్రాయిల్ తీసుకుంటున్న చర్యల వల్ల గాజా శాంతి ఒప్పందానికి ముప్పు ఎదురవుతుందని అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో హెచ్చరించారు. వెస్ట్‌బ్యాంక్‌ను స్వాధీనం చేసుకునే దిశగా ఇజ్రాయిల్ పార్లమెంట్ తీసుకుంటున్న చర్యలతో గాజాలో యుద్ధాన్ని ముగించడానికి ట్రంప్ చేపట్టిన ప్రణాళిక ప్రమాదంలో పడుతుందన్నారు. ఇందుకు సంబంధించి ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో జరిగేది ఓటింగ్ అయినా, తాము ఈ చర్యకు ఇప్పుడు మద్దతు ప్రకటించలేమని ట్రంప్ స్పష్టం చేశారని తెలిపారు.. దీనివల్ల శాంతి ఒప్పందానికి ముప్పు కలిగించే అవకాశం వుందని భావిస్తున్నామన్నారు. బుధవారం ఆయన ఇజ్రాయిల్‌కు బయలుదేరే ముందు మీడియాతో మాట్లాడారు. గాజా కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన తర్వాత మార్క్ రూబియో ఇజ్రాయిల్‌కు రావడం ఇదే మొదటిసారి.

బిల్లు ఆమోదం

ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌పై ఇజ్రాయిల్ సార్వభౌమత్వాన్ని రుద్దేందుకు ఉద్దేశించిన ప్రాథమిక బిల్లును బుధవారం ఇజ్రాయిల్ పార్లమెంట్ ఆమోదించింది. పాలస్తీనా భూభాగాన్ని స్వాధీనం చేసుకునేందుకు ఉద్దేశించిన ఈ బిల్లు అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తోంది. ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ, ఆయన నేతృత్వంలోని లికుడ్ పార్టీ ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు నటిస్తున్నప్పటికీ, బిల్లు రెండో దశకు చేరుకుంది. బిల్లు చట్టంగా మారాలంటే నాలుగు సార్లు పార్లమెంటు ఆమోదం పొందాల్సి ఉంటుంది. మొదటిసారి జరిగిన ఓటింగులో బిల్లును 25 మంది సమర్థించగా, 24 మంది వ్యతిరేకించారు. ఇజ్రాయిల్ పార్లమెంటులో 120 మంది సభ్యులు ఉన్నారు. నెతన్యాహూ భాగస్వామ్య పార్టీలకు చెందిన కొందరు సభ్యులు బిల్లుకు అనుకూలంగా ఓటేశారు. జాతీయ భద్రతా శాఖ మంత్రి ఇతామర్ బెన్-గ్విర్ నేతృత్వంలోని జెవిష్ పవర్ పార్టీ, ఆర్థిక మంత్రి బెజాలెల్ స్మోట్రిచ్ నాయకత్వంలోని రెలిజియస్ జియొనిజం ఫ్యాక్షన్ సభ్యులు కొందరు బిల్లును సమర్థించారు. లికుడ్ పార్టీకి చెందిన పలువురు సభ్యులు గైర్హాజరయ్యారు. కొందరు సభలో వున్నప్పటికీ ఓటేయలేదు. ఒక సభ్యుడు నెతన్యాహూను ధిక్కరించి బిల్లుకు అనుకూలంగా ఓటేశారు.

అమెరికా నేతలకు వినిపించని కాల్పులు

కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయిల్ తూట్లు పొడుస్తున్నా అమెరికా నేతలకు అదేమీ కన్పించడం లేదు. తాము ఆశించిన దాని కంటే కాల్పుల విరమణ ఒప్పందం బాగానే అమలవుతోందని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇతర ప్రతినిధులు చెప్పుకొచ్చారు. జెరుసలేంలోని ప్రధాని కార్యాలయంలో వారు నెతన్యాహూతో సమావేశమయ్యారు. గత కొద్ది రోజులుగా హింస పెరుగుతున్న మాట నిజమేనని వాన్స్ అంగీకరించారు. మధ్యప్రాచ్య వ్యవహారాల ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఆగని కాల్పులు

దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్ తూర్పు ప్రాంతాల్లో, ఉత్తర గాజా ప్రాంతాల్లో రాత్రిపూట నిరంతరంగా కాల్పులు జరుగుతున్నాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. "తుపాకీ కాల్పులు లేదా పేలుళ్లు ఉదయం వరకు ఆగలేదని, తమ ముగ్గురు పిల్లలు పొద్దునే మేల్కొని యుద్ధం మళ్లీ మొదలైందా అంటూ తనను అడిగారని సెంట్రల్ గాజాలో నివసిస్తున్న రైతు మొహమ్మద్ అబూ మస్సర్ పేర్కొన్నారు. "ఇదంతా ఎప్పుడు ముగుస్తుంది, తామందరం భయం లేకుండా సాధారణ జీవితాలను ఎప్పుడు ప్రారంభిస్తామోనంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

స్మశానాలే ఆవాసాలు !

గాజాలో దీర్ఘకాలంగా కొనసాగిన దాడులతో ఎక్కడికక్కడ శిథిలాల కుప్పలు, రాళ్ళ దిబ్బలు మిగలడంతో ఎక్కడ తలదాచుకోవాలో తెలియక నిర్వాసితులు స్మశానాలను ఆశ్రయించారు. సమాధుల పక్కనే శిబిరాలు ఏర్పాటు చేసుకుని పిల్లజెల్లాతో వుంటున్నారు. నీరు లేదు, విద్యుత్ లేదు కేవలం బతకడానికి ఎక్కడో ఒక చోటు వుండాలి కాబట్టి ఇక్కడకు వచ్చామని ఒక గృహిణి వాపోయింది.

గాజాలో దాదాపు 19లక్షలమంది అంటే 90శాతం మంది ప్రజలు నిర్వాసితులయ్యారు. వీరిలో చాలామంది వందలసార్లు వున్న చోట్లు మారుతూ వచ్చారని ఐక్యరాజ్య సమితి వర్గాలు పేర్కొన్నాయి.

పాలస్తీనియన్లను వైద్యానికి అనుమతించాలి : డబ్ల్యుహెచ్ఒ

ఇజ్రాయిల్ నరమేధంలో తీవ్రంగా గాయపడిన 15 వేల మంది పాలస్తీనియన్లు గాజా నుంచి విదేశాల్లో వైద్య చికిత్స చేయించుకునేందుకు అనుమతి కోసం ఎదురు చూస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. అనుమతించాల్సిందిగా ఐక్యరాజ్య సమితి ఇజ్రాయిల్‌ను కోరింది. యుద్ధంతో దెబ్బతిన్న గాజాలోకి ప్రాథమిక అవసరాలను అనుమతించే బాధ్యత ఆక్రమిత శక్తిగా ఇజ్రాయిల్‌కు ఉందని అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పునిచ్చింది. అయినా "ఆకలిని యుద్ధ పద్ధతిగా" ఉపయోగిస్తోందని పేర్కొంది.

2023 అక్టోబర్ నుంచి గాజాపై ఇజ్రాయిల్ జరిపిన నరమేధంలో కనీసం 68,234 మంది మరణించారు. 1,70,373 మంది గాయపడ్డారు.

రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం

(మొదటిపేజి తరువాయి)

అరెస్టు చేయకుండా, కస్టడీలో ఉన్న అతనితో వీడియోలో మాట్లాడించి బయటపెట్టారని తెలిపారు. కేసును సిబిఐకి అప్పగిస్తే అన్ని వాస్తవాలూ తెలుస్తాయని, ఆపనిచేయకుండా సిట్ అంటూ కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. కేసుతో సంబంధం లేని జోగి రమేష్‌ను ఇందులో ఇరికించారని అన్నారు.

వైసిపి హయాంలోనే డేటా సెంటర్‌కు బీజం

2020 నవంబరులో విశాఖలో ఆదానీ డేటా సెంటర్‌కు బీజం పడగా 2023 మే3న శంకుస్థాపన చేశామని తెలిపారు. సబ్‌సీ కేబుల్‌ను సింగపూర్ నుండి తీసుకొచ్చే పనికూడా చేపట్టామని వివరించారు. అప్పట్లోనే డేటా సెంటర్‌కు బీజం పడిందని, ఆ ప్రాజెక్టు విస్తరణలో భాగంగానే ప్రస్తుత గూగుల్ డేటా సెంటర్ అని చెప్పారు. అదానీ గ్రూప్, కేంద్ర ప్రభుత్వం, వైసిపి ప్రభుత్వం చూపిన చొరవ వల్ల ఇది సాధ్యమైందని అన్నారు. అదానీ కంపెనీ అంటే చంద్రబాబుకు పేరురాదేమోననే ఉద్దేశంతో గూగుల్ డేటా సెంటరని చెబుతున్నారని విమర్శించారు. డేటా సెంటర్ వల్ల ఉపాధి పెద్దగా లేకపోయినా ఎఐ కాలంలో దాని అవసరం ఉందని, అందువల్ల దానిని ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఎవరు ఏ పనిచేసినా తన క్రెడిట్లో వేసుకోవడం చంద్రబాబుకు అలవాటుగా మారిందని, హైటెక్ సిటీ నిర్మాణమే దానికి ఉదాహరణని అన్నారు. 2004లో సాఫ్ట్‌వేర్ ఎగుమతులు రూ.5660 కోట్లు ఉంటే 2014 నాటికి రూ.57 వేలకోట్లకు పెరిగిందని అదికూడా చంద్రబాబు క్రెడిట్లో వేసుకుంటున్నాడని విమర్శించారు. ఇప్పుడు తెలంగాణాలో ఐటి ఎగుమతులు రూ.2 లక్షల కోట్లని తెలిపారు. విశాఖ అభివృద్ధి చెందుతుందని ఆలోచన చేసింది వైసిపి ప్రభుత్వమని అన్నారు. ఆ ప్రాంతంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేశామని పేర్కొన్నారు. ఉద్యోగులకు నాలుగు డిఎలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పరిష్కరించలేదని విమర్శించారు. పోలీసులకు ఒక్క ఇఎల్ ఇచ్చి అది కూడా ఇన్‌స్టాల్‌మెంట్ పేమెంట్లంటున్నారని అన్నారు. ఉద్యోగుల కోసం తెచ్చిన జిపిఎస్‌ను అమలుచేయడం లేదని అన్నారు. ప్రతినెలా 1వతేదీన జీతాలు రావడం లేదని పేర్కొన్నారు. వలంటీర్లకు రూ.10 వేలు ఇస్తానని చెప్పి తరువాత మోసం చేశారని తెలిపారు. 2.66 లక్షలమందిని రోడ్డుపాల్జేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలకృష్ణ మద్యం తాగి అసెంబ్లీకి వచ్చి తనకు సంబంధం లేని అంశంలో జోక్యం చేసుకుని ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని, అసలు మద్యంలో ఆయనకు మాట్లాడేందుకు ఎందుకు అవకాశం ఇచ్చారని ప్రశ్నించారు. దాన్ని స్పీకర్ చూస్తూ ఊరుకున్నారని తెలిపారు. బాలికపై టిడిపికి చెందిన ఓ ఎస్‌సి నాయకుడు అత్యాచారం జరిపాడని అన్నారు.

'ఆరోగ్యశ్రీ' ఆసుపత్రుల యాజమాన్యాల ఉద్యమబాట

(మొదటిపేజి తరువాయి)

చెల్లింపునకు కార్యాచరణ ప్రకటించాలని కోరారు. వన్‌టైం సెటిల్‌మెంట్‌కు కూడా తాము సిద్ధంగానే ఉన్నామని తెలిపారు. రాష్ట్రంలో మెరుగైన నూతన వైద్య విధానాన్ని రూపొందించేందుకు జరిగే చర్చల్లో తమ భాగస్వామ్యం కావాలని కోరారు. మెరుగైన ప్యాకేజ్‌లను ఆచరణ సాధ్యమయ్యే విధంగా రూపొందించాలని తెలిపారు. నెట్‌వర్క్ ఆస్పత్రుల బిల్లులను ప్రతి నెల చెల్లించాలని కోరారు.

జెఎసి ఏర్పాటు

ఆశా ఆందోళనకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఎ) అధ్యక్షులు విజయ్ భాస్కర్, ఎపి ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జయదీప్, ఎపి నర్సింగ్ హోం అసోసియేషన్ అధ్యక్షులు సుబ్బారెడ్డి ధర్నాలో పాల్గొని మద్దతు తెలిపారు. అనంతరం అన్ని సంఘాలు ఎపి జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్‌తో కలిసి జెఎసిగా ఏర్పాటయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆశా కార్యదర్శి సిహెచ్ అవినాష్, ఉపాధ్యక్షులు ఎస్‌విఎల్ నారాయణ రావు, టి చంద్రమౌళీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

4న జెఎన్‌యుఎస్‌యు ఎన్నికలు

- 6న ఫలితాలు వెల్లడి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో ప్రతిష్టాత్మక జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ (జెఎన్‌యు)లో విద్యార్థి సంఘ ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. జెఎన్‌యుఎస్‌యు ఎన్నికల కమిటీ గురువారం 2025-26 విద్యార్థి సంఘ ఎన్నికలకు షెడ్యూల్‌ను విడుదల చేసింది. నవంబర్ 4న పోలింగ్ నిర్వహించి, 6న ఫలితాలు వెల్లడిస్తారు. ఈ నెల 24న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటరు జాబితా ప్రదర్శిస్తారు. నామినేషన్ పత్రాలు ఈ నెల 25న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జారీ చేస్తారు. ఈ నెల 27న ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. ఈ నెల 28న ఉదయం 10 గంటలకు చెల్లుబాటు అయ్యే నామినేషన్ల జాబితాను ప్రదర్శిస్తారు. ఆ తరువాత అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ జరుగుతుంది. అదే రోజు సాయంత్రం 7 గంటలకు అభ్యర్థుల తుది జాబితా విడుదల చేస్తారు. అధ్యక్ష చర్చ నవంబర్ 2న జరుగుతుంది. నవంబర్ 4న రెండు సెషన్లలో పోలింగ్ జరుగుతుంది. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5.30 వరకు పోలింగ్ జరుగుతుంది. రాత్రి 9 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. తుది ఫలితాలు నవంబర్ 6న ప్రకటిస్తామని ఎన్నికల కమిటీ చైర్మన్ రవికాంత్ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

డబ్బు తీసుకుని ఓటు తొలగించారు !

- ఆరుగురు అనుమానితుల గుర్తింపు
- కర్ణాటకలో ఓటు చోరీపై నిర్ధారించిన సిట్ బృందం

బెంగళూరు : కర్ణాటకలో 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో అలంద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓట్లను తొలగించడానికి ప్రయత్నాలు జరిగాయని ఓటు చోరీపై దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నిర్ధారించింది. ఈ కుంభకోణంలో ఆరుగురు అనుమానితుల ప్రమేయం వుందని పేర్కొంది. తొలగించిన ప్రతి ఒక్క ఓటుకు ఆ అనుమానితులకు రూ.80 చొప్పున చెల్లించారని నేర దర్యాప్తు విభాగంలోని ఉన్నత స్థాయి వర్గాలు పిటిఐకి తెలిపాయి. మొత్తంగా 6,994 ఓట్లు తొలగించాలని అభ్యర్థనలు వచ్చాయన్నారు. కొన్ని అభ్యర్థనలు మాత్రమే నిజమైనవని, మిగిలినవన్నీ బోగస్ అని తెలిపాయి. ఇందుకు సంబంధించి 30మంది ప్రశ్నించామని, వారిలో ఐదారుగురిని అనుమానితులుగా గుర్తించామని సిఐడి అధికారి ఒకరు గురువారం తెలిపారు. వారిని త్వరలో అరెస్టు చేస్తామన్నారు. ఇలాంటి ప్రయత్నాలు మిగిలినచోట్ల కూడా జరిగే అవకాశాలున్నాయన్నారు. ఫిర్యాదు రావడంతో అలంద్‌లో దర్యాప్తు చేశామని, అనుమానితులు డేటా సెంటర్‌కు చెందినవారు, వారు ఓట్ల తొలగింపునకు వాయిస్ ఓవర్ ఇంటర్నెట్ ప్రొటోకాల్‌ను రూపొందించారని తెలిపారు. మంత్రి ప్రియాంక్ ఖర్గే స్పందిస్తూ పెయిడ్ ఆపరేషన్ ద్వారా ఆరు వేల మంది నిజమైన ఓటర్లను తొలగించారని తాము ముందునుండీ చెబుతూనే వచ్చామని, అదే నిజమైందని అన్నారు. ఈ దర్యాప్తులన్నీ బిజెపి నేతలు, వారి అనుచరుల పాత్రనే సూచిస్తున్నాయని చెప్పారు. బిజెపి ఓటు చోరీ నాటకాలను వెలికి తీస్తామన్నారు.

అత్యాచార నిందితుడు మృతి

(మొదటిపేజి తరువాయి)

తలదించుకునేలా ఉందని ఐద్వా కాకినాడ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.భూలక్ష్మి, కె.వరలక్ష్మి అన్నారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. హాస్టల్ అధికారులు బాలికను బయ టికి ఎలా పంపించారనే విషయంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలన్నారు. ప్రభుత్వాల వైఫల్యం వల్లే ఇటువంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ హాస్టళ్లలో రక్షణ చర్యలు తీసుకోవాలని, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఘటనకు కారకులైన వారందరిపైనా చర్యలు తీసుకోవాలని, బాధిత బాలికకు న్యాయం చేయాలని పేర్కొన్నారు.

మహిళా కమిషన్ అండగా ఉంటుంది : రాయపాటి శైలజ

తుని ఘటనలో బాధితురాలు, ఆమె కుటుంబ సభ్యులకు మహిళా కమిషన్ అండగా ఉంటుందని చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ పేర్కొన్నారు. కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికతోనూ, ఆమె కుటుంబ సభ్యులతోనూ శైలజ గురువారం వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. ఈ ఘటన నేపథ్యంలో ఎదరయ్యే ఒత్తిళ్లకు భయపడవద్దని, కమిషన్ అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు.

అమెరికాకు లొంగుబాటు

(మొదటిపేజి తరువాయి)

క్రమంలో అమెరికా ఆంక్షలకు భారత్ వత్తాసు పలికి చమురు దిగుమతులను నిలిపేయడం పట్ల సిపిఎం తప్పుబట్టింది. ఈ మేరకు సామాజికమాధ్యమాల్లో పోస్టు చేసింది. ట్రంప్ సర్కార్‌కు మోడీ సర్కార్ పూర్తిగా లొంగిపోయిందని విమర్శించింది. దీనివల్ల భారత చమురు స్వావలంబనకే ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించింది. ట్రంప్-మోడీ మధ్య ఉన్న స్నేహం ఇప్పుడు యజమాని - సర్వెంట్‌లా మారిపోయిందని విమర్శించింది.

మంచి జ్ఞాపకాల ఫీల్డ్ ట్రిప్

హాయ్ ఫ్రెండ్స్,

నా పేరు సుహాస్ తేజ్. ఈ ఏడాది దసరా సెలవుల్లో మా స్కూలు వాళ్లు పెట్టిన ఫీల్డ్ ట్రిప్ వైజాగ్‌కి వెళ్ళాను. అందమైన నగరం వైజాగ్. నగరం చుట్టుపక్కల ప్రాంతాలన్నీ మాకు చూపించారు. అరకులో పెద్ద పెద్ద లోయలు, పచ్చని చెట్లు చూడ డానికి ఎంత భయంగా వుందో, అంతే అందంగానూ, ఆనందంగానూ వుంది. మొదటిరోజు మేము ఒక జలపాతం దగ్గరకు వెళ్ళాము. తరువాత బొటానికల్ గార్డెన్, చాక్లెట్ ఫ్యాక్టరీ, కాఫీ గార్డెన్, ట్రైబల్ మ్యూజియం వంటి ఎన్నో ప్రాంతాలు తిరిగాం. తిరిగి వచ్చిన తరువాత అరకు ప్రత్యేక నృత్యం 'థింసా'ని ప్రదర్శించారు. మేము కూడా ఆ కళాకారులతో పాటు డాన్స్ వేసాము. ఆరోజంతా చాలా హాయిగా గడిచింది. మరుసటి రోజు ఎంతో పేరు పొందిన బొర్రా గుహలు, కాఫీ తోటల్లో విహరించాం. వాటి అందం చెప్పడం కాదు, నేరుగా చూస్తేనే తెలుస్తుంది. ఆ రోజే వైజాగ్ సిటీకి చేరుకున్నాం. అక్కడ మాకు సముద్రం ముందు హోటల్లో రూమ్ ఇచ్చారు. అక్కడ నుండి చూస్తుంటే ఆకాశం, భూమి దగ్గరగా కనిపిస్తున్నాయి. ఆ వ్యూ చూస్తూ ఉండిపోవాలి అనిపించింది. ఇక మూడవ రోజు వైజాగ్ సిటీలో ముఖ్య ప్రదేశాలు అన్నీ తిరిగేసాము. అలా మూడు రోజులు పాటు ఎన్నో గుర్తులతో మా ఫీల్డ్ ట్రిప్ గడిచింది.

- కె.సుహాస్ తేజ్, 6వ తరగతి,
అరవింద హైస్కూలు, కుంచనపల్లి, గుంటూరు జిల్లా.

తేడాలు గుర్తించండి

పిల్లలూ! ఈ చిత్రంలో ఐదు తేడాలు ఉన్నాయి. అవి ఏంటో గుర్తించండి.



నేను గీసిన బొమ్మ

వై.ఉన్నతి,
6వ తరగతి,
జెమిని స్కూలు, బ్రాడీపేట,
గుంటూరు.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి.
ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

సబీనా సిస్టర్... కంగ్రాట్యులేషన్స్!

ప్రతిభకి వయసు అడ్డంకి కాదని ఎంతోమంది నిరూపించారు. అయితే కేరళకి చెందిన సిస్టర్ సబీనా సాధించిన ఘనత మాత్రం అందుకు భిన్నమైనది. అక్టోబరు 22న కేరళ రాష్ట్ర 'మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్' నిర్వహించారు. అందులో 55 ప్లస్ కేటగిరీలో హర్డిల్స్ పోటీ నిర్వహించారు. ఆ పోటీలో 57 ఏళ్ల సబీనా కూడా ఉన్నారు. పోటీ ప్రారంభమైంది. కాళ్లకి చెప్పులు లేకుండా, సాంప్రదాయ దుస్తులు ధరించిన సిస్టర్ సబీనా ఎంతో వేగంగా హర్డిల్స్‌ని దాటుకుంటూ గమ్యాన్ని చేరారు. పోటీలో ప్రథమంగా నిలిచారు. బంగారు పతకం సాధించిన సబీనా ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పిఇటిగా త్వరలో రిటైర్ అవుతున్న ఆమె సాధించిన ఈ ప్రతిభ అటు విద్యార్థులని, ఇటు సాధారణ ప్రజలని కూడా ప్రభావితం చేస్తోంది. కాసర్‌గడ్ జిల్లా ఎన్నప్ర గ్రామం సబీనా సొంత ఊరు. వయనాడ్ ద్వారకాలో అప్పర్ ప్రైమరీ స్కూల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా 1993 నుండి విధులు నిర్వహిస్తున్నారు. బాల్యం నుండీ సబీనాకి ఆటలంటే ఆసక్తి. 9వ తరగతి నుండి క్రీడల్లో రాణించిన ఆమె, కాలేజీ స్థాయిలో పలు పోటీల్లో పాల్గొన్నారు. జాతీయస్థాయిలో హర్డిల్స్ ఆడిన అనుభవం ఆమెది. అయితే ఆ తరువాత బోధనపై దృష్టి పెట్టి క్రీడలని దూరంపెట్టారు.

ఇది నా చివరి ఆట.. తాజాగా సాధించిన ఘనత గురించి సబీనా ఇలా చెబుతున్నారు...: 'ఇది నా చివరి ఆట. వచ్చే మార్చిలో నేను రిటైర్ అవుతున్నాను. రిటైర్ అయ్యేలోపు ఒక్కసారైనా పోటీలో పాల్గొనాలని అనుకున్నాను. అందుకే ఈ 'స్పోర్ట్స్ మీట్'కి వచ్చాను' అని అన్నారు. సబీనా పోటీలో గెలిచినప్పుడు 'సబీనా సిస్టర్ కంగ్రాట్యులేషన్స్' అంటూ ప్రేక్షకులు అభినందనలతో ఆమెని చుట్టుముట్టారు. సబీనా విజయం కేవలం పోటీలో పాల్గొనడం వరకే పరిమితం కాదు. వ్యక్తిలో దాగున్న సామర్థ్యాన్ని వెలికితీయడానికి వయసు, ఆచారాలు అడ్డంకి కాదని మరోసారి రుజువైంది.

జీవన the family

ఐక్య ఉద్యమాలతో ప్రభుత్వ సంస్థలను కాపాడుకుందాం

- ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ జాతీయ నేత భానుకృష్ణషాలో
- తిరుపతిలో ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ 13వ రాష్ట్ర మహాసభ ప్రారంభం

మహాసభలో మాట్లాడుతున్న భాను కృష్ణషాలో

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

కేంద్ర, రాష్ట్ర పాలకుల ప్రైవేటీకరణ విధానాలను ఐక్య ఉద్యమాలతో తిప్పికొట్టి ప్రభుత్వ సంస్థలను కాపాడుకోవాలని ఆల్ ఇండియా రోడ్డు అండ్ ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శి భాను కృష్ణషాలో పిలుపునిచ్చారు. రెండురోజుల పాటు తిరుపతిలో జరగనున్న ఎపిఎస్‌ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర 13వ మహాసభ గురువారం ప్రారంభమైంది. ఈ మహాసభకు ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ సుందరయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కష్ణషాలో మాట్లాడుతూ...సిఐటియు ప్రతిఘటనతోనే లేబర్‌కోడ్‌ల అమలు ఆలస్యమవుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, కేరళ వంటి దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రమే ప్రభుత్వ రవాణా సంస్థ బలంగా ఉందన్నారు. అభివృద్ధి పేరుతో బహుళ జాతి కంపెనీలను ప్రవేశపెట్టి రవాణా రంగాన్ని కేంద్ర ప్రభుత్వం ధ్వంసం చేస్తుందని విమర్శించారు. పొల్యూషన్ కంట్రోల్ పేరుతో ఎలక్ట్రికల్ బస్సులను తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వం వాటిని ప్రభుత్వ సంస్థలకు అప్పగించకుండా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం శోచనీయమన్నారు. ఎపిఎస్‌ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసినా సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదన్నారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగరావు మాట్లాడుతూ... 2014 నుంచి కార్పొరేట్, మతత్వశక్తులు ఏకమై ఇండియాను బహుళ జాతి కంపెనీలకు అప్పనంగా అప్పగించేందుకు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. అమరావతిలో డేటా సెంటర్ (టెక్నాలజీ గోడౌన్)ను ఏర్పాటు చేస్తామని సిఎం ప్రకటించారని, ఇప్పటివరకు ఉన్న డేటా సెంటర్లన్నీ సముద్రంలో ఉన్నాయని, అవి అక్కడ ఉంటేనే రేడియేషన్లను తట్టుకుని నిలబడతాయిన్నారు. అలాంటి వాటిని నగరం నడిబొడ్డున ఏర్పాటు చేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ మాట్లాడుతూ... ఎంప్లాయిస్ యూనియన్, ఎస్‌డబ్ల్యుఎఫ్ సిద్ధాంతాలు, భావాలు వేరైనా సంస్థ పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. రాష్ట్రా ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్రీశక్తి పథకాన్ని సమర్థిస్తామని, సిబ్బందిపై పెరుగుతున్న పని ఒత్తిడిని తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మహాసభలో ఎఐటిడబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీఫర్ అహ్మద్, కార్యదర్శి వి.ఎస్‌రావు, టిఎస్‌ఆర్‌టిసి రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు, శ్రామిక మహిళా కన్వీనర్ సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

सत्यमेव जयते
Government of India
भारतीय डाक
डाक सेवा-जन सेवा
India Post

యువత సాధికారత ద్వారా
వికసిత్ భారత్ సంకల్పానికి
కొత్త ఊపు

యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం
రోజ్‌గర్ మేళా
దేశవ్యాప్తంగా 40 ప్రదేశాలలో
నిర్వహించిన కార్యక్రమాలలో ఎంపికైన
51,000 మందికి పైగా అభ్యర్థులకు
నియామక లేఖల పంపిణీ.

నాయకత్వంలో
నరేంద్ర మోడీ
ప్రధానమంత్రి

24 అక్టోబర్, 2025
ఉదయం 11.00 గంటలకు

ఈ సందర్భంగా ఒక ప్రత్యేక వీడియో సందేశం ద్వారా

కేంద్ర ప్రభుత్వం మరియు భాగస్వామ్య రాష్ట్ర ప్రభుత్వాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలు లక్షలాది ఉద్యోగ అవకాశాలను సృష్టించడం.
మహిళలు, దివ్యాంగులు మరియు ఆకాంక్ష జిల్లాల అభ్యర్థులకు ప్రత్యేక ప్రయోజనాలు
దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా 'పౌరుడే ముందు' విధానాన్ని బలోపేతం చేయడం
సమాన అవకాశాలను ప్రోత్సహించడానికి 13 ప్రాంతీయ భాషలలో నియామక పరీక్షలు నిర్వహించబడుతున్నాయి
ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగంలో యుపిఎస్‌సి యొక్క 'ప్రతిభా సేతు' ద్వారా ప్రతిభావంతులైన యువతకు ఉపాధి అవకాశాలు
పారదర్శకమైన మరియు సమయానుకూల నియామక ప్రక్రియ మరియు పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా కఠినమైన చట్టాలు
యుపిఎస్‌సి, ఎస్ఎస్‌సి, ఆర్ఆర్‌బి మరియు ఐబిపిఎస్ వంటి ప్రసిద్ధ ఏజెన్సీల ద్వారా నియామకాలు
iGOT-karamyogi పోర్టల్‌లో 3600 కంటే ఎక్కువ అధిక నాణ్యత గల ఇ-లెర్నింగ్ కోర్సుల ద్వారా 1.39 కోట్లకు పైగా ప్రభుత్వ ఉద్యోగులకు శిక్షణ ఇవ్వబడుతోంది.

DD NEWS
DD న్యూస్ లో ఈ కార్యక్రమం యొక్క ప్రత్యక్ష ప్రసారాన్ని చూడండి.
శిక్షణ గురించి మరిన్ని వివరాల కోసం కర్మయోగి మాడ్యూల్ వెబ్‌సైట్:https://portal.igotkarmayogi.gov.in/ ని సందర్శించండి లేదా QR కోడ్‌ను స్కాన్ చేయండి.
CBC 06301/13/0001/2526

సెమీస్‌కు హర్మన్‌ప్రీత్ సేన

- ప్రతిక, మంధాన సెంచరీలు
- కీలక పోరులో న్యూజిలాండ్‌పై 53 పరుగుల తేడాతో గెలుపు

నవీ ముంబయి: ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్ కీలక పోరులో టీమిండియా బ్యాటర్లు సమిష్టిగా రాణించారు. ఓపెనర్లు ప్రతిక రావల్, స్మృతి మంధాన సెంచరీలకి తోడు రోడ్రిగ్స్ అర్ధసెంచరీతో రాణించారు. దీంతో టీమిండియా 49ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 340పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేయగా.. అనంతరం బౌలర్లు సమిష్టిగా రాణించి కివీస్ జట్టును 44ఓవర్లలో 271 పరుగులకే పరిమితం చేశారు. ఈ గెలుపుతో టీమిండియా మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సెమీస్‌కు చేరింది. తొలి వికెట్‌కు మంధాన-ప్రతిక 212 పరుగుల రికార్డు భాగస్వామ్యం నెలకొల్పారు. మంధాన 89బంతుల్లో, ప్రతిక 122 బంతుల్లో సెంచరీలు బాదారు. ఓవరాల్‌గా మందాన 95 బంతుల్లో 10ఫోర్లు, 4సిక్సర్ల సాయంతో 109 పరుగులు, ప్రతిక 134 బంతుల్లో 12ఫోర్లు, 2సిక్సర్లు అద్భుత సెంచరీతో రాణించారు. అంతర్జాతీయ క్రికెట్‌లో ప్రతిక రావల్‌కు ఇది తొలి సెంచరీ కాగా.. మంధాన కెరీర్‌లో ఇది 14వ శతకం. ఆ తర్వాత జమీమా రోడ్రిగ్స్ (69నాటౌట్) తనదైన స్టైల్లో దూకుడుగా బ్యాటింగ్ చేసింది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్(10) నిరాశపరిచింది. 50 చివర్లకు మరో రెండు ఓవర్లు ఉందనగా వర్షంతో మ్యాచ్ నిలిచింది. ఆ సమయానికి భారతజట్టు 48 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 329 పరుగులు చేసింది. తిరిగి మ్యాచ్ ప్రారంభమైనా 49ఓవర్లకు కుదించగా..టీమిండియా 3 వికెట్లు కోల్పోయి 340 పరుగులు చేసింది. దీంతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిపై న్యూజిలాండ్ లక్ష్యాన్ని 44ఓవర్లలో 325పరుగులుగా నిర్దేశించారు. న్యూజిలాండ్ బౌలర్లు మెయిర్, అమేలియా కెర్ర్, సూజీ బేట్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ఛేదనలో భాగంగా న్యూజిలాండ్ బ్యాటర్లను భారత బౌలర్లు కట్టడి చేశారు. దీంతో న్యూజిలాండ్ జట్టు నిర్ణీత 44 ఓవర్లు ముగిసేసరికి 8వికెట్లు నష్టపోయి 271పరుగులు చేసింది. హాలిడే(81), గాజే(65) అర్ధసెంచరీలకి తోడు అమేలియా కెర్ర్(45), ప్లిమర్(30) బ్యాటింగ్‌లో రాణించారు. రేణుకా సింగ్, క్రాంతి గాడ్ రెండేసి వికెట్లకు తోడు స్నేహ్ రాణా, శ్రీచరణి, దీప్తి, ప్రతిక రావల్ ఒక్కో వికెట్‌తో రాణించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ మంధానకు లభించగా.. 26న జరిగే నామమాత్రపు లీగ్ మ్యాచ్‌లో భారతజట్టు బంగ్లాదేశ్‌తో తలపడనుంది.

రెండో వన్డేలోనూ నిరాశే..

- ఆస్ట్రేలియా చేతిలో రెండు వికెట్ల తేడాతో ఓటమి
- సిరీస్ 2-0తో ఆస్ట్రేలియా కైవసం

అడిలైడ్: రెండో వన్డేలోనూ ఓడిన టీమిండియా సిరీస్‌ను 0-2తో ఆస్ట్రేలియాకు సమర్పించుకుంది. పెర్త్ వన్డేలో చిత్తుగా ఓడిన భారతజట్టు అడిలైడ్ వేదికగా జరిగిన రెండో వన్డేలో రెండు వికెట్ల తేడాతో పరాజయాన్ని చవిచూసింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 264 పరుగుల భారీస్కోర్ నమోదు చేసింది. అనంతరం ఆస్ట్రేలియా జట్టు 46.2ఓవర్లలో 8వికెట్లు నష్టపోయి 265 పరుగులు చేసి విజయం సాధించింది. తొలుత రోహిత్ శర్మ(73), శ్రేయస్ అయ్యర్(61) అర్ధసెంచరీలతో రాణించగా... స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి మరోసారి డకౌటయ్యాడు. వన్డేల్లో విరాట్ కోహ్లి వరుసగా రెండు మ్యాచుల్లో డకౌట్ కావడం ఇదే తొలిసారి. చివర్లో అక్షర్ పటేల్(44), హర్షిత్ రాణా(24) రాణించడంతో 264పరుగుల భారీస్కోర్ నమోదు చేసింది. ఆస్ట్రేలియా బౌలర్లు ఆడం జంపాకు నాలుగు, బార్ట్‌లెట్‌కు మూడు, స్టార్క్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఛేదనలో ఆస్ట్రేలియా బ్యాటర్లు షార్ట్(74), కూపర్(61) అర్ధసెంచరీలతో రాణించారు. ఓవెన్(36), రెన్‌షా(30) మ్యాచ్‌ను ముగించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఆడం జంపాకు దక్కింది. మూడో, చివరి వన్డే సిడ్నీ వేదికగా శనివారం జరగనుంది.

స్కోర్‌బోర్డు(సంక్షిప్తంగా...)

ఇండియా : 264/9(50 ఓవర్లలో) రోహిత్ 73, శ్రేయస్ 61; జంపా 4/60

ఆస్ట్రేలియా : 264/8(46.2 ఓవర్లలో) షార్ట్ 74, కూపర్ 61నాటౌట్; సుందర్ 2/37

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68